ఆధునిక
విదేశీ సంస్కృత విద్వాంసులు

గబ్బిట దుర్గాప్రసాద్

ప్రచురణ:

సరసభారతి

ఉయ్యూరు, కృష్ణాజిల్లా

Adhunika Videsi Samskruta Vidvamsulu

by

Gabbita Durga Prasad

First Edition: **April 2021**

Copies: 500

Price. Rs.**100/-**

Cover Design: **Kalasagar**

For Copies: **Gabbita Durga Prasad**
President, "Sarasabharathi"
H.No.2-405, Sivalayam Street,
Near Raja gari kota, Vuyyuru- 521 165
Krishna Dist. Phone:08676- 232797
Cell: 9989066375
e-mail: gabbita.prasad@gmail.com
sarasabharati.vuyyuru@gmail.com
http/sarasabharati.wordpress.com
http/suvarchalanjaneyaswamy.wordpress.com

Type Setting: **"Ramya Bharathi"** vja

Printed : **Rainbow Graphics,** vijayawada-2

అభినందన

- డా॥ వెంపటి కుటుంబ శాస్త్రి



మాన్యులు శ్రీ గబ్బిట దుర్గా ప్రసాదు గారితో నాకు బొత్తిగా పరిచయం లేదు. గవేషణానిపుణులు కాబట్టి వారే నన్ను వెదకి పట్టుకున్నారు. మా ఇద్దరి మధ్య ఈ-మైలు ద్వారా ఉత్తర ప్రత్యుత్తరములు మాత్రమే సంబంధము. శ్రీ ప్రసాదు గారు తను వ్రాస్తున్న విదేశీ సంస్కృత విద్వాంసులు అనే శీర్షిక క్రింద చిన్న చిన్న ఖండికలను పంపుతూ వచ్చారు. విదేశీ సంస్కృత విద్వాంసుల గురించిన ఎక్కడెక్కడి విషయాలనో మధుమక్షికావృత్తితో సేకరించి ప్రేమాభిమానాలతో పంపేవారు. చదివి తెలియని అనేక విషయాలను తెలుసుకొని కృతజ్ఞతతో సంపూర్ణంగా సమధానం పంపేవాడిని. క్రమంగా వారు నాయందు పెద్దమనసును చేర్చి, ముందుమాట వ్రాయమని అడగటం, కాదనలేక వ్రాయటం జరిగింది.

ఈశ్వరానుగ్రహం వలన, గురువుల ఆశీర్వాదముల బలము వలన 2006 సంవత్సరములో పారిస్ నగరములోని “Iternational Association of Sanskrit Studies” అనే సంస్థకు అధ్యక్షుడుగా ఎంపిక చేయబడటం, తదాదిగా 12 సంవత్సరములు ఆ పదివిలో కొనసాగి, 14, 15, 16 మరియు 17 విశ్వ సంస్కృత సమ్మేళనాలను క్రమంగా క్యోటో (జపాన్), ఢిల్లీ (భారతం) బ్యాంగ్ కాక్ (థాయ్ లాండ్), వ్యాన్కోవర్ (కెనడా)

లలో జరిగిన వాటికి అధ్యక్షత వహించ వలసి వచ్చినది. ప్రతి సమ్మేళనానికి కనీసం 800 మంది నుంచి 1500 మంది ప్రతినిధులు వస్తారు. అందువల్ల ప్రసాదు గారి లిస్ట్‌లో సమకాలికమైన వారందరూ ముఖ పరిచయం గలవారే. కొంతమందితో మరింత చనువు కలదు. ఎందుకీ విషయాన్ని ప్రస్తావించానంటే, అయినా ఇంతమంది విద్వన్మణుల పరిచయం ప్రసాదు గారికున్నట్టుగా నాకు లేదు. వ్యక్తిగత వివరాలు, చదువు వివరాలు, ఒకటేమిటి వారిలో వారికి గల విభేదాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఇంకా ఎన్నో విషయాలను శ్రీ ప్రసాదు గారు మనకందించి ధన్యత చేకూర్చారు. సుమారుగా 200–225 సంవత్సరాలకు ముందు, ఆంగ్లేయులు మన దేశం పాలిస్తున్న కాలంలో వారు సంస్కృత వాఙ్మయాన్ని కనుగొనటం, మనకన్నా ఎక్కువగా వారు నిశితంగా పరిశీలించడం, పరిశీలించిన కొలదీ, దానితో తాదాత్మ్యతను పొందటం అనే ఒక చారిత్రాత్మక సంఘటన జరిగింది. తత్ఫలితంగా మన ధార్మిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, కావ్య నాటకాది వాఙ్మయ గ్రంథాలు, భారత దేశపు ఎల్లలు దాటి, కొత్త కొత్త పోకడలను పెంచుకొని, ఈనాటికి మనమందరం గర్వపడేంత విశాలమైన అధ్యయన వస్తువుగా సరికొత్త రూపాన్ని సంతరించు కొన్నాయి. మంచి చెడుల మాట అటు ఉంచి చూస్తే, ప్రపంచంలోని మరి యే ఇతర భాషలోనూ ఇంతటి వికాసము యేర్పడలేదు. ఈ నాటికీ దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతోంది.

శ్రీ దుర్గాప్రసాదు గారు విజ్ఞానోపాధ్యాయులై యుండి, వృత్తిరీత్యా ప్రధానో పాధ్యాయులై యుండి కూడా, సంస్కృతం మీద ఆదర భావంతో కొండను అద్దంలో చూపినట్లుగా, కొండంత సంస్కృత వికాసాన్ని, కొద్దిపాటి మాటలతో తెలియజేశారు.

శ్రీదుర్గా ప్రసాదుగారు రచనా తపస్వి. 26 పుస్తకాలను రచించి, 14 పుస్తకాలను సంపాదించి నిర్విరామ కృషి సలిపినవారు. బారోతో మొదలుపెట్టి పొల్లాక్‌తో ముగించిన యీ పుస్తకంలో 42 మంది విదేశీ సంస్కృత విద్వాంసులను పరిచయం చేశారు. సుమారు 30 దేశాల్లో గల సంస్కృత అధ్యయన మూలాల్ని మనకందించారు. ప్రతి సంస్కృతజ్ఞుడు, ప్రతి భారతీయుడు గర్వ పడవలసిన విషయమిది. వారి రచన ఇంకా కొనసాగేది గానే కనబడుతోంది. 80 ఏళ్ళు పైబడినా, అదమ్యమైన ఉత్సాహం, దీక్ష, మన దేశానికి, మన భాషకు సేవ చేయాలన్న సంకల్పము వారి సొంతమైనాయి.

సంస్కృత సేవకుడు

– వెంపటి కుటుంబ శాస్త్రి

24-2-21

పూణే

దాతలు

శ్రీ సువర్చలాన్జనేయ స్వామి వారల సేవకు, సరసభారతి కార్యక్రమాలకు విరాళాలు అందజేసిన వదాన్య దాతలకు కృతజ్ఞతలు

1) శ్రీ వేలూరి వివేకానంద –హైదరాబాద్ రూ. 32,000/–
2) డా. ఆకునూరి రామయ్య, శ్రీమతి కృష్ణమయి దంపతులు – అమెరికా రూ. 15,000/–
3) శ్రీ సుంకర కోటేశ్వరావు, శ్రీమతి సరోజినీ దంపతులు – హైదరాబాద్ రూ. 10,000/–
4) శ్రీ పువ్వుల నరసింహారావు, శ్రీమతి కరుణానిధి దంపతులు – ఉయ్యూరు రూ. 3,500/–
5) శ్రీ మైలవరపు రామశేషు, శ్రీమతి లలితకుమారి దంపతులు –గుంటూరు రూ. 3,116/–
6) శ్రీమతి షిష్టి భ్రమరాంబ – వినుకొండ రూ. 2,500/–

7) శ్రీ గబ్బిట లక్ష్మీ నరసింహశర్మ, శ్రీమతి ఇందిర దంపతులు –హైదరాబాద్ రూ. 2,116/–
8) శ్రీ మతి కొల్లి భారతి – మచిలీపట్నం రూ. 2,000/–

9) శ్రీ గబ్బిట మృత్యుంజయ శాస్త్రి, శ్రీమతి సమత దంపతులు –హైదరాబాద్ రూ. 1,116/–
10) శ్రీ సూరి శ్రీరామమూర్తి దంపతులు –హైదరాబాద్ రూ. 1,000/–
11) శ్రీమతి చతుర్వేదుల జానకి –విజయవాడ రూ. 1,000/–
12) శ్రీమతి గుర్రాల శ్రీదేవి –ఉయ్యూరు రూ. 500/–


ముందుపుటల్లోకి దారిది....

గమనిక: ముద్రణకు వీలుగా ప్రథమ భాగంలో వివిధ దేశాల సంస్కృత విద్వాంసులు సంస్కృత సేవ గురించి తెలపడం, రెండవ భాగంలో వివిధ దేశాలలో జరిగిన సంస్కృత అధ్యయన ప్రక్రియ తెలుపడం జరిగింది.

ఆధునిక విదేశీ సంస్కృత విద్వాంసులు
- గబ్బిట దుర్గాప్రసాద్

ప్రధమ భాగం

విదేశీ సంస్కృత విద్వాంసులు



1) ఆంగ్లో వెల్ష్ ఫైలాలజిస్ట్ వేదం నేర్చిన - విలియం జోన్స్ (1746)

28-9-1746న ఇంగ్లాండ్‌లోని వెస్ట్ మినిస్టర్‌లో ఉన్న బ్యూఫోర్ట్ బిల్డింగ్స్‌లో జన్మించిన విలియం జోన్స్ ఆంగ్లో వెల్ష్ ఫైలాలజిస్ట్, పూస్నే జడ్జి, ప్రాచీన భాషావేత్త. తండ్రిపేరు కూడా విలియం జేమ్స్ అవటం తమాషా. తండ్రి వేల్స్‌లో గణిత శాస్త్ర వేత్త. గణితంలో 'పై' గుర్తును కనిపెట్టినవాడు కూడా. కొడుకు జోన్స్ బాల్యంలోనే ఇంగ్లీష్ వెల్ష్ గ్రీక్, లాటిన్ పెర్షియన్, అరెబిక్, హీబ్రూ, చైనా భాషలను నేర్చిన బాలభాషా మేధావి. చనిపోయే నాటికి 13 భాషల్లో మహాపాండిత్యం మరో 28 భాషల్లో పాండిత్యం సాధించినవాడు. అందుకే ఆయన్ను మహోన్నత బహుభాషావేత్త అన్నారు.

తండ్రి చిన్నప్పుడే చనిపోతే తల్లి మేరీ నిక్స్ అతి జాగ్రత్తగా పెంచి పోషించింది. 1753లో హారోలో చేరి తర్వాత ఆక్సఫర్డ్‌లో చదివాడు. 68లో డిగ్రీ 1773లో ఎం ఏ

చేశాడు. ఫీజులు కూడా కట్ట లేనంత దరిద్రంతో బాధపడి ఎర్ల్ స్పెన్సర్ కొడుకు ఏడేళ్ళ లార్డ్ ఆల్త్రాప్‌కు ట్యూషన్ చెప్పాడు. ఆరేళ్ళు ట్యూటర్‌గా అనువాదకుడుగా ఉంటూనే పర్షియన్ భాషలో మీర్జా మేహిది ఖాన్ అష్టార్ బాడి రాసిన 'హిస్టరీ ఆఫ్ నాదర్ షా'ను ఫ్రెంచ్ భాషలోకి అనువదించాడు. దీన్ని డెన్మార్క్ రాజు ఏడవ క్రిస్టియన్ కోరికపై రాసి 24 ఏళ్ళకే ఓరిఎంటలిస్టు అనిపించుకొన్నాడు. ఇదే ఆయన మొదటి రచన.

1770లో 'మిడిల్ టెంపుల్‌లో చేరి మూడేళ్ళు 'లా' చదివటంతో ఇండియా వెళ్ళే అవకాశం వచ్చింది. 30-4-1772న రాయల్ సొసైటీకి ఫెలోగా ఎంపికై, వేల్స్‌లో సర్క్యూట్ జడ్జిగా పని చేసి, పారిస్‌లో బెంజమిన్ ఫ్రాంక్లిన్ పరిచయంతో అమెరికన్ విప్లవం విషయంలో రాజీ కుదర్చలేక, సుప్రీంకోర్ట్ ఆఫ్ జుడికేచర్‌గా కలకత్తాలోని ఫోర్ట్ విలియమ్స్‌లో పూస్నే జడ్జిగా 1783లో నియమింపబడి, ఏప్రిల్‌లో నైట్ హుడ్ పొందాడు. అన్నా మేరియా శిప్లీను పెళ్ళాడి ముగ్గురు పిల్లల్ని పొంది భార్య సాయంతో ఇండియా చరిత్రను డాక్యుమెంట్ చేశాడు.

తీవ్ర భావాలున్న రాజకీయ ఆలోచనా పరుడైన విలియం జోన్స్ అమెరికా స్వాతంత్ర్య పోరాటాన్ని సమర్ధించాడు. 'ప్రిన్సిపుల్స్ ఆఫ్ గవర్న్ మెంట్ ఇన్ ఎ డయలాగ్ బిట్వీన్ ఎ స్కాలర్ అండ్ ఏ పెజంట్' పుస్తకం రాసి ప్రచురించాడు. ముద్రణ తర్వాత రాజ ద్రోహం కింది నేర విచారణ ఎదుర్కొన్నాడు. దక్షిణ ఆసియా సంస్కృతులపై మోజు ఎక్కువై 15-1-1784న కలకత్తాలో 'ఏషియాటిక్ సొసైటీ' స్థాపించాడు. నాడీయ హిందూ యూనివర్సిటికి చెందిన సంస్కృత పండితుడు రామలోచన వద్ద వేదాలను అభ్యసించి నిష్ణాతుడయ్యాడు. జ్యోతిషంపై సామ్యుయాల్ డేవిస్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాడు. ఇదంతా తర్వాత ఆయన రచనా స్రవంతికి గొప్పగా దోహదం చేశాయి. ఇండియాలోని స్థానిక న్యాయం సంగీతం సాహిత్యం వృక్ష, భూగోళ శాస్త్రాలపై విస్తృతంగా రచనలు చేశాడు. భారతీయ సాహిత్యాన్ని మొదటిసారిగా ఇంగ్లీష్‌లోకి అనువాదం చేశాడు. 47 ఏళ్ళు మాత్రమే జీవించిన భారత భాషాభిమాని, పండితుడు విద్యావేత్త విలియం జోన్స్ 27-4-1794న కలకత్తాలో మరణించి సాహితీ లోకంలో తీవ్ర వెలితిని సృష్టించాడు. సౌత్ పార్క్ స్ట్రీట్ సేమేటరిలో ఖననం చేశారు.

విలియం జోన్స్ చేసిన అతి ముఖ్యమైన పని-ఇండో యూరోపియన్ భాషల మధ్య ఉన్న వారసత్వ బాంధవ్యాన్ని గురించి విస్తృతంగా ప్రచారం చేయటం. ఏషియాటిక్ సొసైటీ మూడవ వార్షికోత్సవంలో మాట్లాడుతూ సంస్కృత, గ్రీకు, లాటిన్ భాషలకు ఒకే మూలం ఉందని, అదే గోతిక్, సెల్టిక్ పెర్షియన్ భాషలనూ కలుపుతోందనీ చెప్పాడు. ఈ విషయం విలియం జోన్స్ కంటే ముందే 16వ శతాబ్దపు ఐరోపా యాత్రికులు గుర్తించి భారత ఐరోపా భాషలమధ్య సన్నిహిత సంబంధం ఉందని రాశారు. 1653లో

'వాన్ బాక్స్ హోరన్' అనే భాషావేత్త జర్మన్, 'గ్రీక్ బాల్టిక్, స్లావిక్ సెల్టిక్, ఇరానియన్ భాషలకు 'ప్రోటో లాంగ్వేజ్' అనే అభిప్రాయాన్ని ప్రతిపాదిస్తూ పుస్తకం రాశాడు. ఫ్రెంచ్ అకాడెమి సైన్సెస్‌కు 1767లో "జీవితం అంతా ఇండియాలో గడిపిన ఫ్రెంచ్ జెసూట్ గాస్టన్ లారెనన్స్ కోర్ డాక్స్" సంస్కృతానికి యూరోపియన్ భాషలకు మధ్య ఉన్న సారూప్యతను నిర్ధారించి రాసి పంపాడు. 1786లో విలియం జోన్స్-సంస్కృత, ఇరానియన్ గ్రీక్, లాటిన్ జర్మన్ సెల్టిక్ భాషలకు ఒకే మూలం ఉందని ప్రతిపాదించాడు. అయితే జోన్స్ కృషి అతని ముందు వారి కృషి కంటే తక్కువే. హిందీని వదిలేసి ఇండో యూరోపియన్ భాషలలో ఈజిప్షియన్ జపనీస్ చైనా భాషల్ని జోన్స్ చేర్చాడు. ఈ సామాన్య ఆధార విషయం 'ప్రోటో-ఇండో-యూరోపియన్'గా పిలువ బడింది.

ఉపఖండంలో ఆర్యుల దండయాత్ర విషయం ప్రతిపాదించి జాతుల మధ్య విభజన తెచ్చిన మొదటివాడు విలియం జోన్స్. కాని అతని దగ్గరున్న ఆధారాలు అసంపూర్తిగా ఉన్నాయి. 1763లో 17వ ఏట జోన్స్ లాటిన్ భాషలో ఆరు లైన్లు ఉండే ఛందస్సులో 'కిస్సా' అనే కవిత రాశాడు. దీనికి మాతృక చదరంగంపై 1527లో ప్రచురింపబడిన 'స్కాచ్చియా లూడస్' అనే 658 లైన్ల కావ్యం. దీనిభావం- వనదేవత కాస్సా మార్స్ పురోగమనాన్ని తిప్పి కొడుతుంది. మార్స్ అంటే కుజుడు. క్రీడా దేవత సాయం కోరుతాడు. ఆయన చదరంగాన్ని సృష్టించి మార్స్‌కు సాయం చేసి కాస్సా అభిమానం పొందేట్లు చేస్తాడు. ఈ చెస్ గేంలో మార్స్ కాస్సాను ఓడిస్తాడు. అప్పటినుంచి చెస్‌కు కాస్సా దేవతః అయింది. ఇదీ కథ.

తత్వవేత్త కోపెన్ హోర్ విలియం జోన్స్ రాసిన 'వరల్డ్ ఆజ్ విల్ అండ్ రిప్రేసేన్టెషన్'ను ఉదహరిస్తే, అమెరికన్ కవి ఎడ్గార్ అల్లెన్ పో తన బెర్నిస్ కథానికలో జోన్స్ కవితను పొందుపరచాడు. విలియం జోన్స్ దాదాపు 30 గ్రంథాలు రాశాడు.

2) యూరోపియన్ పురాణాలన్నీ హిందూ మూలాల ఆధారితాలే అన్న- ఫ్రాన్సిస్ విల్ ఫోర్డ్ (1761)

స్విస్ లేక జర్మన్ సంతతికి చెందిన ఫ్రాన్సిస్ విల్ ఫోర్డ్ 1761లో హానోవర్‌లో జన్మించాడు. ఈఅస్ట్ ఇండియా కంపెని ఆర్మీ తరపున 1761లో ఇండియా వచ్చి, హానోవర్ లెఫ్టినేంట్ కల్నల్‌గా పని చేశాడు. నాలుగు దశాబ్దాలు ఇండియాలో ఉన్నాడు. భారత దేశానికి చెందిన కానూన్ బీబీని పెళ్లి చేసుకొని ఇద్దరు ఆడపిల్లలను కన్నాడు. వారిద్దరూ ఈస్ట్ ఇండియా కంపెనీ సైనికులను వివాహం చేసుకొన్నారు. 1786లో బిహార్‌లో పర్యటించి మిలిటరీ రూట్ సర్వే మాప్ తయారు చేశాడు. అక్కడి నుంచి

బెనారస్‌కు మారాడు. మొఘల్ బేగ్ అనే ముస్లిం స్నేహితుడితో పరిచయం పెరిగి అతన్ని పండిట్ సర్వేయర్‌గా భావించాడు. బేగ్‌తో కలిసి వాయవ్య భారత్, దక్షిణ పంజాబ్, మరియు బావల్ పూర్‌లకు మిలిటరీ రూట్ మాప్‌లను తయారు చేశాడు.

సంస్కృత విద్వాంసుల, ఓరియంటలిస్టులతో ముఖ్యంగా విలియం జోన్స్, చార్లెస్ విల్కిన్స్, హెచ్ హెచ్ విల్సన్, హెచ్ టి కోలేరూక్ వంటి ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొన్నాడు. 1794లో ఆర్మీ నుండి రిటైరై బెనారస్‌లో స్థిరపడ్డాడు. బ్రిటిష్ రెసిడెంట్ జోనాథన్ డంకన్ స్థాపించగా ఈస్ట్ ఇండియా కంపెని సంస్కృత పండితులకు శిక్షణ ఇవ్వటానికి ఈస్ట్ ఇండియా కంపెని ఏర్పాటు చేసిన వారణాసి సంస్కృత కళాశాలకు సెక్రెటరిగా చేశాడు. ఈ కాలేజిపై ఫ్రాన్సిస్ ప్రభావం విశేషంగా ఉండేది. చనిపోయే ముందు తనకు ఇష్టుడైన వాడిని ముఖ్య పండితుని స్థానం కట్ట బెట్టాడు. విల్ ఫోర్డ్ చాలామంది పండితులను కాపీయిస్ట్‌లుగా, అనువాదకులుగా, సర్వేయర్లుగా నియమించాడు. 1790 సంవత్సరం అంతా పురాణాలు ఇతర సంస్కృత గ్రంథాలలో ఉన్న జాగ్రఫీ విషయాలను సేకరించాడు. చారిత్రిక కావ్యాలు ఐతిహాసిక కథల నుండి జాగ్రఫీకి చెందిన వాటిని పొందు పరచాడు. భారతీయ సంస్కృత పండితుల మధ్య కూర్చుని వారితో పాటు స్వరం కలుపుతూ హిందూ పురాణాలు పాశ్చాత్య గాథలు బిగ్గరగా చదివేవాడని బైయిలీ రాశాడు. సాదృస్యాలను వెంటనే రికార్డ్ చేయించేవాడు. పురాణాలలో ఉన్న మిశ్ర అనే పదం ప్రాచీన ఈజిప్ట్ పేరైన అల –మిస్ర్ అని గమనించాడు.

Leask points that:

Sanskrit Cosmography had been metamorphosed into geography by 'follow[ing] the track, real or imaginary, of [Hindu] deities and heroes; comparing all their legends with such accounts of holy places in the regions of the west...preserved by Greek mythologists; and endeavouring to provide the identity of the places by the similarity of the names and remarkable circumstances [3]

నోవా అతని ముగ్గురు కొడుకులు జాఫెత్, హాం, షేం పేర్లు సంస్కృతంలో సత్యవ్రత కుమారులైన జపేటి చర్మ, శర్మ అని ఇది పద్మ పురాణంలో ఉందని చెప్పాడు. శర్మ కొడుకులు నైల్ లేక కాళి నదీ తీరాలకు వలస పోయారని, చర్మ నీగ్రో కొడుకులు నోవాను హేళన చేసినందుకు శాపం పొంది ఇండియాకు వలస వచ్చారని, అక్కడి నుంచి ఈజిప్ట్ వెళ్ళారని వీటికి తాను ఆధారాలు సేకరించానని విల్ ఫోర్డ్ చెప్పుకొన్నాడు. ఈజిప్ట్ లోని ఆధునిక దేనిజేన్లు శర్మ కొడుకులు సేమటన్లు అన్నాడు. వీరు పూర్తిగా స్థిరపడి చర్మ కొడుకులు హాస్యాసిలన్లను ఎడారి ప్రాంతాలకు వెళ్లి పొమ్మని బహిష్కరించారు.

వాళ్ళు అక్కడ నుంచి ఆఫ్రికా వెళ్లి అక్కడే వ్యాపించి ఉండి పోయారు. ఈ కథను నేగెల్ లీస్క్ colonial construction of racial hierarchy to subordinate Egypt to India: అన్నాడు. This subordination of Egypt to India in terms of chronological priority is accompanied by a distinctly colonial construction of racial hierarchy in which the inhabitants of contemporary Africa are equated with the aboriginal inhabitants of India, both descended from the proscribed family of Ham, Charma, or Hasyasilas (the laughter). [3]

1788లో విల్ ఫోర్డ్ ప్రాచీన ఈజిప్ట్ గురించి రాజుల గురించి భారతీయ పురాణాల గురించి అనేక గ్రంథాలు రాశాడు. భారతీయులు నైలు, ఈజిప్ట్ ప్రాంతాలలో స్థిరపడ్డారని గ్రీకులకు కూడా మూలపురుషులు హిందువులే అన్నాడు. 1791లో విల్ ఫోర్డ్ 'ఈజిప్టు, కాళి నదికి సమీప దేశాలు' అనే వ్యాసం రాశాడు. కాళి అంటే నైలు నది, సంస్కృత కుశద్వీపమే ఆధునిక ఇతి యోపియ లేక అబిసీనియా. మానిచేరియాన్ జాతిలో ఒక భాగం ఉత్తర పడమర భారతంలో వ్యాపించారు అన్నాడు. ప్రాచీన క్రిస్టియన్ క్రాస్‌లు కేరళ త్రవ్వకాలలో బయట పడ్డాయని అందుకని క్రైస్తవానికి మూలం హిందూ దేశమేనని చెప్పాడు. దీనితో హిందూ ముస్లిం క్రైస్తవులు అభ్యంతం చెప్పారు. శ్వేత ద్వీపం అంటే బ్రిటిష్ ఐల్స్ అన్నాడు. Wilford, in fact, attributed lotus-like division of Old Continent to his puranic source as:

lotus-like division of the old continent into seven 'dwipasÑ or climates centred on Mount Meru, from whence four rivers flowed to the cardinal points of the earth. Moving in a north-westerly direction from Jambu (India), the six dwipas were as follows: Cusa (the country between the Persian Gulf, the Caspian Sea, and the Western boundary of India); Placsha (Asia Minor, Armenia, etc,.); Salmali (Eastern Europe, bounded on the west by the Baltic and Adriatic Seas); Crauncha (Germany, France, and the northern parts of Italy); Sacam -- alternatively Swetam, the White Islands (The British Isles, surrounded by the 'sea of milk); Pushcara (Iceland)[3][9]

Wilford narrated the story of Salivahana that the child had born to a virgin and a carpenter, later became a mystic, and finally cruci-

fied in a Y-shaped plough. In 1805, Wilford had confessed publicly that some of the manuscripts he had been working were, in fact, forged, though, he didn t specifically refer to the Salivahana story; later, when he had published in 1807 -- 2 years after his confession -, he preceded it with a disclaimer as: The Salivahana story 'is a most crude and undigested mass of heterogeneous legends taken from the apocryphal gospel of the infancy of Christ, the tales of the Rabbis and Talmudists concerning Solomon, with some particulars about Muhammed...jumbled together with...the history of the Persian kings of the Sassanian dynas

తాను అన్నీ విషయాలూ ఫోర్జేరి చేశానని చివరలో ఒప్పుకొన్నాడు విల్ ఫోర్డ్. విల్ ఫోర్డ్‌ను సమకాలీన చరిత్రకారులు విపరీతంగా ద్వేషించారు విమర్శించారు. Friedrich Schlegel, an author and poet, in his essay On the Language and Wisdom of India(Über die Sprache und Weisheit der Indier, in German language) applauded Wilford' s putative discovery of the Indian origin of Egyptian civilisation, establishing India as the Ursprung, to settle the long-standing controversy about the relative antiquity of the two civilisations -- India and Egypt. Although Schlegel supported the extreme views of Wilford as "Everything, absolutely everything, is of Indian origin"[3][11] yet he denounced Wilford; later, for his fanciful temerity as:

the fanciful temerity of a Wilford was bringing discredit on the Indian researches—a temerity which would necessarily provoke a re-action, and lead, as in some recent instances, to a prosaic narrow-mindedness, that would seek to bring down the whole system of Indian civilization to the dull level of its own vulgar conceptions.[12]

విశ్వనాథ వారు తన నవల 'ఆరునదులు'లో ఈ విషయాలన్నీ చెప్పారని నా జ్ఞాపకం.



3) ఇంగ్లీష్ ఓరి ఎంటలిస్ట్ - డాక్టర్ హోరేస్ హేమన్ విల్సన్ (1786)

ఇంగ్లిష్ ఓరి ఎంటలిస్ట్ అయిన హోరేస్ హేమన్ విల్సన్ 26-9-1786న జన్మించి, సెయింట్ థామస్ హాస్పిటల్‌లో మెడిసిన్ చదివి 1808లో ఇండియా వచ్చి బెంగాల్‌లో అసిస్టంట్ సర్జన్‌గా ఈస్ట్ ఇండియా కంపెనిలో పని చేశాడు. మెటలర్జీ మీద ఆయనకున్న అపార జ్ఞానం కలకత్తాలోని మింట్‌కు దగ్గర చేసి, జాన్ లేడెన్‌తో కలిసి పని చేశాడు. భారతీయ పురాతన సాహిత్యం పై అభిలాష ఏర్పడి నందున హెన్రి థామస్ కోల్ బ్రూక్ ఇతన్ని బెంగాల్ ఏషియాటిక్ సొసైటీ సెక్రెటరి చేశాడు. కాళిదాస మేఘ దూతంను అందమైన ఆంగ్లభాషలోకి అనువాదం చేశాడు. 1819లో మొట్ట మొదటి సంస్కృత - ఇంగ్లీష్ నిఘంటువును సంస్కృత విద్యావేత్తల సాయంతో తన స్వంత పరిశోధనతో కూర్చాడు. దీన్ని రుడాల్ఫ్ రోత్, ఆతోవాన్ బోత్లింక్‌లు 1853-1876 మధ్య తయారు చేసిన 'సాంస్క్రిట్ ఓర్టర్ బర్చ్' వెనక్కి నెట్టేసింది.

విల్సన్‌కు ఆయుర్వేదంపై అభిరుచి కలిగి అధ్యయనం చేసి కలరా, కుష్టు వ్యాధుల నివారణకు మందులపై మెడికల్ అండ్ ఫిజికల్ సొసైటీ ఆఫ్ కలకత్తాలో వ్యాసాలు రాశాడు. 1827లో 'సెలెక్ట్ స్పెసిమేన్స్ ఆఫ్ ది దియేటర్ ఆఫ్ ది హిందూస్' పుస్తకం, భారత దేశ నాటకాలను, నాటకశాలలను క్షుణ్ణంగా పరిశోధించి రాశాడు. 'మెకంజీ కలెక్షన్స్' అనేది మరొక గొప్ప కృషి. 'హిస్టారికల్ స్కెచ్ ఆఫ్ ది ఫస్ట్ బర్మీస్ వార్ విత్ డాక్యుమెంట్స్ పొలిటికల్ అండ్ జాగ్రాఫికల్' మరో గొప్ప పుస్తకం. పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ కమిటీ సెక్రేటరిగా, కలకత్తా సంస్కృత కాలేజి సూపరింటేండ్‌గా పని చేశాడు. విష్ణు పురాణాన్ని ఇంగ్లీష్‌లోకి అనువదించాడు. హిస్టరీ ఆఫ్ బ్రిటిష్ ఇండియా రాశాడు. ఇంగ్లీష్‌ను భారతీయుల నెత్తిన రుద్ద కూడదని ఎలుగెత్తి చాటిన భారతీయ భాషాభిమాని హోరేస్ విల్సన్ దీనివలన కొంత వ్యతిరేకతను బ్రిటిష్ వారి నుంచి ఎదుర్కొనవలసి వచ్చింది. 1832లో బ్రిటిష్ ప్రభుత్వం డా హోరేస్ విల్సన్‌ను ఆక్స్‌ఫర్డ్ లో ఏర్పాటు చేసిన బోడెం సంస్కృత పీఠంకు మొదటి అధికారిగా ఎంపిక చేసి నియమించింది. దీనిపై 1832 మార్చి 6న 'ది టైమ్స్' పత్రికకు ఒక కాలం నిడివి ఉన్న ప్రకటన ఇచ్చాడు. 1836లో ఈస్ట్ ఇండియా కంపెనీ లైబ్రేరియన్ అయ్యాడు. ఈస్ట్ ఇండియా కంపెనికాలేజిలో బోధనా చేశాడు కలకత్తా మెడికల్ అండ్ ఫిజికల్ సొసైటీలో సభ్యత్వ మిచ్చి గౌరవించారు. రాయల్ ఏషియాటిక్ కంపెనీకి ప్రాధమిక సభ్యుడు. 1837 నుండి చనిపోయేదాకా

దానికి డైరెక్టర్‌గా ఉన్నాడు. 8-5-1860లో చనిపోయిన విల్సన్‌ను కేంసాల్ గ్రీన్ సేమిటేరిలో ఖననం చేశారు.



4) బహు భాషావేత్త మిత్రలాభ ప్రచురణకర్త - ఫ్రాన్సిస్ జాన్సన్ (1795)

1795లో పుట్టి 1876లో చనిపోయిన ఫ్రాన్సిస్ జాన్సన్ సంస్కృత, తెలుగు, బెంగాలి భాషలను ఈస్ట్ ఇండియా కాలేజిలో 1824 నుంచి 1855 వరకు 34 ఏళ్ళు బోధించాడు. పర్షియన్ ఆరబిక్, ఇంగ్లిష్ భాషలకు సమగ్ర నిఘంటువులు తయారు చేసి 1852 లో ప్రచురించాడు. యవ్వనం లో చార్లెస్ లాక్ ఈస్ట్ లేక తో కలిసి రోమ్,ఎదేన్స్ లను సందర్శించి 1824 లో మళ్ళీ లండన్ చేరుకొన్నాడు. హెర్ట్ ఫోర్ట్ హీత్‌లో కాంగ్రి గేషనల్ చాపెల్ నిర్మాణం చేశాడు. హితోపదేశ, మొదటి సంస్కృత పుస్తకం పేర మిత్రలాభం ప్రచురించాడు.



5) స్కాటిష్ ఓరియెంటలిస్ట్ - జేమ్స్ రాబర్ట్ బాలంటైన్ (1813)

స్కాటిష్ ఓరి యెంటలిస్టు జేమ్స్ రాబర్ట్ బాలంటైన్ 1813లో జన్మించి 1864లో మరణించాడు. 1845 నుంచి వారణాసి సంస్కృత కళాశాలలో సూపరింటేండెంట్‌గా ఉన్నాడు. 1861లో లండన్ వెళ్లి ఇండియా ఆఫెస్ లైబ్రరీకి లైబ్రేరియన్‌గా ఎన్నికయ్యాడు.

బాలం టైన్ సంస్కృత, హిందే మరాటీ భాషలకు వ్యాకరణం రాశాడు. 'లఘు కౌముది ఆఫ్ వజ్రదత్త'ను 1849 నుండి 52 లోపు కృషి చేసి ప్రచురించాడు. పతంజలి మహాభాష్యం మొదటి భాగాన్ని 1856లో ప్రచురించాడు. ఈవిధంగా నేటివ్ ఇండియన్ వ్యాకరణ పద్ధతినిను మొదటిసారిగా యూరోపియన్ విద్యా వేత్తల దృష్టికి తెచ్చాడు. ఇతర రచనలు- ఎలిమెంట్స్ ఆఫ్ హిందూ అండ్ వ్రజ్ భాషా గ్రామర్, హిందూస్తాని సెలెక్షన్స్, పాకెట్ గైడ్ టు హిందూస్తాని కన్వర్సేషన్, పర్షియన్ కాలిగ్రాఫి, ప్రాక్టికల్ ఓరిఎంటల్ ఎంటర్ ప్రిటర్, కాటే చిజం ఆఫ్ సాంస్క్రిట్ గ్రామర్,

క్రిస్టియానిటి కాం ట్రాస్తేడ్ విత్ ఇండియన్ ఫిలాసఫీ, ఫస్ట్ లెసన్స్ ఇన్ సాంస్క్రిట్ గ్రామర్.



6) అమెరికన్ సంస్కృత విద్వాంసుడు - ఎడ్వర్డ్ ఇ సాలిస్బరి (1814)

6-4-1814న జన్మించి 5-2-1901న మరణించిన ఎడ్వర్డ్ ఇ సాలిస్బరి అమెరికా సంస్కృత విద్వాంసుడు. 1832లో ఏల్ యూనివర్సిటి నుండి గ్రాడ్యుయేట్ అయి, అక్కడే 1841లో అరెబిక్, సంస్కృత ప్రొఫెసర్ అయ్యాడు. 1854 వరకు అమెరికాలో సంస్కృత పీఠంపై ఆచార్యుడుగా ఉన్న ఏకైక విద్వాంసుడు సాలిస్బరి. తరువాత అది ప్రొఫెసర్ షిప్ ఫర్ సాంస్క్రిట్ అండ్ కిన్డ్రేడ్ లాంగ్వేజెస్' అనే ప్రత్యేక డిపార్ట్మెంట్గా ఏర్పడి విలియం ద్వైట్ విట్నీమొదటి అధిపతి అయ్యాడు. 1863 నుండి 66 వరకు మళ్ళీ, 1873 నుంచి 1880 వరకు అమెరికన్ ఓరిఎంటల్ సొసైటీ ప్రెసిడెంట్గా ఉన్నాడు.

పారిస్ ఏషియాటిక్ సొసైటీకి, కనెక్టికట్ అకాడెమి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్కూ మెంబర్గా ఉన్నాడు. జర్మన్ ఓరిఎంటల్ సొసైటీకి, అమెరికన్ యాంటి క్వేరియన్ సొసైటీకి మెంబర్గా 1861లో ఎన్నికయ్యాడు. ఆయనకు ఏల్ యూనివర్సిటి 1869లోను, హార్వర్డ్ యూనివర్సిటి 1886లోను గౌరవ ఎల్ ఎల్ డి నిచ్చి సత్కరించాయి.



7) సంస్కృత-జర్మన్ నిఘంటు నిర్మాత, జర్మన్ ఇండాలజిస్ట్ - ఆటోవాన్ బోహ్ట్ లింక్ (1815)

30-5-1815న జన్మించిన ఆటో వాన్ బోహ్ట్ లింక్ జర్మనీ ఇండాలజిస్ట్, సంస్కృత విద్యావేత్త. అయన అద్భుత కార్యం సంస్కృత నిఘంటు నిర్మాణం. రష్యాలో సెయింట్ పీటర్స్ బర్గ్లో జన్మించాడు. ఓరియెంటల్ భాషలు-అరబిక్, పెర్శియన్ సంస్కృతంలను సెయింట్ పీటర్స్ బర్గ్ యూనివర్సిటిలో అధ్యయనం చేసి తర్వాత జర్మని వెళ్లి బెర్లిన్, బాన్ యూనివర్సిటీలలో 1839 నుండి మూడేళ్ళలో పూర్తి చేశాడు. 1842లో మళ్ళీ పీటర్స్ బర్గ్ చేరి రాయల్ అకాడెమి ఆఫ్

సైన్సెస్‌కు సభ్యుడుగా ఎన్నికై, 1860లో రష్యన్ స్టేట్ కౌన్సిలర్ అయ్యాడు. తర్వాత ప్రీవీ కౌన్సిలర్ అయ్యాడు. 1868లో జర్మనిలోని జేనా చేరి తర్వాత లీప్జిగ్‌లో స్థిర వాసమేర్పరచుకొని 1-4-1904న చనిపోయే దాకా అక్కడే ఉండిపోయాడు.

19వ శతాబ్దపు ఓరిఎంటలిస్ట్‌లలో పేరెన్నికగన్నవాడు ఆటోవాన్. భారతీయ భాషలపైనా, తులనాత్మక భాషాధ్యయనం పైనా గొప్ప నిష్ణాతుడు. మొదటి గొప్ప రచన పాణిని అస్టాధ్యాయిని ఇంగ్లీష్‌లోకి అనువదించి జర్మన్ వ్యాఖ్యానం రాయటం. ఇది ఒక రకంగా ఫ్రాంజ్ బొప్పా ఫైలలాజికల్ విధానాలపై కామెంటరి. ఇదికాక బోపదేవుని వ్యాకరణాన్ని, ఛాందోగ్య ఉపనిషత్, బృహదారణ్యక ఉపనిషత్‌లను తర్జుమా చేసి వ్యాఖ్యానం కూడా రాశాడు. సంస్కృత-జర్మని నిఘంటువును 7 భాగాలలో తయారు చేశాడు. సంస్కృత ఉచ్చారణపై రాశాడు. దండి కావ్యాదర్శాన్ని అనువదించాడు.



8) సంస్కృతంలో వేల్స్ ప్రొఫెసర్‌లు (1818)

అమెరికాలో హార్వర్డ్ యూనివర్సిటిలో సంస్కృత అధ్యయనానికి "హెన్రి వేర్ వేల్స్" (1818 -1856) 24-4-1849న సంస్కృతంలో ప్రొఫెసర్ షిప్ కోసం ఎండోమెంట్ ఏర్పాటు చేసి ఒక వీలునామా రాశాడు. కాని సంస్కృత పీఠం మొదటిసారిగా 26-1-1903లో మాత్రమే ఏర్పాటై చార్లెస్ రాక్వెల్ లాన్మాన్ వ్యవస్థాపక పీఠాధిపతి అయ్యాడు. ఈయన 1876లో జాన్ హాప్కిన్స్ యూనివర్సిటిలో వృత్తి ప్రారంభించి, అక్కడ తన అధీనంలో సంస్కృత శాఖ ఏర్పాటు చేసి, హార్వర్డ్ ప్రెసిడెంట్ చార్లెస్ విలియం ఇలియట్ ఆహ్వానంపై హార్వర్డ్‌లో 1880లో సంస్కృత ప్రొఫెసర్ పదవిని చేబట్టాడు. రెండవ ప్రొఫెసర్ వాల్టర్ యూజీన్ క్లార్క్, మూడవ ఆయన డేనియల్ హెచ్ హెచ్ ఇగ్నల్స్ సీనియర్. 1987 నుండి మైకేల్ విట్జేల్ నాలుగవ ప్రొఫెసర్‌గా ఉన్నాడు.

9) హిందూయిజం గ్రంథకర్త ఇండియన్ ఇన్స్టిట్యూట్ స్థాపకుడు- సర్ మోనియర్ మోనియర్ విలియమ్స్

12-11-1819న ఇండియాలోని బొంబాయిలో జన్మించిన మోలియర్ మోలియర్ విలియమ్స్ బాంబే ప్రెసిడెన్సిలో సర్వేయర్ జనరల్ మోనియర్ విలియమ్స్



కుమారుడు. 1887 వరకు ఇంటిపేరు విలియమ్స్‌గా ఉండి తర్వాత మొనియర్ విలియమ్స్ మార్చాడు. 1822లో ఇంగ్లాండ్‌లోని హావ్, చెల్సియా, ఫించ్లి స్కూల్స్‌లో చదవటానికి వెళ్ళాడు. కింగ్స్ కాలేజి స్కూల్ బాలియాల్ కాలేజిలలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో చదివాడు. 1848లో జూలియా గ్రంథంను పెళ్ళాడి ఆరుగురు మగ, ఒక ఆడ పిల్లలకు తండ్రి అయ్యాడు. 71వ ఏట ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో 11-4-1899న మరణించాడు.

1844 నుండి 1858 వరకు ఈస్ట్ ఇండియా కంపెని కాలేజిలో ఏషియన్ లాంగ్వేజెస్ బోధించాడు. 1887 ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామంలో ఆ కంపెని రద్దయింది. 1860లో బోడేన్ చైర్ ఆఫ్ సాంస్క్రిట్ ఎన్నికల ప్రచారంలో మాక్స్ ముల్లర్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసి బాగా గుర్తింపు పొందాడు. 1831లో సంస్కృత పీఠం అధిష్టించి సంస్కృత వ్రాత ప్రతులను సేకరించి భద్రపరచిన హోరాక్ హేమాన్ విల్సన్ 1860లో మరణించగా ఖాళీ ఏర్పడింది. తన స్థానాన్ని విలియమ్స్‌కు ఇవ్వాలని ఆయన కోరాడు. జగజ్జెట్టి అయిన మాక్స్ ముల్లర్‌కు పోటీగా నిలిచాడు. మాక్స్ ముల్లర్ మత విషయంలో ఉదారవాది. విలియమ్స్‌కు ఇండియాపైనా సంస్కృతంపైనా అనుభవం బాగా ఉంది. క్రిస్టియన్ మతంపై పూర్తి విశ్వాసమున్నవాడు. ముల్లర్ జీవితంలో ఇండియాను చూడనే లేదు. ఇది విలియమ్స్‌కు బాగా కలిసి వచ్చింది. ప్రొఫెసర్‌గా ఎంపికైన విలియమ్స్ ఓరిఎంటల్ స్కాలర్‌షిప్‌కు క్రిస్టియన్ మత స్వీకరణ ముఖ్యం అన్నాడు. 1887లో 'హిందూ యిజం' అనే పుస్తకం రాశాడు. హిందూ ఇజం అనే పేరు అప్పుడే నిఘంటువులో చోటు చేసుకొన్నది.

1883లో విలియమ్స్ యూనివర్సిటికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసి విద్యతోబాటు సివిల్ సర్విస్‌కు శిక్షణ కూడా ఇప్పించాడు. భారతీయ సంస్కృతిపై పరిశోధన జరగాలని కోరాడు. 1875 నుండి ఏడాదిపాటు, 1883లోను ఇండియాలో పర్యటించి తన భావనలో ఉన్న ప్రాజెక్ట్ కోసం ధన సమీకరణ చేశాడు. భారతదేశ రాజులకు ప్రేరణ కలిగించాడు. 1883లో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ శంకుస్థాపన చేయగా 1886లో లార్డ్ జార్జి హామిల్టన్ ప్రారంభోత్సవం చేశాడు. ఈ సంస్థ 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందగానే మూత పడింది.

మొనియర్ విలియమ్స్ అనేక వ్యాసాలు రాసి అద్వైత వేదాంతం ఒక్కటే వేదాలను సరిగ్గా అర్థం చేసుకొనే పద్ధతిలో ఉందని అదే ముక్తికి మార్గమని తెలియజేశాడు. బాగా ప్రచారంలో ఉన్న కర్మ, భక్తి సిద్ధాంతాలు తక్కువ స్థాయివి అని అభిప్రాయ పడ్డాడు.


సంక్లిష్ట విధానాలతో అల్లకల్లోలమైన భావాలను సంస్కృత సాహిత్యం ఐక్య పరచింది అన్నాడు. మోనియర్ సంస్కృత-ఇంగ్లీష్ నిఘంటువు 1899లో తయారు చేశాడు. ఇది 1872లో వచ్చిన పూర్వపు పీటర్స్‌బర్గ్ నిఘంటువును ఆధారంగా చేసిందే. కాళిదాస మహాకవి విక్రమోర్వశీయం, శాకుంతలంలను అనువాదం చేశాడు. ఎలిమెంటరి గ్రామర్ ఆఫ్ సాంస్క్రిట్ లాంగ్వేజ్, శిక్షా పత్రికి అనువాదం, బ్రాహ్మినిజం అండ్ హిందూఇజం, బుద్ధిజం కూడా రాశాడు.

1876లో నైట్ హుడ్ పొందాడు. ఆక్స్‌ఫర్డ్ నుంచి ఆనరరి డి.సి ఎల్, కలకత్తా నుండి ఎల్. ఎల్. డి, గూటిన్జేన్ నుండి గౌరవ పి.హెచ్.డి అందుకొన్నాడు. రాయల్ ఏషియాటిక్ సొసైటీకి వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నాడు.



10) ప్రబోధ చంద్రోదయంను జర్మన్ భాషలోకి అనువదించిన - థియోడర్ గోల్డ్ స్టక్కర్ (1821)


దియోదర్ గోల్డ్ స్తక్కర్ 18-1-1821న జన్మించి 6-3-1872న మరణించిన జర్మన్ సంస్కృత విద్వాంసుడు. జర్మనీలోని కొనిగ్స్ బర్గ్‌లో యూదు దంపతులకు జన్మించి, పారిస్ వెళ్లి 1842లో కృష్ణ మిశ్ర యతి రచించిన ప్రబోధ చంద్రోదయంను జర్మనీ భాషలోని అనువదించి ప్రచురించాడు. 1847 నుండి మూడేళ్ళు బెర్లిన్‌లో ఉండి, అలెక్సాండర్ వాన్ హంబోల్డ్ చేత గుర్తింపబడ్డాడు. కాని అతని రాజకీయ భావాలు అతనిని అధికారులకు అనుమానం కలిగించి, 1848 జర్మన్ విప్లవ సమయంలో బెర్లిన్ వదిలి వెళ్లమని ఆజ్ఞాపించారు. హెచ్.హెచ్.విల్సన్ ఆహ్వానంపై లండన్ వెళ్ళాడు. 1852లో లండన్ యూనివర్సిటి సంస్కృత ప్రొఫెసర్ అయ్యాడు. విల్సన్ తయారు చేసిన సంస్కృత నిఘంటువుకు సహాయమందించాడు. ఇందులో మొదటిభాగం 1856లో ప్రచురణ పొందింది. సుదీర్ఘంగా చాలా వివవరణాత్మకంగా ఉన్నందున మిగిలిన భాగాల ప్రచురణ ఆగిపోయింది. 1861లో ఆయన గొప్ప రచన 'పాణిని-హిజ్ ప్లేస్ ఇన్ సాంస్క్రిట్ లిటరేచర్' రాసి విడుదల చేశాడు. సాంస్క్రిట్ టెక్స్ట్ సొసైటీకి వ్యస్థాపక అధ్యక్షుడు. ఫైలలాజికల్ సొసైటీలో చురుకుగా పాల్గొనేవాడు. చనిపోయే నాటికి ప్రెసిడెంట్‌గా ఉన్నాడు. ఇవికాక 'లిటరరీ రిమైన్స్' రాశాడు.



11) జర్మన్ ఇండాలజిస్ట్ - థియోడర్ ఆఫ్రేట్ (1822)

జర్మన్ ఇండాలజిస్ట్ అయిన థియోడర్ ఆఫ్రేట్ 7-1-1822న ప్రష్యన్ సైలీశియాలోని లేస్చిన్జ్‌లో జన్మించి 3-4-1907న 85వ ఏట మరణించాడు. 1847లో బెర్లిన్‌లో గ్రాడ్యుయేషన్ చేసి, అప్పుడే "ట్రిటైట్ ఆన్ సంస్కృత ఆక్సేంట్" గ్రంథం క్రిస్టాఫ్‌తో కలిసి రాసి వెలువరించాడు. 1852లో ఆక్స్‌ఫర్డ్‌కు మారి బోడియాన్ లైబ్రరీలో చదివాడు. 1862 నుండి, 1875 వరకు 13 ఏళ్ళు స్కాట్ లాండ్‌లోని ఎడిన్ బర్గ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసి, మొదటిసారిగా ఏర్పడిన "సాంస్క్రిట్, కంపారటివ్ ఫైలాలజి" పీఠాన్ని అధిష్టించాడు. 1875లో ఎల్.ఎల్.డి.డిగ్రీ పొందాడు.

1875లో ఆఫ్రేట్ బాన్ యూనివర్సిటి ఇండాలజీ చైర్‌పై కొలువయ్యాడు. 14 ఏళ్ళు అందులో ఉన్నాడు. 1891 నుంచి 1903లోపు "ఆల్ఫబెటికల్ కేటలాగ్ ఆఫ్ ఆల్ సాంస్క్రిట్ మాన్యు స్క్రిప్ట్ కలెక్షన్" చేశాడు. దీనికే "కేటలాగ్ కేట లాగోరం" అని పేరు పెట్టాడు. 1935 నుండి అన్ని భారతీయ వ్రాత ప్రతులను అపూర్వంగా సేకరించిన ఘనత ఆయనది. మద్రాస్ యూని వర్సిటి ఆనాటి వరకు ఉన్నవాటినన్నిటిని సేకరించి కేటలాగ్ తయారు చేసింది. ఉజ్వల దత్త వ్యాఖ్యానం, డీ హైమేన్ దేస్ రిగ్వేద, ఆత్రేయ బ్రాహ్మణ, కేతలాగో కేటలాగోరియం మూడు భాగాలు అఫ్రేట్ అద్భుత కృషి.



12) ఋగ్వేదాన్ని స్వంత గొంతుకతో చదివి రికార్డ్ చేసి, ప్రచురించిన భాషా పండితుడు - ఫ్రీడ్రిక్ మాక్స్ ముల్లర్

6-12-1823న జర్మనీలోని దేసన్నాలో జన్మించిన లిరిక్ పోయేట్ సంగీతాకారుడు వీలెం ముల్లర్ కుమారుడు మాక్స్ ముల్లర్. తల్లి అన్హార్ట్ దేస్సూ ప్రైం మినిస్టర్ కూతురైన ఆడెల్ హెడ్ ముల్లర్. మేనమామ ఫ్రీడ్రిక్ ఒక ఒపెరా నాటకంలో ముఖ్య పాత్ర మాక్స్ వేషం వేసేవాడు. ఆ పేరే ముల్లర్‌కు పెట్టారు. ఈ మేనమామ మేనల్లుడిని పెంపుడు కొడుకుగా తీసుకొన్నాడు. చాలా అధికారిక పత్రాలలో, మారేజ్ సర్టిఫికేట్, యూనివర్సిటి రిజిస్టర్, గౌరవ పత్రాలలో

ముద్రించిన కొన్ని పుస్తకాలలో ఆయన పేరు “మాక్సి మిలియన్” అనే ఉంది. దేస్సూలో జిమ్నేసియంలో చదివి, తర్వాత లీప్జిగ్ నికోలాయి స్కూల్‌లో చేరి మ్యూజిక్, క్లాసిక్స్ చదివాడు. అప్పుడే ఫెలిక్స్ మెండేల్సన్‌ను తరచూ కలుసుకోనేవాడు.

లీప్జిగ్ యూనివర్సిటిలో చేరి చదవటానికి స్కాలర్ షిప్ కోసం పరీక్షలు రాసే ప్రయత్నంలో తాను అప్పటి దాకా చదివిన చదువు చాలదని గ్రహించి అతి వేగంగా లెక్కలు, ఆధునిక భాషలు సైన్స్‌లను నేర్చుకొన్నాడు. పరీక్షలు పాసై లీప్ జిగ్ యూనివర్సిటిలో 1841లో పూర్వం చదివిన మ్యూజిక్, కవిత్వాలకు ఉద్వాసన చెప్పి ఫిలాసఫీ సబ్జెక్ట్ తీసుకొన్నాడు. 1843లో డిగ్రీ పొంది, స్పినోజాస్ ఎథిక్స్‌పై డేసెర్టేషన్ రాశాడు. గ్రీక్ లాటిన్ పర్షియన్ సంస్కృతం అరబిక్ భాషాధ్యయనంపై ఆసక్తి చూపాడు.

1850లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో మోడరన్ యూరోపియన్ లాంగ్వేజెస్‌కు టేలరియన్ ప్రొఫెసర్‌గా నియమింప బడ్డాడు. థామస్ గై ఫోర్డ్ సలహాపై ఆయనకు గౌరవ ఎం.ఏ. డిగ్రీ నిచ్చి, ఆక్స్‌ఫర్డ్‌లోని క్రిస్టియన్ చర్చి కాలేజి మెంబర్‌గా కూడా తీసుకొన్నారు. 1854లో ప్రొఫెసర్ అయి ఇప్పుడు సాధికారికంగా ఎం.ఏ ను కాన్వోకేషన్లో పొందాడు. 1858లో ఆల్ సూయిస్ కాలేజికి లైఫ్ ఫెలో అయ్యాడు.

1860లో సంస్కృత బోడేన్ ప్రొఫెసర్ ఎన్నికలో పోటీ చేసి మాక్స్ ముల్లర్ మోనియర్ మోనియర్ విలియమ్స్ చేతిలో ఓడిపోయాడు. విలియమ్స్ కన్నా ఎంతో ప్రతిభా సంపన్నుడే కాని ముల్లర్‌కు ఓటమి తప్పలేదు. ఇండియాపైన సరైన అవగాహన లేక పోవటం, మత విషయంలో ఉదారంగా ఉండటం, జర్మనీవాడు కావటం ముల్లర్ ఓటమికి కారణాలయ్యాయి. ఈ విషయంపై తల్లికి జాబు రాస్తూ “all the best people voted for me, the Professors almost unanimously, but the vulgus profanum made the majority” అని మనసులో బాధను వెళ్ళ గక్కాడు. 1868లో ఆయన కోసమే ఏర్పాటు చేసిన కంపారటివ్ ఫైలాలజికి మొదటి ప్రొఫెసర్ అయ్యాడు ముల్లర్. 1875లో రిటైర్ అయినా 28-10-1900న చనిపోయేదాకా అందులోనే పని చేశాడు.

1844లోనే జర్మనీలో ఫ్రీడ్రిక్ స్కీలింగ్‌తో కలిసి ముల్లర్ సంస్కృతం చదివాడు. స్కీలింగ్ కోసం ఉపనిషత్‌లను అనువాదం చేశాడు. ఇండో యూరోపియన్ భాషాధ్యయనం చేసిన మొదటివాడైన ఫ్రాంజ్ బొప్ప వద్ద సంస్కృతంపై పరిశోధన చేశాడు. భాషా చరిత్రను మత చరిత్రతో ముడిపెట్టినవాడు స్కీలింగ్. అప్పుడే ముల్లర్ హితోపదేశంను జర్మని భాషలోకి అనువదించి ప్రచురించాడు. 1845లో పారిస్ వెళ్లి యూజీన్ బర్నాఫ్ వద్ద సంస్కృతం మెరుగు పరచుకొన్నాడు. యూజీన్ బర్నాఫ్ ముల్లర్‌ను ఋగ్వేదాన్ని ఇంగ్లాండ్‌లో లభ్యమైన వ్రాతప్రతులు ఆధారంగా సంస్కృతంలో ప్రచురించమని కోరాడు. 1846లో లండన్ వెళ్లి ఈస్ట్ ఇండియా కంపెని సేకరించిన సంస్కృత గ్రంథాలను

అధ్యయనం చేశాడు. దీనితో బాటు సృజనాత్మకంగా "జర్మన్ లవ్" అనే నవల రాశాడు. అది బాగా ప్రసిద్ధి చెందింది.

ఈస్ట్ ఇండియా కంపెనీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి సంస్కృత విద్వాంసుల పరిచయంతో భారతీయ సంస్కృతీపై బ్రిటన్‌లో సాధికారికంగా మాట్లాడే వారిలో మాక్స్ ముల్లర్ ముఖ్యుడయ్యాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ భారత దేశంపై సార్వభౌమాదికారం పొందింది. దీనితో భారత ఇంగ్లాండ్ విద్వాంసుల మధ్య అనేక క్లిష్ట సమస్యలేర్పడ్డాయి. మాక్స్ ముల్లర్ బ్రహ్మ సమాజం వారితో సన్నిహితంగా ఉండటం సమస్యను మరింత జటిలం చేసింది. ముల్లర్ సంస్కృతాధ్యయన కాలంలో సాంస్కృతిక అభివృద్ధి పైననే భాషాభివృద్ధి జరుగుతుంది అనే అభిప్రాయం బలపడిన సమయంలో సాగింది. వేద సంస్కృతీ యూరోపియన్ క్లాసికల్ సంస్కృతి కంటే అతి ప్రాచీనమైనది అని ఇండో యూరోపియన్ భాషలలో సంస్కృతమే అతి ప్రాచీనమైనది అనే అభిప్రాయం బలపడింది.

ముల్లర్ ఈ కోణంలో సంస్కృతాన్ని ఆనాటి మేటి సంస్కృత విద్వాంసులందరికంటే ఎక్కువగా అధ్యయనం చేశాడు. పాగాన్ యూరోపియన్ మతాల గురించి తెలియాలి అంటే వేద సంస్కృతిని అధ్యయనం చేయాల్సిందే అని చెప్పాడు. అందుకే ఋగ్వేదంపై అభిమానం ఎక్కువైంది. రామకృష్ణ పరమహంస గారి వేదాంత ధోరణిపై ఆసక్తి ఎక్కువైంది ఆయనకు. తర్వాత ఉపనిషత్‌లపై అధ్యయనం చేశాడు. ఉపనిషత్ వేదాంతం వేదిక్ బ్రాహ్మనిజంకు ముందున్న "హీనో థిజం" నుండి ఏర్పడింది అన్నాడు. లండన్ వెళ్లి బ్రిటిష్ ఇండియా కంపెని వద్ద ఉన్న రుగ్వేద వ్రాత ప్రతులను 1849 నుండి 1874 వరకు 25 ఏళ్ళు పరిశోధించి ప్రచురించాడు. స్వంత గొంతుకతో ఋగ్వేదాన్ని గ్రామఫోన్‌పై రికార్డ్ చేశాడు. దీనికి ఈస్ట్ ఇండియా కంపెనీ ముల్లర్‌కు డబ్బు బాగానే ముట్ట జెప్పింది. కాని ఋగ్వేద ప్రచురణ ముల్లర్ గొప్పతనం కాదని అంతకు ముందే జర్మన్ విద్వాంసుడొకడు ఆపని చేశాడని, కాని పేరు మాక్స్ ముల్లర్‌కు వచ్చిందని సైంటిఫిక్ అమెరికన్ పేపర్‌లో 8-12-1900లో ప్రచురితమైనది. "Rig Veda," was in reality not his at all. A German scholar did the work, and Muller appropriated the credit for it." [12].

రోమాంటిజంలో చాలా భావాలకు ముల్లర్ మద్దతు పలికాడు. ఋగ్వేద దేవతలు ప్రకృతి శక్తులే అన్నాడు. 1888లో ముల్లర్ గ్లాస్కో యూనివర్సిటి జిఫ్ఫోర్డ్ లెక్చరర్ అయ్యాడు. అనేక స్కాటిష్ యూనివర్సిటీలలో నాలుగేళ్ళు ప్రసంగాలు చేశాడు. ఆయన ప్రసంగ విషయాలు – నేచురల్ రిలీజియన్, ఫిజికల్ రిలీజియన్, ఆన్త్రోపోలాజికల్ రిలీజియన్, దియాసఫీ ఆఫ్ సైకలాజికల్ రిలీజియన్. 1881లో ఇమాన్యుయాల్ కాంట్స్ క్రిటిక్ ఆఫ్ ప్యూర్ రీజన్‌ను అనువదించాడు. కాంట్ చెప్పిన ట్రాన్సెండలిజంను

ఆరాధించాడు. డార్విన్ సిద్ధాంత అభివృద్ధిని వ్యతిరేకించాడు. language forms an impassable barrier between man and beast" (17) అనేది ముల్లర్ అభిప్రాయం.

28-5-1896న స్వామి వివేకానంద మాక్స్ ముల్లర్ దంపతులను కలుసుకొన్నాడు The visit was really a revelation to me. That little white house, its setting in a beautiful garden, the silver-haired sage, with a face calm and benign, and forehead smooth as a child' s in spite of seventy winters, and every line in that face speaking of a deep-seated mine of spirituality somewhere behind; that noble wife, the helpmate of his life through his long and arduous task of exciting interest, overriding opposition and contempt, and at last creating a respect for the thoughts of the sages of ancient India — the trees, the flowers, the calmness, and the clear sky — all these sent me back in imagination to the glorious days of ancient India, the days of our brahmarshis and rajarshis, the days of the great vanaprasthas, the days of Arundhatis and Vasishthas. It was neither the philologist nor the scholar that I saw, but a soul that is every day realizing its oneness with the universe అని వివేకానందస్వామి ఆ సంఘటనపై రాశాడు.

నేనెప్పుడో సుమారు 30 ఏళ్ళ మన వార్తాపత్రికలోనో వీక్లీలోనో మాక్స్ ముల్లర్ గురించిన వ్యాసం చదివా. అందులో ఆయన భారతదేశాన్ని సందర్శించలేక పోయినందుకు గంగాస్నానం చేయలేకపోయినందుకు పడిన మనోవేదన చదివాను. తాను ఇకపై జన్మించే ప్రతి జన్మలోను భారత దేశంలోనే పుట్టాలని అనుకొంటున్నానని చెప్పాడని చదివాను. అంతేకాదు, తన ప్రవరను "గోతీర్థ నివాసినం (ఆక్స్ఫర్డ్) మోక్ష మూలరు భట్టారం (మాక్స్ ముల్లర్) అని చెప్పుకొనేవాడనీ చదివాను. దీన్నే పైన వివేకానంద స్వామి రాసిన మాటలు ధృవీకరిస్తున్నాయి. ముల్లర్ దంపతులు ఆయనకు వసిష్ఠ మహర్షి అరుంధతీ దంపతులుగా దర్శనమిచ్చారంటే ఆయన ఎంత ఉన్నతంగా భారతీయ భావ లహరిలో జీవించాడో తెలుస్తుంది. ఆయనలో స్వామికి ఒక బ్రహర్షి, ఒక రాజర్షి కనిపించాడు. ఆ దంపతుల అతి నిరాడంబర జీవితం ఆయనకు వానప్రస్థాశ్రమంలో ఉన్నట్లు అనిపించింది. ఇంతకంటే మాక్స్ ముల్లర్‌ను ఆవిష్కరించిన వారు లేరని పించింది నాకు మాత్రం.

ముల్లర్‌ను క్రిష్టియన్లు క్రైస్తవమత వ్యతిరేకి అన్నారు. డార్విన్‌ను కాదన్నందుకు దెప్పారు. "టురేనిజం" అనే కొత్త భాషా కుటుంబాన్ని ముల్లర్ ప్రతిపాదించాడు.

Müller put forward and promoted the theory of a "Turanian" family of languages or speech, comprising the Finnic, Samoyedic, "Tataric" (Turkic), Mongolic, and Tungusiclanguages.[33][34] According to Müller these five languages were those "spoken in Asia or Europe not included under the Arian (sic) and Semitic families, with the exception perhaps of the Chinese and its dialects". In addition, they were "nomadic languages, " in contrast to the other two families (Aryan and Semitic), which he called State or political languages.[35]

1869 ఫ్రెంచ్ అకాడెమి పురస్కారం, 1874లో సివిల్ క్లాస్ అవార్డ్, 1875లో బవేరియన్ మాక్సిమిలన్ ఆర్డర్ ఫర్ సైన్స్ అండ్ ఆర్ట్ పురస్కారం అందుకొన్న ముల్లర్ 1896లో ప్రీవీ కౌన్సిల్ మెంబర్ అయి విశేష గౌరవం పొందాడు. 1855లో 32వ ఏట బ్రిటిష్ పౌరసత్వం లభించింది. జార్జియానా అడిలైడ్‌ను పెళ్లి చేసుకొని నలుగురు సంతానాన్ని పొంది ఆదర్శ దాంపత్య జీవితం గడిపాడు. 1898 నుంచి ముల్లర్ ఆరోగ్యం క్షీణించటం మొదలు పెట్టింది. 28-10-1900న ఆక్స్‌ఫర్డ్‌లో మహా విద్వాంసుడు మాక్స్ ముల్లర్ 78వ ఏట మరణించాడు. ఇండియాలోని గోదే సంస్థలను మాక్స్ ముల్లర్ భవనంగా మార్చారు. దాదాపు 25 ఉద్గ్రంథాలు రచించాడు. అందులో "ఇంట్ర డక్షన్ టు సైన్స్ ఆఫ్ రెలిజియన్, హిస్టరీ ఆఫ్ ఎన్షేంట్ సాంస్క్రిట్ లిటరేచర్, ఇండియా వాట్ కన్ ఇట్, టీచ్ అజ్, ఉపనిషడ్స్, బయాగ్రఫికల్ ఎస్సేస్, జర్మన్ క్లాసిక్స్ ఫ్రం ఫోర్త్ టు నైన్ టీంత్ సెంచరి, ది సైన్స్ ఆఫ్ థాట్, స్టడీస్ ఇన్ బుద్ధిజం, సిక్స్ సిస్టమ్స్ ఆఫ్ హిందూ ఫిలాసఫీ, మై ఆటోబయాగ్రఫీ మొదలైనవి ఉన్నాయి.

ఇంత చేసినా భారత దేశంలో ముల్లర్ భావాలపై కొంత వ్యతిరేకత ఉంది. వేదంలోని పైకి కనిపించే అర్థాలనే తీసుకొన్నాడు కాని లోతులకు వెళ్ళలేదన్నారు. క్రిష్టియన్ మతాన్ని ప్రోత్సహించటానికి హిందూ మతంపై బురద చల్లాడని దానికోసం అక్కడి చర్చి పెద్దలతో చేతులు కలిపాడని అభియోగం ఉంది. దీనికి మద్దతుగా ఈ క్రింది జాబు చూపిస్తారు. అలాగే భార్యకు రాసిన ఉత్తరాన్నీ ఉటంకిస్తారు.

TO HIS WIFE, OXFORD, December 9, 1867.

"......I feel convinced, though I shall not live to see it, that this edition of mine and the translation of the Veda will hereafter tell to a great extent on the fate of India, and on the growth of

millions of souls in that country. It is the root of their religion, and to show them what that root is, I feel sure, the only way of uprooting all that has sprung from it during the last 3,000 years."

ముల్లర్ ఆర్య సంస్కృతీ వికసనంపై దృష్టి పెట్టి, ఇండో యూరోపియన్ సంప్రదాయం (ఆర్య సంప్రదాయం)ను సెమెటిక్ మతానికి వ్యతిరేకంగా ప్రతిపాదించాడు. కొంతకాలానికి ఇవే రేసిస్ట్ పదాలుగా మారిపోవటం చూసి బాగా కలత చెందాడు. తన భావాలకు అవి చాలా దూరం అన్నాడు. ఆయన దృష్టిలో సామాన్య భారతీయ సామాన్య యూరోపియన్ ప్రాచీనత హిట్లర్ చెప్పిన రేసిస్ట్ భావానికి పూర్తి వ్యతిరేకం అన్నాడు. "an ethnologist who speaks of Aryan race, Aryan blood, Aryan eyes and hair, is as great a sinner as a linguist who speaks of a dolichocephalic dictionary or a brachycephalic grammar" and that "the blackest Hindus represent an earlier stage of Aryan speech and thought than the fairest Scandinavians". [32] అని తన దృక్పధాన్ని స్పష్టంగా తెలియజేశాడు. "He who knows one, knows none" అన్నదాన్ని ఎక్కువగా ముల్లర్ వాడేవాడు.

Like many of his contemporaries, Müller believed that genuine.

"The Science of Religion" he wrote, "may be the last of the sciences which man is destined to elaborate; but when it is elaborated, it will change the aspect of the world" (Chips, xix). This enthusiasm helped to stimulate the scholarship that made Müller' s own ideas obsolete అని ఎన్ సైక్లో పీడియా బ్రిటానిక మాక్స్ ముల్లర్‌ను ఎస్టిమేట్ చేసింది.



13) సంస్కృతం సాంఘిక వ్యవస్థ అన్న - విలియం డ్వి లైట్ విట్నీ (1827)


9-2-1827న అమెరికాలోని మాసాచూసేట్స్‌లో నార్త్ యాంప్ షైర్‌లో జన్మించిన విలియం డ్విలైట్ విట్నీ తండ్రి జోషియ డ్విలైట్ విట్నీ. తల్లి సారా విలియమ్స్. 15వ ఏట విలియమ్స్ కాలేజిలో చేరి 1845లో గ్రాడ్యుయేట్ అయ్యాడు.

చాలా ఏళ్ళు నార్త్ యాంప్టన్‌లోనే బాంక్‌లో పనిచేసి, పెద్దన్న జోషియా విట్నీకి లేక్ సుపీరియర్ ప్రాంత జియలాజికల్ సర్వేకు సహకరించాడు. ఈ సమయంలోనే ఖాళీగా ఉన్నప్పుడు సంస్కృతం చదివాడు. 1850లో జర్మనీ వెళ్లి మూడేళ్ళు సంస్కృతం అధ్యయనం చేశాడు. చలికాలాలలో బెర్లిన్‌లో ఆల్బర్ట్ వేబెర్, ఫ్రాంజ్ బాప్‌ల వద్దా వేసవులలో టూబెంగిన్లో రుడాల్ఫ్ వాన్ రోత్ వద్ద సంస్కృతంలో మెళకువలు నేర్చాడు. ఈ క్షేత్రంలో గొప్ప విజ్ఞానిగా గుర్తింపు పొందాడు.

1854లో ఏల్‌లో సంస్కృత ప్రొఫెసర్ అయి, 1869 కంపారటివ్ ఫైలాలజికి ప్రొఫెసర్ కూడా అయ్యాడు. షెఫీల్డ్ సైంటిఫిక్ స్కూల్‌లో ఆధునిక భాషలు బోధించి, అమెరికన్ ఓరియెంటల్ సొసైటీకి 1857 నుండి సెక్రేటరిగా చేసి, 1884లో ప్రెసిడెంట్ అయ్యాడు. 1856లో ఎలిజబెత్ వూస్టర్ బాల్విన్‌ను పెళ్లి చేసుకొని 6 గురు సంతానాన్ని పొందాడు. అమెరికన్ అకాడెమి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కు ఫెలో గౌరవాన్ని, అమెరికన్ యాంటి క్వేరియన్ సొసైటీ సభ్యత్వ గౌరావాన్ని పొందాడు. విట్నీ అవేన్యులో 7-6-1894న 67వ ఏట మరణించాడు.

విట్నీ 1864లో అమెరికన్ వెబ్ స్టర్ నిఘంటువులో నిర్వచనాలను మార్పు చేసి రాశాడు. 1869లో అమెరికన్ ఫైలలాజికల్ అసోసియేషన్‌కు సంస్థాపక అధ్యక్షుడైనాడు. వేద ఛందస్సులను అనువదించాడు. వేదాలు భాషా శాస్త్రంలపై చాలా వ్యాసాలూ రాశాడు. ఇవన్నీ "ఓరియెంటల్ అండ్ లింగ్విస్టిక్ స్టడీస్" సిరీస్‌లో 1872-74లో ప్రచురితాలు. ఇంగ్లీష్ ఫ్రెంచ్ జర్మన్ సంస్కృతాలకు వ్యాకరణ గ్రంథాలు రచించాడు. 1879లో అష్టాధ్యాయిపై రాసిన వ్యాఖ్యానం "సాంస్క్రిట్ గ్రామర్" చాలా పేరు పొందింది. పాణిని రాసిన అష్టాధ్యాయి "ఉన్నతమైన కళాత్మకమైన 4 వేల ఆల్జీబ్రాలాంటి సూత్రాలతో రాయ బడింది" అని సంక్షిప్తతతో సందిగ్ధానికి తావు లేకుండా ఉందని ప్రశంసించాడు విట్నీ. ఐరోపా భాషా శాస్త్రవేత్తలపై విట్నీ ప్రభావం అత్యదికమని In his Course in General Linguistics in the chapter on the 'Immutability and Mutability of the Sign', Ferdinand de Saussure credits Whitney with insisting on the arbitrary nature of the linguistic sign పై విధంగా సాసురే విట్ని ప్రతిభకు నీరాజనం పట్టాడు. జీవిత చరమాంకంలో గుండె జబ్బుతో బాధ పడుతున్నా "సెంచరి డిక్షనరీ" మొదటి భాగానికి ఎడిటర్ ఇన్ చీఫ్‌గా పని చేశాడు. ఇది 1889-91 కాలంలో ఇది విడుదలయింది. Although little in modern American linguistics can be traced or attributed uniquely to Whitney' s work, his writings on general linguistics have continued to be regularly praised for their "sanity" a term reflecting his clarity of style,

the care he took to provide examples drawn from actual language usage in support of thoughtful, empirically based statements, and his avoidance of the "metaphysical" mysticism of some of his contemporaries. The writing table at which he stood to prepare so many of his 360 books and articles was eventually obtained by the Linguistic Society of America, founded in 1924, and is passed on to each successive editor of that society' s journal, Language, as an honor of the office.



14) లలిత విస్తార సూత్రం అనువదించిన జర్మన్ ఫైలాలజిస్ట్ - సాల్మన్ లెఫ్ మాన్ (1831)

జర్మనీలో వెస్ట్ ఫేలియాలో 25-12-1831న జన్మించిన సాల్మన్ లెఫ్ మాన్ జూయిష్ ఫైలాలజిస్ట్. స్వంత ఊరిలో జ్యూయిష్ స్కూల్‌లో చదివి, బెర్లిన్‌లోని హీడెల్ బెర్గ్ యూనివర్సిటీలో, పారిస్‌లలో చదివి బెర్లిన్ యూనివర్సిటి నుండి 1864లో పి హెచ్.డి పొందాడు. 1866లో హీల్డ్ బెర్గ్‌కు ప్రైవేట్ డోసేంట్ ఆఫ్ సాంస్క్రిట్ అయ్యాడు. 1870లో అసోసియేట్ ప్రొఫెసర్ అయి, 1901లో ఆనరరి ప్రొఫెసర్ అయ్యాడు. 1803లో గౌతమబుద్ధ జీవిత చరిత్ర అయిన లలిత విస్తారాన్ని అనువాదం చేసి తన సంపాదకత్వంలో ముద్రించాడు. ఫ్రాంజ్ బాప్ పైన పుస్తకం రాశాడు. 1898లో హిస్టరీ ఆఫ్ ఎన్సేంట్ ఇండియా రచించాడు. జర్మన్ భాష ఒకే రకమైన ఉచ్చారణతో ఉండాలన్న ఉద్యమానికి నాయకత్వం వహించాడు. యూనివర్సిటిలో ఉద్యోగం చేస్తూనే స్వగ్రామం వెస్ట్ ఫెలియాలో అనేక చిన్న చిన్న వర్గాలవారికి ప్రైవేట్ ట్యూటర్‌గా, స్కూల్ మాస్టర్‌గా పనిచేసి ఆ భాషాభివృద్ధికి గొప్ప కృషి చేశాడు. పేద ప్రజల సహాయార్ధం జేడేకా వేరీన్ సొసైటీ ఏర్పరచి అధ్యక్షుడయ్యాడు. 14-1-1912న హీల్డేన్ బెర్గ్‌లో లెఫ్ మాన్ 81వ ఏట చనిపోయాడు.


15) కాదంబరిని అనువదించిన - సి. ఎం. రిడ్డింగ్ (1832)

కరోలిన్ మేరీ రిడ్డింగ్ 30-8-1832న వెస్ట్ మిడ్లాండ్స్‌లోని మెరిడన్‌లో జన్మించి సంస్కృత, పాళీ భాషలలో విద్వాంసురాలై భట్టబాణుని కాదంబరిని ఇంగ్లీష్‌లోకి



అనువదించింది. తండ్రి విలియం రిడ్డింగ్ మెరిడన్‌కు వికార్, క్రికెట్ ఆటగాడు. తల్లి కెరొలిన్ సేలిన కాల్డే కాట్ జార్జి రిడ్డింగ్‌కు సమీప బంధువు. రిడ్డింగ్ సంస్కృతం నేర్చిన మొట్టమొదటి మహిళా స్కాలర్. ఇ. బి. కొవేల్ శిష్యురాలు. ఆయన 1903 చనిపోయాక ఆయన వద్ద ఉన్న 260 గ్రంథాలు ఆమె అధీనంలోకి వచ్చాయి. ఈ పుస్తకాలను కేటలాగింగ్ చేసింది. కేంబ్రిడ్జి యూనివర్సిటి లైబ్రరీకి మొదటి మహిళా అధికారి. ఎన్నో వేల గ్రంథాల పట్టిక తయారు చేసిన ఘనత ఆమెది.


1923లో కేంబ్రిడ్జి యూనివర్సిటి స్త్రీలకూ మొదటిసారిగా డిగ్రీని ప్రదానం చేసినప్పుడు ఆమె ఎం.ఏ డిగ్రీ పొందింది. సంస్కృత, పాళీ భాషలలో ప్రావీణ్యాన్ని సంపాదించటమే కాక బెంగాలి హిందీలనూ నేర్చింది. టిబెట్ భాష నేర్చి అ భాషా గ్రంథాలపై జర్నల్ ఆఫ్ ఏషియాటిక్ స్టడీస్‌లో విమర్శలు రాసింది. షార్లెట్ మేరీ యాంగ్‌పై ఆమెకు వల్లమాలిన అభిమానం. యాంగ్ రాసిన గ్రంథాలను గిరర్టన్ కాలేజికి ప్రదానం చేసింది. రిడ్డింగ్ 9-11-1941న మరణించింది. ఆమె గౌరవార్థం "రిడ్డింగ్ రీడింగ్ ప్రైజ్"ను ఏర్పాటు చేశారు.



16) ఇండియన్ సివిల్ సర్వీస్ వారికి శిక్షణ ఇచ్చిన సంస్కృత ప్రొఫెసర్ - జార్జినికాల్ (1832)

జార్జి ఫ్రెడరిక్ నికాల్ 1832లో పుట్టి 28-7-1913న మరణించిన బ్రిటిష్ ఆకాడేమిక్... ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో 45వ ఏట ఆరబిక్ భాషలో లార్డ్ ఆల్మోనర్స్ ప్రొఫెసర్ అయ్యాడు. యూనివర్సిటియే ఎం ఏ డిగ్రీ ఇచ్చి 1879లో లండన్ కింగ్స్ కాలేజిలో సంస్కృత, పర్షియన్ భాషల ప్రొఫెసర్‌ను చేసింది. 1880 నుంచి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో ఓరియెంటల్ భాషల లెక్చరర్ అయ్యాడు. 1888లో బలియల్ కాలేజి ఫెలో అయి, అనారోగ్యం వలన 24-6-1909న రిజైన్ చేశాడు. బెంగాల్, అస్సామీ సమారిటన్ భాషలకు వ్యాకరణ విషయాలు రాశాడు. రిటైర్‌మెంట్ తర్వాత ఫీలిక్స్ టోలో నివసించాడు. The Times, he was described as "a celebrated scholar and teacher of the Indian lan-

guages, classical and vernacular, and the author of several educational works", who had worked for many years to help teach probationers members of the Indian Civil Service studying at Oxford.[5]



17) ప్రాకృత నిఘంటువును అనువదించిన - జోహాన్ గార్గ్ బూలర్ (1837)

జోహాన్ గార్గ్ బూలర్ 19-7-1837న రెవరెండ్ జోహాన్ జి.బూలర్‌కు హానోవర్‌లోని బోర్శ్వల్‌లో జన్మించాడు. హానోవర్ గ్రామర్ స్కూల్‌లో చదివి, గ్రీక్, లాటిన్‌లలో మహా పండితుడయ్యాడు. గోటేన్జన్ యూనివర్సిటిలో చేరి థియాలజి, ఫిలాసఫీ, క్లాసికల్ ఫైలాలజి, సంస్కృతం జెంద్,పెర్షియన్, అరెబిక్, ఆర్మీనియన్ భాషలు అధ్యయనం చేశాడు. 1858 లో తూర్పు భాష లలోను, ఆర్కియాలజీలోను డాక్టరేట్ పొందాడు. గ్రీక్ భాషలోని "టేస్" అనే ప్రత్యయంపై దిసీస్ రాసి ప్రచురించాడు. అదే ఏడాది సంస్కృత వ్రాత ప్రతుల పరిశీలన కోసం పారిస్ వెళ్ళాడు. తర్వాత లండన్ వెళ్లి 1862 వరకు ఉన్నాడు. ఈ కాలం అంతా ఇండియన్ ఆఫీస్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బోడ్లియన్ లైబ్రరి వేద వ్రాతప్రతుల అధ్యయనంలోనే గడిపాడు. మొదట్లో ప్రైవేట్ టీచర్‌గా పనిచేసి తర్వాత విండ్సర్ కాజిల్‌లోని క్వీన్స్ లైబ్రరికి అసిస్టంట్‌గా ఉన్నాడు.

1862లో గోటేన్జన్ లైబ్రరీకి అసిస్టంట్‌గా వెళ్లి, మాక్స్ ముల్లర్ ద్వారా ఆహ్వానం అందుకొని బనారస్ సాంస్క్రిట్ కాలేజిలో చేరటానికి వెళ్ళాడు. ఈలోగా ప్రొఫేసర్ మూలర్ ద్వారా బాంబే ఎలి ఫెంటైన్ కాలేజిలో ప్రాచ్యభాషల ప్రొఫెసర్‌గా ఆహ్వానమూ అందుకొని వెంటనే బొంబాయి వెళ్లి 1863 ఫిబ్రవరి 10న చేరాడు. అప్పుడు అక్కడ ప్రముఖ న్యాయశాస్త్ర విద్యావేత్త కాశీనాధ్ త్రయంబక్ తెలంగ్ విద్యార్థిగా ఉన్నాడు. మరుసటి ఏడాది బూలర్ ఫెలో ఆఫ్ బాంబే యూనివర్సిటి అయ్యాడు. రాయల్ ఏషియాటిక్ సొసైటీలో సభ్యుడయ్యాడు. 1880 వరకు ఇక్కడే పని చేశాడు. ఇక్కడున్న కాలంలో బెర్లిన్ కేంబ్రిడ్జ్ ఆక్స్‌ఫర్డ్ యూని వర్సిటీలకు అరుదైన విలువైన పుస్తకాలను సేకరించి పంపాడు.

1878లో అతి ప్రాచీనమైన ప్రాకృత వ్యాకరణం "పైయాలచ్చి" నిఘంటువును అనువదించాడు. వివరణ కూడా రాశాడు. ఆపస్తంభ ధర్మ సూత్రాల అనువాదానికీ


సహాయం చేశాడు. 8-4-1898న లేక్ కాన్స్టాన్స్‌లో మునిగి చనిపోయాడు. బూలర్ ఇతర రచనలు- ది రూట్స్ ఆఫ్ దాతుపాఠ ఆన్ ది ఆరిజిన్ ఆఫ్ ఖరోస్తి, డైజెస్ట్ ఆఫ్ హిందూ లా కేసెస్, పంచతంత్ర, కేటగిరి ఆఫ్ సాన్స్క్రిట్ మాన్యు స్క్రిప్ట్స్, దశ కుమార చరిత్ర, విక్రమార్క చరిత్ర, ఇన్స్క్రిప్షన్స్ ఫ్రం ది కేవ్స్ ఇన్ బాంబే ప్రెసిడెన్సి, ది లాస్ ఆఫ్ మను, మొదలైన సుమారు 20 రచనలు.



18) ఆంగ్లో ఇండియన్ పద నిఘంటు నిర్మాత – ఆర్థర్ కోక్ బర్నేల్ (1840)

11-7-1840 న జన్మించి, 12-10-1882న మరణించిన ఆర్థర్ కోక్ బర్నేల్ సంస్కృతంలో ప్రముఖ ఇంగ్లీష్ స్కాలర్. ఆయన సంగ్రహించిన ఆంగ్లో ఇండియన్ పదాల నిఘంటువు "హాబ్సన్- జాబ్సన్" గొప్ప పేరు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో గ్లూసేస్టర్ షైర్‌లోని సెయింట్ బ్రియావేల్స్‌లో జన్మించాడు. లండన్‌లోని కింగ్స్ కాలేజిలో చదువుతుండగా కోపెంహాంకు చెందిన ప్రొఫెసర్ విగ్గో ఫాస్బోల్‌ను కలుసుకొని ఆయన ప్రభావంతో భారతీయ భాషలను అధ్యయనం చేశాడు. తండ్రి బ్రిటిష్ ఈస్టిండియా కంపెని ఉద్యోగి అవటం వలన 1860లో ఇండియన్ సివిల్ సర్విస్ ఉద్యోగిగా మద్రాస్ వచ్చాడు. మద్రాస్‌లో సంస్కృత వ్రాత ప్రతులను కాపీ చేశాడు. 1870లో తాను సేకరించిన 350 వ్రాతప్రతులను ఇండియా ఆఫీస్ లైబ్రరీకి అందజేశాడు.

మద్రాస్ వాతావరణం పడకపోవటం వలన అధిక శ్రమ వలనా తరచూ అనారోగ్యం పాలయ్యేవాడు. ఇంగ్లాండ్‌లోని హాంప్ షైర్‌లోని వెస్ట్ స్టాషన్‌లో 12-10-1882న చనిపోయాడు. బర్నేల్ 1874లో "హాండ్ బుక్ ఆఫ్ సౌత్ ఇండియన్ పాలోలోగ్రఫీ" ప్రచురించాడు. దీనినే మాక్స్ ముల్లర్ "ప్రతి భారతీయ సాహిత్య విద్యార్థి చేతిలో ఉండదగిన పుస్తకం" అని ప్రశంసించాడు. 1880లో మద్రాస్ ప్రభుత్వానికి తన కృషి సర్వస్వం అయిన "ది క్లాసిఫైడ్ ఇండెక్స్ టు ది సాంస్క్రిట్ మాన్యు స్క్రిప్ట్స్ ఇన్ ది పాలస్ ఆఫ్ టాంజోర్" సమర్పించాడు. భారతీయ శిక్షాస్మృతికి చెందిన అనేక సంస్కృత గ్రంథాలను అనువాదం చేశాడు. భారతీయ భాషలపైనేకాక బర్నేల్‌కు టిబెటన్, అరబిక్, కావి, జావనీస్, కాప్టిక్ భాషలలో కూడా పాండిత్యం ఉంది. సర్ హెన్రి యూల్‌తో కలిసి ఆంగ్లో-ఇండియన్ పదాలు, పద సమూహాలకు చెందిన నిఘంటువును కూర్చి దానికి "హాబ్సన్-జాబ్సన్" అని పేరు పెట్టాడు.



19) ప్రాకృత కర్పూర మంజరి నాటకాన్ని అనువదించిన అమెరికా సంస్కృతాచార్యుడు - చార్లెస్ రాక్ వెల్ లాన్మన్ 1850

చార్లెస్ లాక్ వెల్ లాన్మన్ అమెరికాలో నార్త్ కనెక్టి కట్‌లో తొమ్మిది మంది సంతానంలో ఎనిమిదవ వాడుగా 8-7-1850న జన్మించాడు. మూడో ఏటనే తల్లి చనిపోతే ఆంట్ అబిగెల్ పోషణ బాధ్యత తీసుకొన్నది. ఆమె గొప్ప ఆర్టిస్ట్. అమెరికన్ రివల్యూషనరి ఆర్టిస్ట్ జాన్ ట్రంబుల్‌కు చెందిన ఆస్తితోపాటు, ఆయన చిత్రించిన విలువైన పెయింటింగ్‌లు స్కెచ్‌లు ఆమెకు సంక్ర మించాయి. పదేళ్ళ వయసులో చార్లెస్ అమెరికన్ ఓరిఎంటల్ సోసైటీ వారి జర్నల్ ఒకటి చదివాడు. అందులో భారతీయ ఖగోళ శాస్త్రానికి చెందిన విలువైన వ్యాసం చదివి సంస్కృతంపై విపరీతమైన ఆసక్తి పెంచుకొన్నాడు.

1871లో ఏల్ కాలేజి నుండి గ్రాడ్యుయేట్ స్టూడెంట్‌గా గ్రీక్‌ను జేమ్స్ హాడ్లి వద్ద, సంస్కృతాన్ని డబ్ల్యు.డి.విట్ని వద్ద అభ్యసించి 1875లో డాక్టరేట్ పట్టా పొందాడు. జర్మనీలో వెబర్ రోత్‌ల వద్ద సంస్కృతాన్ని మెరుగు పరచుకొని, జార్జి కర్టియస్, ఆగస్ట్ లస్కియన్‌ల దగ్గర ఫైలాలజి 1873-76 మధ్య నేర్చాడు. ప్లిమత్ కాలనీకి చివరి గవర్నర్ అయిన ధామస్ హింక్లి వారసురాలు మేరి బిల్లింగ్స్ హింక్లిని పెళ్లి చేసుకొన్నాడు. కొత్త భార్యతో ఇండియాకు హనీమూన్‌కు వచ్చి ఇండియా అంతా పర్యటించి 500 విలువైన సంస్కృత ప్రాకృత గ్రంథాలు వ్రాతప్రతులు కొని హార్వర్డ్ యూనివర్సిటికి అందజేశాడు. అవి ఫిట్జ రాల్డ్ హాల్‌లో భద్రపరచారు. వీటిని తన సంపాదకత్వంలో ప్రొఫెసర్ లాన్మన్ హార్వర్డ్ ఓరిఎంటల్ సిరీస్‌గా ముద్రించాడు. 1890లో ఇండియా నుంచి తిరిగి వెళ్ళాక కేంబ్రిడ్జిలోని 9 ఫర్రార్ స్ట్రీట్ లో స్వంత గృహాన్ని నిర్మించుకొన్నాడు.

1876లో జాన్ హాప్కిన్ యూనివర్సిటి ప్రారంభమైనపుడు వారి ఆహ్వానంతో 1876 నుంచి నాలుగేళ్ళు సంస్కృత ప్రొఫెసర్‌గా పని చేశాడు. 1880లో హార్వర్డ్ యూనివర్సిటికి వెళ్లి ఇండో-ఇరానియన్ భాషలకు మొట్టమొదటి ప్రెసిడెంట్ అయ్యాడు. అదే 1902లో ఫైలాలజి డిపార్ట్‌మెంట్ అయింది. తర్వాత సంస్కృత, ఇండియన్ స్టడీస్ డిపార్ట్‌మెంట్‌గా 1951లో మారింది. 1911 -1912 మధ్య ప్రఖ్యాత కవి టి ఎస్ ఇలియట్ ఇక్కడే విద్యార్ధిగా చదివి ఫిలాసఫీలో డాక్టరేట్ పొందాడు.


1879-1884 మధ్య అయిదేళ్ళు లాన్మన్ ట్రాన్సాక్షన్స్‌కు సెక్రెటరి, ఎడిటర్‌గా, 1890-91లో అమెరికన్ ఫైలలాజికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా చేశాడు. 1884

నుండి పదేళ్ళు 1894 వరకు అమెరికన్ ఓరిఎంటల్ సొసైటీకి కరస్పాండెంట్ సెక్రటరిగా ఉన్నాడు. 1897 నుంచి 1907 వరకు పదేళ్ళు వైస్ ప్రెసిడెంట్‌గా, 1907 నుండి-1908 వరకు ప్రెసిడెంట్‌గా పనిచేశాడు.

బెంగాల్, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ ఏసియాటిక్ సొసైటీలకు గౌరవ ఫెలో అయ్యాడు. గాటిన్జన్ సొసైటీ ఆఫ్ సైన్సెస్, రష్యన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రాన్స్‌లకు కరస్పాండింగ్ మెంబర్ పదవీ గౌరవం పొందాడు. అమెరికన్ అకాడెమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌కు ఫెలోను చేసి అమెరికా ప్రభుత్వం గౌరవించింది. 1902లో ఏల్ నుండి ఎల్ ఎల్ డి, అబెర్డీన్ యూనివర్సిటి 400 వార్షికోత్సవ సందర్భంగా లాన్మన్‌కు ఎల్ ఎల్ డినిచ్చి సన్మానించారు.

హార్వర్డ్ ఓరిఎంటల్ సిరీస్‌లో లాన్మన్ రాజ శేఖరుని "కర్పూర మంజరి" అనే ప్రాకృత నాటకాన్ని ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేసి 1900 లో ప్రచురించాడు. విట్నీ ఆంగ్లీకరించిన అధర్వ వేద సంహితలోని లోపాలను పరిశీలించి పునర్మూల్యాంకనం చేసి తన సంపాదకత్వంలో రెండుభాగాలుగా 2005లో ప్రచురించాడు. సాంస్క్రిట్ రీడర్ విత్ వకాబ్యులరి అండ్ నోట్స్ రాసి ప్రచురించాడు. ఇదే ఇప్పటికీ నాణ్యమైన ఆదర్శమైన ఉపోద్ఘాత గ్రంతంగా మన్ననలు పొందుతోంది.

1926లో హార్వర్డ్‌లో లాన్మన్ రిటైరై, గౌరవ స్థానంలో (ఎమెరిటస్)లో ఉన్నాడు. అమెరికాలో ఉన్న ప్రస్తుత సంస్కృత విద్వాంసులు, సహకారులు లాన్మన్ శిష్య బృందంలోని వారే. 88వ ఏడు వచ్చేదాకా లాన్మన్ చార్లెస్ నదిలో రోజూ పడవపై తిరిగేవాడు. అందుకే ఆయనను "చార్లెస్ రివర్ లాన్మన్" అని సరదాగా పిలుస్తారు. చార్లెస్ నదిపై 12 వేల మైళ్ళు ప్రయాణించిన ఘనత చార్లెస్ లాన్మన్‌ది. 20- 2-1941న సంస్కృత సాహిత్య సాగారాన్నీ, చార్లెస్ నదిని ఈది రికార్డ్ సృష్టించిన చార్లెస్ రాక్ వెల్ లాన్మన్ 90వ ఏట పరమ పదించాడు.




20) ఒత్తి పలకని పదాలకు సిద్ధాంతం కనిపెట్టిన - స్విస్ లింగ్విస్ట్ - జాకబ్ వాకర్నగెల్ (1853)

11-12-1853న జన్మించి 22-5-1938న చనిపోయిన స్విస్ లింగ్విస్ట్ సంస్కృత విద్వాంసుడు జాకబ్ వాకర్నగల్. క్లాసికల్ మరియు జెర్మానిక్ ఫైలాలజి, హిస్టరీలను గాటింజెన్, లీప్ లిజ్‌లలో చదివి, 1879

నుంచి బెసేల్ యూనివర్సిటి లో గ్రీక్ ప్రొఫెసర్‌గా ఫ్రెడరిక్ నీషేకు వారసుడయ్యాడు. 1902లో గాటింజెన్ యూనివర్సిటి పిలుపునందుకొని మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా 1905లో తిరిగి బెసేల్ చేరాడు. 1936లో రిటైర్ అయి, 22-5-1938న 85వ ఏట బెసేల్‌లో మరణించాడు.

జాకబ్ ముఖ్య సాహితీ సేవ "సంస్కృతానికి" సమగ్ర వ్యాకరణం తయారు చేయటం. ఆధునిక భాషా శాస్త్రవేత్తలలో ఆయన "వాకర్నగల్ లా" సృష్టికర్తగా గుర్తింపు పొందాడు. ఇండో - యూరోపియన్ క్లాజేస్‌లలో (ఉప వాక్యాలు) ఒత్తి పలకని పదాల స్థానంపై పరిశోధించి ఈ సూత్రాన్ని కనిపెట్టాడు. ఆయన మరణానంతరం 1889లో ఆయన గౌరవార్థం ఆయన పేరు మీద "వాకర్నగల్స్ లా ఇన్ కాంపోజిషన్"ను గ్రీకు భాషలోని సమ్మేళన (కాంపౌండ్) పదాలలో మొదటి ఇంగ్రీడిఎంట్ అచ్చుగా అంతమయి, రెండవ ఇంగ్రీడిఎంట్ అచ్చుగా మొదలై ఈ రెండూ కూడా పైస్థాయిలో లేనప్పుడు మొదటి అచ్చు ఏ మార్పునూ పొందక రెండవ అచ్చు మొదటిదాని స్థానంలో దీర్ఘంగా పలకబడటం ఇందులోని విషయం. ఆయన రాసిన "సింటాక్స్ లెక్చర్స్"కు మంచి పేరుంది.



21) సంస్కృత వ్యాకరణ రచయిత ఆర్థర్ ఆంటోని మాక్డోనాల్డ్ (1854)

11-5-1854న జన్మించి 28-12-1930న మరణించిన ఆర్థర్ ఆంటోని మాక్ డోనాల్డ్ ఇండియాలోని ముజఫర్ పూర్‌లో ఇండియన్ ఆర్మీకి చెందిన చార్లెస్ అలెక్సాండర్ మాక్ డోనాల్డ్ కుమారుడు. గాట్టిన్జెన్ యూనివర్సిటిలో చదివి, కార్పస్ క్రిస్టి కాలేజ్ - ఆక్స్‌ఫర్డ్ నుంచి 1876లో మెట్రిక్ పాసై జర్మన్, చైనీస్ సంస్కృతంలో బోడేన్ స్కాలర్‌షిప్ పొంది క్లాసికల్ ఆనర్స్‌లో 1880లో గ్రాడ్యుయేట్ అయి, ఆక్స్‌ఫర్డ్‌లో "టైరియాల్ టీచర్ ఆఫ్ జర్మన్"గా ఉద్యోగం పొంది, 83లో లీప్జిగ్ యూనివర్సిటి నుంచి పి. హెచ్.డి అందుకొని, 88లో ఆక్స్ఫర్డ్‌లో సంస్కృతంలో డిప్యూటీ ప్రొఫెసర్‌గా చేరి 89లో బోడేన్ ప్రొఫెసర్ అయి, బాలియాల్ కాలేజ్ ఆక్స్‌ఫర్డ్‌కు ఫెలోషిప్ పొందాడు. అనేక సంస్కృత గ్రంథాలను ఎడిట్ చేశాడు. సంస్కృత వ్యాకరణం రాశాడు. సంస్కృత నిఘంటువును కూర్చాడు. వేదిక్ గ్రామర్, వేదిక్ రీడర్ వేదిక్ మైదాలజిలతోబాటు సంస్కృత చరిత్ర రాశాడు. ఇవికాక, అనేక ఋగ్వేదంలోని దేవీ దేవతలపై "బృహద్దేవత"

పుస్తకం రాశాడు.



22) ఇండియా ఆఫీస్ లైబ్రేరియన్ - ఫ్రెడరిక్ విలియం థామస్ (1867)

1867లో జన్మించి 1956లో మరణించిన ఫ్రెడరిక్ విలియం థామస్ 21-3-1867న టాం వర్త్ స్టాఫర్డ్ షైర్లో జన్మించాడు. బర్మింగ్ హాం కింగ్ ఎడ్వర్డ్ స్కూల్‌లో చదివి, కేంబ్రిడ్జి ట్రినిటి కాలేజిలో 1885లో చేరి, క్లాసిక్స్‌లోను, ఇండియన్ లాంగ్వేజెస్‌లోను ఫస్ట్ క్లాస్ డిగ్రీ పొందాడు. రెండిటిలోనూ బ్రౌన్ మెడల్ సాధించాడు. కేంబ్రిడ్జి లో ఎడ్వార్డ్ బిల్స్ కోవెల్ వద్ద సంస్కృతం అభ్యసించాడు.

1898 నుండి 1927 వరకు ఇండియా ఆఫీస్ లైబ్రరీలో లైబ్రేరియన్‌గా ఉన్నాడు. అదే సమయంలో లండన్ యూనివర్సిటి కాలేజిలో కంపారటివ్ ఫైలాలజి లెక్చరర్‌గా 1908 నుంచి 1935 వరకు పని చేశాడు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి బోడేన్ సాంస్క్రిట్ ప్రొఫెసర్‌గా 1927 నుంచి 37 వరకు పనిచేస్తూ బాలియాల్ కాలేజి ఫెలో అయ్యాడు. ఆక్స్‌ఫర్డ్‌లో ఆయ శిష్యులైన వారిలో ప్రముఖుడు హోరాల్డ్ వాల్టర్ బైలీ ఉన్నాడు. 1927లో ఫెలో ఆఫ్ బ్రిటిష్ అకాడెమి గౌరవం పొందాడు. 6-5-1956న 88వ ఏట మరణించాడు.

జాక్వెస్ బకాట్ టో కలిసి "ఓల్డ్ టిబెటన్ హిస్టారికల్ టెక్స్ట్" సేకరించి ప్రచురించాడు. మధ్య ఆసియా నుండి టిబెటన్ వ్రాతప్రతులను సేకరించి ఇండియా ఆఫీస్ లైబ్రరీలో భద్రపరచాడు. బాణుని హర్ష చరిత్ర, సైనో టిబెటన్ సరిహద్దు ప్రాంతంపు "నాం" భాషపై పరిశోధన చేసి రాశాడు. ఎన్షెంట్ ఫోక్ లిటరేచర్ ఆఫ్ ఈస్ట్రన్ టిబెట్ పుస్తకం రాశాడు.



23) హితోపదేశంపై పరిశోధించిన - జోహాన్నెస్ హెర్టేల్ (1872)

13-3-1872న జన్మించి 27-10-1955న మరణించిన జోహాన్నెస్ హెర్టేల్ జర్మన్ ఇండాలజిస్ట్. ఇండాలజీపై విశృంఖలంగా వ్యాసాలూ రాశాడు. అతని అభిమాన విషయాలు భారతీయ సాహిత్యమూ అందులో ముఖ్యంగా

వేదాలు. పంచతంత్ర చరిత్రపై శాస్త్రీయ పరిశోధన చేశాడు. 1897లో హితోపదేశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసం రాసి లీప్జిగ్ యూనివర్సిటి నుండి పి.హెచ్ డి. పొందాడు. 1919 నుండి 1937 వరకు 18 ఏళ్ళు లీప్జిగ్ యూనివర్సిటిలో ప్రొఫెసర్ అండ్ చైర్ ఆఫ్ ఇండియన్ స్టడీస్‌గా ఉన్నాడు. అక్కడ ఆసియా, ఇండో యూరోపియన్ భాషలు, సంస్కృతం వేదం, జెంద్ అవెస్తాలను బోధించాడు. ఈ భాషలలోని ఎన్నో గ్రంథాలను జర్మన్ భాషలోకి అనువాదం చేశాడు. వేదం పైనా అవెస్తాపైనా రాసిన "ఇండో ఇరానియన్ సోర్సెస్ అండ్ రిసెర్చ్" పేరిట ధారావాహికంగా ప్రచురింపబడినాయి. వీటిని ఆయనే ఎడిట్ చేశాడు కూడా.

1933లో హీర్టేల్ జర్మన్ సోషలిస్ట్ పార్టీకి, హిట్లర్‌కు విధేయుడిగా ఉంటానని శపథం చేశాడు. సాక్సోనియాన్ అకాడెమి ఆఫ్ సైన్సెస్, రాయల్ ఏషియాటిక్ సొసైటీ లండన్‌కు సభ్యుడుగా ఉన్నాడు. ఆయన జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు లీప్జిగ్ యూని వర్సిటి లైబ్రరీలో భద్రపరిచారు. అతని రచనలు– ది సదరన్ పంచతంత్ర, పంచాఖ్యాన కథలు, పూర్ణ భద్రాస్ పంచతంత్ర.



24) పంచతంత్రను ఆంగ్లీకరించిన - ఆర్ధర్ రైడర్ (1877)

అమెరికాలో బెర్కిలీలో ఉన్న కాలిఫోర్నియా యూనివర్సిటి సంస్కృత ప్రొఫెసర్ ఆర్ధర్ డబ్ల్యు రైడర్ 8-3-1877న అమెరికాలోని ఒబిరెన్‌లో జన్మించాడు. మిచిగన్‌లోని ఆన్ ఆర్బర్, మాసా చూసేట్స్‌లో యాండోవర్‌లో ఉన్న ఫిలిప్స్ అకాడెమిలో చదివి, 1894లో డిగ్రీ పొంది, హార్వర్డ్ యూనివర్సిటిలో చేరి ఏ బి డిగ్రీ అందుకొని, అక్కడే లాటిన్, లిటరేచర్ ఒక ఏడాది బోధించి, డిగ్రీ కోసం జర్మని వెళ్ళాడు. బెర్లిన్, లీప్జిగ్ యూనివర్సిటీలలో చదివి, 1901లో ఋగ్వేదంలోని "రుభువు"లపై పరిశోధన చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అయ్యాడు. హార్వర్డ్ యూనివర్సిటిలో సాంస్క్రిట్ ఇన్ స్ట్రక్టర్‌గా 1902 నుంచి నాలుగేళ్ళు పని చేసి, తర్వాత బెర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటిలో లింగ్విస్టిక్స్ బోధించటానికి వెళ్ళాడు. 1908లో సంస్కృతంలో అసిస్టంట్ ప్రొఫెసర్ పదోన్నతి పొంది, 1919లో అసోసియేట్ ప్రొఫెసర్, 1925లో ప్రొఫెసర్ అయి చనిపోయే దాకా అక్కడే పని చేశాడు.


తన ఆధ్వర్యంలో రైడర్ చైర్మన్‌గా ఏకైక మెంబర్‌గా సంస్కృతం కోసం ఒక ప్రత్యేక డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేశాడు. తర్వాత అది క్లాసిక్స్ డిపార్ట్‌మెంట్‌లో కలిసి

పోయింది. 1920లో మతం, మత అధ్యయనం కోర్సులను ప్రవేశ పెట్టాడు. హెర్బర్ట్ ఫ్రాన్సిస్ ఇవాన్స్, వాల్టర్ గుడ్ నౌ ఎవరెట్, మారిస్ జాస్స్ స్ట్రో, వాల్టర్ బి పిట్కిన్ లతో తానూ కలిసి ఫాకల్టి ఏర్పాటు చేశాడు . అమెరికన్ ఓరిఎంటల్ సొసైటీకి, అమెరికన్ ఫైలాలజి అసోసియేషన్‌కు, ఫి బీటా కప్పా సొసైటీ సభ్యుడై, 1912లో దాని వార్షిక సమావేశానికి కవిత రాశాడు. ఫసిఫిక్ తీరంలో చెస్ ప్రముఖులిద్దరిలో రైడర్ ఒకడు.

హార్వర్డ్‌లో ఉండగానే 1905లో రైడర్ శూద్రక మహా కవి రచించిన "మృచ్ఛ కటిక" నాటకాన్ని "ది లిటిల్ క్లే కార్ట్"గా ఆంగ్లంలోకి అనువదించాడు. దీన్ని హార్వర్డ్ ఓరిఎంటల్ సిరీస్‌లో 9వదిగా ముద్రించారు. కాళిదాస మహాకవి అభిజ్ఞాన శాకుంతలం మేఘ దూతం, భగవద్గీతలను కూడా అనువదించాడు. భర్తృహరి మొదలైన కవుల రచనలనూ ఆంగ్లీకరించాడు. 1925లో పంచ తంత్రను "గాడ్స్ గ్లూం"గా అనువాదం చేశాడు. దండి దశకుమార చరిత్రను "ది టెన్ ప్రిన్సెస్ ఆఫ్ దండి"గా బేతాళ పంచ వింశతిని "ట్వెంటి టు గోబ్లిన్స్"గా రాశాడు. సంస్కృతంలో వచన రచన పరమ అద్భుతంగా రాశాడు కాని ప్రచురించలేదు.

రైడర్ అనువదించిన కవిత్వానికి సంగీతం సమకూర్చారు. 1907లో ఇంగ్లీష్ మృచ్ఛకటికం నుబెర్కిలీలోని హార్స్ట్ థియేటర్‌లో ప్రదర్శించారు. 1914లో శాకున్తలం మౌంటేన్ ప్లే అసోసియేషన్ వారు ప్రదర్శించారు. అప్పటి నుంచి 2004 వరకు ఈ రెండే రెండు భారతీయ నాటకాలు అక్కడ ప్రదర్శింపబడి రికార్డ్ సృష్టించాయి. మృచ్ఛకటికం న్యుయార్క్‌లోనూ ప్రదర్శింప బడింది. 21-3-1938లో రైడర్ మరణించాడు. మరణానంతరం గౌరవ సూచకంగా ఆయన కవితలు జీవిత చరిత్రతో జోడింపబడి ప్రచురితమయ్యాయి. ఇది ఒక్కటే ఆయన ఒరిజినల్ వర్క్.

రైడర్ రచనా శిల్పం గొప్పది. ఆయన పంచతంత్రంలోని వాటిని చాలా మంది ఉదహరిస్తారు. ఆధునిక ఆంగ్ల పలుకుబడి అందులో ఉండటం విశేషం. రైడర్ ఇతర రచనలలో- శూద్రక, ది ఓల్డ్ టైగర్ అండ్ ది ట్రావెలర్, మోర్ వెర్సస్ ఫ్రం సాంస్క్రిట్, కాళిదాస ఫేబుల్స్ ఫ్రం హితోపదేశ. రైడర్ కవితలు- టాల్ స్టాయ్ ఏ క్రిటికల్ సింపోజియం, ఒరిజినల్ పోయెమ్స్ టు గెదర్ విత్ ట్రాన్స్ లేషన్స్ ఫ్రం ది సాంస్క్రిట్'.



25) సంస్కృత చరిత్ర రాసిన - ఆర్థర్ బెర్రిడేల్ కీత్ (1879)

ప్రొఫెసర్ ఆర్థర్ బెర్రిడేల్ కీత్ డి.సి.ఎల్., డి.లిట్., ఎల్.ఎల్.డి. 5-4-1879న జన్మించాడు. స్కాటిష్ కాన్

స్టిట్యూషనల్ లాయర్, సంస్కృత విద్వాంసుడు, ఇండాలజిస్ట్. ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీలో సంస్కృతంలో రీజియస్ ప్రొఫెసర్, కాన్‌స్టిట్యూషనల్ హిస్టరీ లెక్చరర్ కూడా. ఈ పదవులలో 1914 నుండి 30 ఏళ్ళు 1944 వరకు పని చేశాడు. అబర్డీన్‌లో 6-10-1944న చనిపోయాడు. ఆయన గ్రంథాలు- ఇండియన్ మైతాలజి, ది రెలిజియన్ అండ్ ఫిలాసఫీ ఆఫ్ ది వేదాస్ అండ్ ఉపనిషడ్స్, ది హిస్టరీ ఆఫ్ ది సాంఖ్య ఫిలాసఫీ, బుద్ధిష్ట్ ఫిలాసఫీ ఇన్ ఇండియా, ఏ హిస్టరీ ఆఫ్ సాంస్క్రిట్ లిటరేచర్. ఆత్రేయ సంహిత, అనువాద రచనలు –ది వేద ఆఫ్ ది బ్లాక్ యజుస్ స్కూల్ (కృష్ణ యజుర్వేదం),రిగ్వేద బ్రాహ్మనాస్ ది ఆత్రేయ అండ్ ది కౌసితకిబ్రాహ్మనాస్ ఆఫ్ ది రిగ్వేద'. ఇవికాక "కాన్‌స్టిట్యూషనల్ లా అండ్ హిస్టరీ"పై 20 దాకా ఉద్గ్రంథాలు రాశాడు.



26) కెనడా యోగి, తత్వవేత్త, సంస్కృత విద్వాంసుడు - ఎర్నెస్ట్ వుడ్ (1883)

ఇంగ్లాండ్‌లోని మాంచెస్టర్‌లో 18-8-1883న జన్మించి 17-9-1965లో మరణించిన ఎర్నెస్ట్ వుడ్, మాంచెస్టర్ మునిసిపల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఫిజిక్స్ కేమిస్ట్రి, జియాలజీ చదివి, బౌద్ధం, యోగాలపై మక్కువతో సంస్కృతం అధ్యయనం చేశాడు. 1907లో స్థానిక ఫిలసాఫికల్ చాప్టర్‌కు 24వ ఏట ప్రెసిడెంట్ అయి, 1908లో విస్తృత పరిజ్ఞానం కోసం ఇండియాలో మద్రాస్‌లో ఉన్న అడయార్‌కు వెళ్ళాడు.

అనీబిసెంట్ ఉపన్యాసాల ప్రభావవంతో దియసఫీపై ఆసక్తి పెరిగి, ఆ సోసైటీలో చేరి మాంచెస్టర్ లాడ్జిలో ఉన్నాడు. తర్వాత అడయార్ సొసైటీకి 1908లో ప్రెసిడెంట్ అయిన బీసెంట్‌కు ముఖ్య అనుచరుడయ్యాడు. 1909లో అడయార్‌కు లీడ్ బీటర్, చార్లెస్ వెబ్ స్టర్‌లు వచ్చి చేరారు. లీడ్ బీటర్ బాల జిడ్డు కృష్ణమూర్తిని కనుగొని ఆతడే భవిష్యత్తులో ప్రపంచ గురువు అని ప్రకటించిన విషయాన్ని ఎర్నెస్ట్ వుడ్ "ఈజ్ దిస్ దియాసఫీ?" అనే పుస్తకంలోను ఆ తర్వాత రాసిన వ్యాసాలలోను పేర్కొన్నాడు.

బీసెంట్ సలహాతో వుడ్ విద్యాబోధనలో చేరి సొసైటీ ఏర్పాటు చేసిన స్కూళ్ళలో కాలేజీలలో బోధన చేశాడు. తరవాత సింద్ నేషనల్ కాలేజి మదనపల్లి కాలేజిలలో ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా ప్రిన్సిపాల్‌గా చేశాడు. దియాసఫిని క్లాసులలో బహిరంగ ఉపన్యాసాలలో, రచనల ద్వారా బాగా వ్యాప్తికి తెచ్చాడు. హెలెనా బ్రావిస్కి రాసిన "సీక్రేడ్ డాక్ట్రిన్"కు మంచి ప్రచారం తెచ్చాడు. ఇండియాలో ఆసియా ఐరోపా దేశాలలో అమెరికాలోను

పర్యటించి దియాసఫీపై ప్రసంగించి అవగాహన పెంచాడు. 1932లో ఒక నౌకా ప్రయాణంలో అవతార్ మెహర్బాబాను చూశాడు. రెండవ ప్రపంచయుద్ధ పరిసమాప్తి వరకు ఇండియాలోనే ఉండి తర్వాత అమెరికాకు వెళ్ళాడు.

దియాసఫీ భవిష్యత్తు ప్రశ్నార్ధకమై యోగా మీద దృష్టిపెట్టి లోతులు తరచాడు. జిడ్డు కృష్ణమూర్తి విషయమై సొసైటీ చీలిపోయి, 1933లో అనిబిసెంట్ మరణానంతరం వుడ్ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేశాడు. లీడ్ బీటర్‌కు పూర్తి అనుచరుడైన జార్జి అరండేల్ పావులు కదిపి ఎర్నెస్ట్ వుడ్‌ను ఓడించాడు. ఇది మోసం, దగా, కుట్ర అని వుడ్ ఆరోపించాడు. దిశా నిర్దేశనం లేని సొసైటీపై అసంతృప్తి కలిగినా జిడ్డు వారి స్వయం వ్యక్తిత్వంపై ఆరాధనాభావ మేర్పడి యోగంపై మనసు కేంద్రీకరించాడు.

వుడ్ యోగ

భారత దేశంలోని ఎందరో యోగులను, పండితులను కలిసి చర్చించాడు. అందరూ స్నేహితులయ్యారు. చిన్ననాటి స్నేహితుడైన ఎడ్విన్ ఆర్నోల్డ్ రాసిన "లైట్ ఆఫ్ ఏసియ" గ్రంథం చదివి శాకాహారిగా, మద్యపానానికి దూరంగా ఉన్నాడు. మైసూర్‌లోని శృంగేరి శివగంగ సంస్థానం శంకరాచార్య స్వామి ఎర్నెస్ట్ వుడ్ యోగ సాధన సంస్కృత బోధనా గుర్తించి "శ్రీ సాత్వికాగ్రగణ్య" బిరుదు ప్రదానం చేశారు. భారతీయ యోగులలో ఏ ఒక్కరికీ వుడ్ శిష్యుడు కాదు. 1928లో అమెరికా వెళ్ళినప్పుడు జిడ్డు కృష్ణ మూర్తిని మళ్ళీ కలుసుకొని, అయన స్వయం వ్యక్తిత్వానికి ఆకర్షితుడై యోగ సాధనపై గ్రంథాలను చదివాడు. ఇక జీవితమంతా యోగపై పుస్తకాలు రాస్తూ గడిపాడు. అమెరికా మళ్ళీ వెళ్లి కాలిఫోర్నియాలో "అమెరికన్ అకాడెమీ ఆఫ్ ఏసియన్ స్టడీస్"కు ప్రెసిడెంట్‌గా, డీన్‌గా పనిచేసి, టెక్సాస్‌లోని హూస్టన్ యూనివర్సిటీలో పని చేశాడు.

ఇండియాకు తిరిగివచ్చి "గరుడ పురాణం" ఆంగ్లంలోకి అనువదించాడు. పతంజలి యోగ సూత్రాలు భగవద్గీత, శంకరాచార్యుల వివేక చూడామణి కూడా ఆంగ్లంలోకి తర్జుమా చేశాడు. ఈ ఉద్గ్రంథాలు, వాటి వ్యాఖ్యానాలు ఆధునిక మానవునికి కరదీపాలని స్పష్టంగా చెప్పాడు. ఇండియాలో భార్య హీల్డాతో కలిసి మేరియా మాంటిసోరి విద్యావ్యవస్థలో కొనసాగాడు. ఇటలీలోని ముస్సోలినీ ప్రభుత్వ విధానాలపై అసంతృప్తితో 1939లో మేరియా మాంటిస్సొరి అడయార్ దియసఫికల్ సొసైటీ వారి ఆహ్వానంపై ఇండియా వచ్చి అడయార్‌లో 1937 నుండి 10 ఏళ్ళు 1948 వరకు ఉన్నది. ఆ కాలంలోనే ఇండియాలో చాలా మాంటిసోరి విద్యా సంస్థలు వెలిశాయి.

1950 లో వుడ్ దంపతులు అమెరికాలో హూస్టన్‌లో స్థిర నివాసం యేర్పచుకొన్నారు. యూనిటేరియన్ ఫెలోషిప్ ఆఫ్ హూస్టన్‌లో క్రియాశీలకంగా పని చేశాడు. అక్కడ మాంటిస్సొరి స్కూల్ పెట్టాలనే ఆలోచన వచ్చింది. వుడ్‌ను అనేక

ప్రాంతాలవారు ఆహ్వానించి ప్రసంగాలు ఏర్పాటు చేశారు. 1962లో స్కూల్ ఏర్పరచి మాంటిస్సోరి భావ వ్యాప్తి కలిగించారు. విరిల్ రోడ్‌లో ఫెలోషిప్ ప్రాపర్టికి దగ్గర చిన్న కుటీరం ఏర్పాటు చేసుకొని వుడ్, హీల్డా దంపతులు అతి నిరాడంబరంగా ప్రశాంతంగా జీవిస్తూ స్కూల్‌ను సర్వతోముఖంగా అభివృద్ధి చేసి సంతృప్తి చెందారు. 1965లో సెప్టెంబర్ 17న 82వ ఏట ఎర్నెస్ట్ వుడ్, ఆ తర్వాత 1968లో హీల్డా మరణించారు. తరువాత బోర్డ్ వారు ఈ స్కూల్‌ను "ది స్కూల్ ఆఫ్ వుడ్స్" అని గౌరవప్రదంగా మార్చారు. వుడ్ మరణానంతరమే ఆయన రాసిన వివేక చూడామణి అనువాదం "ది పిన్నాకిల్ ఆఫ్ ఇండియన్ థాట్" ముద్రింపబడింది.



27) బ్రిటిష్ ప్రాచ్య భాషావేత్త - ఎడ్వర్డ్ హామిల్టన్ జాన్సన్ (1885)

ఎడ్వర్డ్ హామిల్టన్ జాన్సన్ 26-3-1885న బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ రేజినాల్డ్ జాన్సన్‌కు జన్మించాడు. ఈటన్ కాలేజి, ఆక్సఫర్డ్‌లోని న్యు కాలేజీలలో చదివి గణితం నుంచి చరిత్రకు జంప్ అయి 1907లో ఫస్ట్ క్లాస్ డిగ్రీ పొందాడు. బోడేన్ సాంస్క్రిట్ స్కాలర్‌షిప్ పొంది ఇండియన్ సివిల్ సర్వీస్‌లో చేరి 1909 నుండి ఇండియాలో వివిధ హోదాలలో 15 ఏళ్ళు పని చేసి రిటైరై ఇంగ్లాండ్ వెళ్లి పోయాడు. అప్పటినుంచి సంస్కృతాధ్యయనం సాగించాడు. చైనా టిబెట్ భాషాధ్యయనమూ చేశాడు.

మధ్యయుగపు శిల్పాలపై ఒక వ్యాసం రాశాడు. తర్వాత సంస్కృత సాహిత్యంలో వ్యవసాయం మొదలైన విషయాలపై 1928 నుండి 36 వరకు రాశాడు. రెండవ శతాబ్దానికి చెందిన బుద్ధ ఘోషుని "బుద్ధ చరిత్రను" అనువాదం చేసి ప్రచురించాడు. ఇదే తన మహత్తర రచన అని "ది టైమ్స్" పత్రికలో తెలియ జేశాడు. 1937లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో బోడేన్ ప్రొఫెసర్ ఆఫ్ సాంస్క్రిట్ అయి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ కీపర్‌గా, ప్రొఫెస్సోరియాల్ ఫెలో ఆఫ్ బాలియాల్ కాలేజ్‌గా పని చేశాడు. బోడేలేన్ లైబ్రరీకి సంస్కృత వ్రాతప్రతుల కేటలాగింగ్ చేశాడు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ మ్యూజియం అభివృద్ధికి కృషి చేశాడు. ఇండియా ఆఫీస్ లైబ్రరి వ్రాతప్రతులపైనా సహాయం చేశాడు. వివిధ వైవిధ్య అంశాలపై చాలా వ్యాసాలూ రాసి ప్రచురించాడు. సర్ హెన్రిమే కుమార్తె ఐరిస్‌మేను పెళ్ళాడి, చనిపోయిన తన సోదరుని పిల్లలను చేరదీసి పెంచాడు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కుటుంబాన్ని అమెరికాకు మార్చి, తాను ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉన్నాడు. ఎయిర్ రైడ్ వార్డెన్‌గా, హోమగార్డ్‌గా సేవ చేశాడు. 1942 అక్టోబర్ 24న 57వ ఏట మరణించాడు.



28) ఫ్రెంచ్ ఇండాలజిస్ట్ - లూయీ రెనౌ (1896)

26-10-1896న జన్మించి 18-8-1966న చనిపోయిన 20వ శతాబ్ది ఫ్రెంచ్ ఇండాలజిస్ట్ లూయీ రెనౌ 1920లో అగ్రిగేషన్ పాసై, రోఎన్‌లోని లైసీలో ఒక ఏడాది ఉద్యోగించి, సంస్కృత గ్రంథాలను చదవటం నేర్చి, ఆంటోనీ మీలేట్‌లో చేరాడు. తర్వాత పూర్తిగా సంస్కృత అధ్యాయనానికే అంకితమయ్యాడు. ఈకోల్ దేస్ హాట్స్ ఎత్యూడ్స్‌లో జూల్స్ బ్రాచ్ ఇచ్చే ఉపన్యాసాలను శ్రద్ధగా విని, అదే సమయంలో “లెస్ మైత్రేస్ డీ లా ఫైలాలజి వేదిక్” పుస్తకం 1928లో రాశాడు. 1925లో “డాక్ట టోరియల్ దీసేస్”లా “వేలూర్ డుపార్ఫేట్ డాన్స్ లెస్ హిమ్స్ వేదిక్స్” ప్రచురించాడు. తరువాత మరి రెండుచోట్ల పని చేసి సార్బోన్నే చేరి, ఆల్ఫ్రెడ్ ఏ ఫౌచేర్‌కు వారసుడుగా పదివి అధిష్టించాడు. 1946లో “అకాడెమి దేస్ ఇన్స్క్రిప్షన్స్”కు ఎన్నికయ్యాడు.

1948-49 లాయిండియా, 1953లో ఏల్స్ యూనివర్సిటి, 1954 నుంచి రెండేళ్ళు టోక్యోలలో పర్యటించి “మాసన్ ఫ్రాంకో జపానీస్”కు డైరెక్టర్ అయ్యాడు. ఇండియా భాషలు తప్ప మరే దానిమీదా రాయనే లేదు చాలా కాలం. ఆర్కియాలజీ, రాజకీయశాస్త్రం, బౌద్ధంపై ఉన్న వ్యామోహాన్ని పూర్తిగా వదిలేసి ఋగ్వేదంపైన పూర్తిగా దృష్టి పెట్టాడు. 40 ఏళ్ళు తన సృజనాత్మక పరిశోధనలను పెద్ద పెద్ద గ్రంథాలుగా అత్యున్నత ప్రమాణాలతో రాస్తూనే ఉన్నాడు. ఆయన మనసులో సంస్కృత వ్యాకరణం పూర్తిగా నిండి పోయింది. అందుకే “ఎత్యూడ్స్ వేదిక్ ఎట్ పాణినేస్” రాసి 1955-56 మధ్య ప్రచురించాడు. ఇది రెండు వేల పేజీలతో వేద మంత్రాలకు అనువాదం వ్యాఖ్యలతో ఉంది. ఋగ్వేదంలో రెండు వంతుల భాగం చనిపోయేలోపు పూర్తి చేయ గలిగాడు. ఇన్‌స్టిట్యూట్డీ సివిలిజేషన్ ఇండియెన్నెకు డైరెక్టర్ అయి, సొసైటీ ఏషియాటిక్, అకాడెమిల మీటింగ్‌లకు హాజరయ్యేవాడు. 1966లో మహా విద్వాంసుడు లూయీ రెనౌ 70వ ఏట చనిపోయాడు.

ఇంగ్లీష్‌లో లూయీ రాసిన గ్రంథాలు- రెలిజియన్స్ ఆఫ్ ఎన్షేంట్ ఇండియా, హిస్టరీ ఆఫ్ వేదిక్ ఇండియా, హిందూయిజం, ఏ హిస్టరీ ఆఫ్ సాంస్క్రిట్ లాంగ్వేజ్. ఫ్రెంచ్ భాషలో 13 పుస్తకాలు రాశాడు.



29) అమెరికా యోగిని జ్యోతి ప్రియ అనే జూడిత్ టై బెర్గ్ 1902

జూడిత్ మార్గేరి టై బెర్గ్ అమెరికాలో కాలి ఫోర్నియా ఆదర్శ ధామం (ఉటోపియ) అనబడే థియసాఫికల్ సోసైటీకి కొత్త ప్రపంచ కేంద్రం అయిన లోమా లాండ్‌లో 16-5-1902న జన్మించింది. ఆ సోసైటీకి ప్రపంచాధ్యక్షురాలు కేథరిన్ టింగ్లిలోమా లాండ్‌ను 1898లో స్థాపించింది. దీనికి జూడిత్ తలిదండ్రులైన డేనిష్ ఫిలసాఫికల్ దంపతులు మార్జోరి, ఓలఫ్ టై బెర్గ్‌లు సహాయ సహకారాలు అందించారు. 1900లో టింగ్లి "రాజ యోగ స్కూల్"ను స్థాపించింది. ఆ స్కూల్‌లో సర్వోన్నత భావనలైన సత్యం న్యాయం విజ్ఞానం విద్యార్ధులకు గొప్పగా బోధించి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దేవారు. బాల్యం నుండి టై బెర్గ్‌కు ఆధ్యాత్మిక భావ జాలం ఎక్కువగా ఉండి శ్రద్ధగా నేర్చుకోనేది. మేడం టింగ్లి ఈమెను తన అసలైన రాజయోగినులలో ఒకరు అని మెచ్చుకోనేది. 1942 వరకు ఆమె అక్కడే చదివి నేర్చి జీవించింది. అప్పుడే ఆమెకు ప్రముఖ ఓరియెంటలిస్ట్ లు వాల్టర్ ఇవాన్స్ వెంజ్, పాల్ బ్రంటన్‌లతో పరిచయ మేర్పడింది.

ఫిలసాఫికల్ యూనివర్సిటీలో చదివి జూడిత్ హయ్యర్ మాధమటిక్స్, లాటిన్ గ్రీక్ హీబ్రు జర్మన్ డచ్, ఫ్రెంచ్, డానిష్ స్వీడిష్ భాషలలో బి ఏ డిగ్రీని, ఓరియెంటల్ థాట్, ముఖ్య విషయంగా మతం ఫిలాసఫీలలో ఎం ఏ డిగ్రీ సాధించింది. సేక్రేడ్ స్క్రిప్చర్స్, అండ్ యేన్షేంట్ సివిలిజేషన్‌లలో బి. థే,ఎం.థే.లను బైబిల్, కబ్బాల కోణంలో చదివి అందుకొన్నది. 1930లో సంస్కృతాన్ని గోటిఫ్రైడ్ డి పరూకర్ శిష్యరికంలో చదివి సంస్కృతంలో పి. హెచ్.డి. పొందింది. అమెరికన్ ఓరిఎంటల్ సొసైటీ మెంబర్ అయింది. టీన్ ఏజ్ లోనే రాజ యోగ స్కూల్‌లో విద్యాబోధన చేసింది. 1932 నుండి 35 వరకు అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గా పని చేసి 1940లో సంస్కృత, ఓరియెంటల్ శాఖకు ముఖ్యాధిపతి అయింది. 1935 నుండి 45 దియసాఫికల్ యూనివర్సిటి డీన్ ఆఫ్ స్టడీస్‌గా, ట్రస్టీగా సేవలందించింది. థియసాఫికల్ ఫోరం మేగజైన్‌కు 1930 నుంచే అనేక విలువైన వ్యాసాలను రాసి నిర్వహించింది. అందులో ఆమె రాసిన "సేక్రేడ్ టెక్స్ ఆఫ్ ది గుప్త విద్య" అనే వ్యాసం బాగా ఆకర్షించింది. అలాగే "పాసిబిలిటీస్ ఆఫ్ కలియుగ, హిందూయిజం అండ్ బుద్ధిజం వేర్ ఆర్ యువర్ హోంట్ ఆఫ్ కాన్షస్ నెస్" కూడా ప్రసిద్ధి చెందాయి. డీ పరూకర్ సారధ్యంలో గ్రీకు చైనీఎస్ కబ్బాలిస్టు జోరాష్ట్రియన్, హిందూ, బుద్ధిష్ట్ గ్రంథాలలో దియాసఫీ, డ్రాయింగ్ ఆధ్యాత్మిక శబ్ద జాలంపై నిఘంటు

నిర్మాణానికి జూడిత్ సహకరించింది. అందులో టైబెర్గ్ 2 వేల పదాలను సమకూర్చింది.

మొదటి సంస్కృత రచనలు

టై బెర్గ్ ఋగ్వేదం నుండి "హైమ్స్ టు ది ఆరిజిన్ ఆఫ్ దివరల్డ్" ముందుగా రాసింది. 1946లో చార్లెస్ జాన్సన్ అనువాద రచన "Crest jewel of Wisdom" (వివేక చూడామణి)ను వరుస క్రమంలో అమర్చి ముందుమాట రాసి తన సంపాదకత్వంలో వెలువరించింది. "విస్డం రెలిజియన్"కు సంస్కృతకీ రాసింది. ఇందులో మత, దియసఫికల్ తంత్ర శాస్త్రాలలోని 500 సంస్కృత పదాలను సేకరించి కూర్చింది. ఇదే ఆమె సంస్కృత సాహిత్య మందిర నిర్మాణానికి శంకుస్థాపనగా నిలిచింది. అంతవరకూ ఇండియాతో సహా ప్రపంచంలోని మరే దేశంలోనూ ఎవ్వరూ కూడా జూడిత్‌లాగా సంస్కృతాన్ని లీనో టైప్ చేసినవారు లేరు. దియసాఫికల్ యూనివర్సిటి ప్రెస్‌లో చీఫ్ లీనో టైప్ ఆపరేటర్ జాఫ్రి బాబోర్కాతో కలిసి ప్రాచీన దేవనాగర లిపికి మొదటిసారిగా కీ బోర్డ్ తయారు చేసింది. దీనికోసం కొన్ని డజన్ల మాత్రికలు (మాట్రిక్స్) ఉపయోగించింది. సంస్కృత పదాలలో ఆధ్యాత్మిక అర్థం గోచరిస్తుంది. మానవ మనస్తత్వ పరిణామంగా ప్రపంచ స్థితిని వ్యక్త పరచేవిగా ఉంటే వీటి ఇంగ్లీష్ పదాలు తప్పుడు అర్థంలో మూఢత్వాన్ని సూచించేవిగా అసలైన అర్థాన్ని తెలియజేసేవిగా ఉండవు. 1941లో టై బెర్గ్ తన లీనో టైప్‌తో "ఫస్ట్ లెసన్స్ ఇన్ సాంస్క్రిట్ గ్రామర్" మొదటి ముద్రణ చేసింది. ఇది 1851లో జేమ్స్ బాలంటైన్ తయారుచేసిన గ్రామర్‌కు ఇది రివిజన్. దీన్ని లోవా స్టేట్ యూనివర్సిటికి చెందిన లారెన్స్ ఏ వేర్‌తో కలిసి రూపొందించింది. జీవితకాలం దీన్ని మూడుసార్లు మార్పులు చేర్పులూ చేసి 1950, 1961, 1977లలో ప్రచురించింది.

శ్రీ అరవిందులతో సమావేశం

1946లో కాలిఫోర్నియా దియసాఫికల్ సొసైటీలో అభిప్రాయ భేదాలు రావటంతో జూడిత్ డీన్, ట్రస్టీ పదవులకు రాజీనామా చేసింది. దక్షిణ కాలిఫోర్నియా యూనివర్సిటిలో కొంతకాలం బోధన చేసి కాలిఫోర్నియాలోని గ్లెండేల్‌లో సంస్కృత కేంద్రాన్నీ, బుక్ షాప్‌ను ప్రారంభించింది. దీనిలో భారతీయ ఫిలాసఫీ, మతం భాషలు, సంస్కృతులను బోధించింది. యూనివర్సిటీలలో, వివిధ సంస్థలలో ఉపన్యాసాలిస్తూ తన గౌరవాన్ని, వివిధ భాషావేత్తలతో పరిచయాలను బాగా పెంచుకొన్నది. 1946లో ఇండియాలోని బెనారస్ యూనివర్సిటి వైస్ చాన్సెలర్‌గా ఉన్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అమృత గంగా ప్రవాహ ఉపన్యాసాన్ని సదరన్ కాలిఫోర్నియాలో విని, ప్రభావితురాలై బెనారస్ హిందూ యూనివర్సిటిలో సంస్కృత రిసెర్చ్ స్కాలర్‌గా చేరటానికి దరఖాస్తు పంపుతూ "సంస్కృత భాషలోని మహోన్నత వేదాంత మత విషయాలను వ్యాప్తి చేయటానికి, ఈ భావనలతో పాశ్చాత్యుల ఫిలాసఫీపై అసలైన, సంపూర్ణమైన దివ్య కాంతి ప్రసరింపజేయటానికి

జీవితమంతా త్యాగం చేస్తాను" అని తెలియబరచింది. తన కొద్ది జీతం, లెక్చర్ల వలన సంపాదించిన కొంచెం సొమ్ముతో అతి సాధారణ జీవన విధానంతో "నిస్వార్ధంగా పనిలోనే అభివృద్ధి ఉందని నమ్మి ముందుకుసాగే వారికి సహాయం తప్పక లభిస్తుంది" అని నమ్మి ముందడుగు వేసింది. బెనారస్ యూనివర్సిటీలోని "ఓరియెంటల్ విభాగం"లో మూడేళ్ళ స్కాలర్షిప్‌తోపాటు "ఆలిండియా ఆర్య ధర్మసేవా సంఘం"లో గౌరవ సభ్యత్వం కూడా లభించింది.

1947 జూన్‌లో బెనారస్ యూనివర్సిటీలో చేరి, ఎం.ఏ.కు "వేద మత మంత్రాల"ను థీసీస్ విషయంగా ఎంచుకొన్నది. మానవాళి అత్యున్నత పవిత్ర గ్రంథాలపై 25 ఏళ్ళ అధ్యయనం, 17 ఏళ్ళ సంస్కృతాధ్యయనం చేసిన టై బెర్గ్‌కు వేద ప్రాచీనత, ప్రామాన్యతపై ఇంకా తెలియాల్సిన లోతైనమహత్తర విషయాలెన్నో ఉండిపోయాయని, వేదాలపై పాశ్చాత్యుల అభిప్రాయాలన్నీ "నాన్సెన్స్" అనీ అన్నది. కాని ఆమె తీసుకొన్న విషయానికి మార్గదర్శకం చేసే వారెవరూ ఆసమయంలో లభించకపోవటం వలన పాపం ఆమె పరిశోధన అంశాన్నే మార్చుకోమని సలహా ఇచ్చింది బెనారస్ హిందూ యూనివర్సిటీ.

ఈ విషయం తెలిసిన ప్రొఫెసర్ అరవింద బసు ఆమెను కారిడార్‌లోకి తీసుకొని వెళ్లి ఆమెతో ఆమెకు మార్గదర్శకత్వం చేయగల మహితాత్ముడున్నాడని, అప్పటికి ఇంకా ప్రచురింపబడని, వ్రాతప్రతిగానే ఉన్న అప్పటికే విప్లవ రాజకీయాల నుండి విరమించుకొని, అనేక మార్మిక భావాల ప్రభావితుడై పాండి చేరిలో ఆశ్రమం స్థాపించి ఉంటున్న శ్రీ అరవిందుల రచన "ది సీక్రెట్స్ ఆఫ్ వేద"ను ఆమెకిచ్చాడు. ఆ రాత్రి అంతా దాన్ని తదేక దీక్షతో చదివి జూడిత్ టై బెర్గ్ మర్నాడు ఉదయం బసును కలిసి "సత్యాన్వేషణలో నాకు సరైన మార్గమే లభించి, నా జీవిత ధ్యేయం నెరవేర బోతోంది" అన్నది. ఆయన సలహాపై అరవిందుల దర్శనానికి అనుమతి కోరుతూ జాబు రాసింది.

పాండిచేరి అరవిందాశ్రమం నుండి ఆమెను రెండు నెలలు ఆశ్రమంలో గడపటానికి అనుమతి రాగా 1947 శరదృతువు కాలంలో వెళ్లి నవంబర్ 24న అరవిందుల నాలుగు రోజుల ఏకాంత వాస దీక్షా విరమణ రోజులలో ఆయన దర్శనం చేసి అక్కడే అందరి చేత "మదర్" అని పిలువడే ఫ్రెంచ్ దేశీయురాలు మిర్రా ఆల్ఫాస్సాతో పరిచయం పొంది, ఆధ్యాత్మిక అనుభూతికి లోనై తనలో ఏదో విద్యుత్ శక్తి ప్రవహించి "దైవత్వ భావన" కలిగింది. అప్పుడే "నా ఆత్మ స్వరూపం ఏమిటో తెలిసింది" అని చెప్పింది. రహస్యంగా మదర్‌ను కలిసి తనకు ఆధ్యాత్మిక నామం ప్రసాదించమని కోరగా అరవిందులు అనుగ్రహించి "జ్యోతి ప్రియ" (కాంతి ప్రేమికురాలు) నామం ప్రసాదించారు.

బెనారస్ తిరిగి వచ్చి తన చదువు కొనసాగిస్తూ సంస్కృత హిందీ పాళీ, గీత,

ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు వేదంలోని వేదాంత విషయాలు ఆధునిక భారతీయ ఆలోచనలుపై ఎం.ఏ కోర్సు చదివి, 1949 మార్చిలో "భారతీయ మతం, తత్వ శాస్త్రం"లో ఫస్ట్ క్లాస్ ఎం.ఏ డిగ్రీ పొందింది. ఈ విషయం మాతారవిందులకు కృతజ్ఞతాపూర్వక లేఖ రాసి తెలియజేసింది.

ఎందరో భారతీయ తత్వవేత్తలు, యోగ మాస్టర్లు టైబెర్గ్‌కున్న భారతీయ భావాలకు అవగాహనకు, భారతీయ సంస్కృతిపై ఉన్న మక్కువకు ముక్కున వేలేసుకొని ఆశ్చర్యపోయి హృదయ పూర్వకంగా అభినందించారు. మహాత్మా గాంధి, మౌలానా ఆజాద్, జి గోకక్, బి ఎల్ ఆత్రేయ, ఆనందమయి మా, రమణ మహర్షి శ్రీ రామదాస్, కృష్ణ ప్రేమ, అరవిందాశ్రమంలో కపాలి స్వామి ఇంద్ర సేన్, శిసిర్ మిత్ర, పృథ్వి సింగ్, స్వాతంత్ర సమారయోధులు నళినీ కాంత గుప్త, ఏ బి పురాని వంటి ప్రముఖులు ఎందరో జూడిత్‌ను మనస్పూర్తిగా ప్రశంసించి ఆశీర్వదించారు. ఆమె అరుణాశ్రమం వెళ్లి రమణ మహర్షిని దర్శించి ఒక వారం అక్కడ ఉన్నది. మహర్షి ఆమెతో "నీకు ఇదివరకే అంతా తెలుసు అని నీకు తెలియదు" అన్నారు. స్వామి శివానందతో ఆమెకు ఆధ్యాత్మిక సత్సంబంధ ఉంది. ఆయన ప్రేరణతో 1948లో జరిగిన "వరల్డ్ యూనివర్సిటి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్"కు భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. రాధాకృష్ణన్ ఏర్పాటు చేసిన "ఇంటర్నేషనల్ స్టడీస్ యూనియన్"కు మొదటి అధ్యక్షురాలై ఆయన చేత "అంతర్జాతీయ అవగాహనకు జూడిత్ అసలైన శక్తి" అని ప్రశంస పొందింది. ప్రొఫెసర్ టి ఆర్ వి మూర్తి "నువ్వే ఇప్పుడు ప్రాచ్య పాశ్చాత్య. ఆధ్యాత్మిక భావ సమైక్యాన్ని సాధించగల సర్వ సమర్ధురాలవు అనే నమ్మకం కలిగింది" అన్నాడు.

1949 శిశిరంలో మళ్ళీ పాండిచేరి వెళ్లి ఆరునెలలు అరవిందుని అంతే వాసినిగా ఉన్నది. ఇండియాలో ఉన్న రెండేళ్ళ కాలంలో అమెరికాలో ఉన్న ఆధ్యాత్మిక అన్వేషకులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉంది. కొందరు దీన్ని యోగాకు విరుద్ధం అని విమర్శించగా మదర్‌ను సలహా అడిగింది. "నీలాంటి వారు ప్రజలతో కలిసి పని చేయకపోతే భగవానుని దైవ భావనలు ఎలా వ్యాప్తి చెందుతాయి? అయినా నువ్వు చాలాకాలం క్రితమే నీ మార్గాన్ని ఎంచుకొన్నావు" అని సమాదానమిచ్చింది మదర్. 1950 ఫిబ్రవరి 21న చివరిసారిగా శ్రీ అరవిందులను దర్శించి తన అనుభవాన్ని ఈ విధంగా రికార్డ్ చేసింది "Vast deep calm with a mighty wisdom. .. his consciousness seemed infinite. .. such currents!"(27)

అమెరికన్ అకాడెమి ఆఫ్ ఏషియన్ స్టడీస్ ఏర్పాటు

1950 ఏప్రిల్‌లో టై బెర్గ్ కలకత్తా నుంచి కాలిఫోర్నియాకు బోట్ బుక్ చేసుకొని హవాయిలో ఆగి, అక్కడ పాత బెనారస్ నేస్తం చార్లెస్ మూర్‌ను కలిసి 1949లో జరిగిన "తూర్పు-పడమర తత్వవేత్తల సమావేశం" ఫలితాల గురించి చర్చించింది. అందులోని భావ పరంపర సమాహారం శ్రీ అరవిందులను చేరుకోవటానికి పాశ్చాత్య మేధావి వర్గానికి నివేదించటానికి అనువుగా ఉంటుందని భావించింది. ఆమె లాస్ ఏంజిల్స్‌కు రావటం అనుచరవర్గానికి గొప్ప ప్రోత్సాహమై, రెండు వారాలలో ఆమె వెయ్యిమందికి పైగా పాల్గొన్న పది సమావేశాలలో ప్రసంగించేట్లు చేసింది. సాన్ ఫ్రాన్సిస్కోలోనూ ఇదే ఉత్సాహం వెల్లి విరిసి, స్టాన్ ఫోర్డ్ యూని వర్సిటిలో ఘన సన్మానం ఏర్పాటు చేశారు. "ఇండియాపై నిషేధంలేని సత్యాన్ని తెలుసుకోవటానికి అమెరికా ఆతుర పడుతోందని దీనికి నాందిగా కాలి ఫోర్నియా అరవిందుని భావ జాలాన్ని అందుకునే ప్రయత్నంలో ముందు ఉందని చెప్పింది. 1951లో సాన్ ఫ్రాన్సిస్కోలో కొత్తగా స్థాపించబడిన "అమెరికన్ అకాడెమి ఆఫ్ ఏషియన్ స్టడీస్" ఫాకల్టిలో చేరటానికి జూడిత్ టై బెర్గ్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఇది ఆసియా సంస్కృతికి పూర్తిగా అంకితమైన మొట్టమొదటి గ్రాడ్యుయేట్ యూనివర్సిటి. 1961లో "శాన్ఫ్రాన్సిస్కో పునరుజ్జీవన"కు వేళ్ళు పాదుకొనే సిద్ధాంతాలకు వేదికయింది. టై బెర్గ్ ఇందులో సంస్కృతంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అలాన్ వాట్స్, హరిదాస్ చౌదరి, దిలీప్ కుమార్ రాయ్ వంటి అంతర్జాతీయ మిత్ర బృందంతో కలిసి పని చేసింది. రాయ్, చౌదరి ఇద్దరు ఆమె తో పాటు అరవింద అనుచరులే. డైరెక్టర్ ఆఫ్ స్టడీస్ గా ఉన్న ఫ్రెడరిక్ స్పీగెల్ బెర్గ్ కు శ్రీ అరవిందులు ఈ యుగ మార్గ దర్శి అనే అభిప్రాయం బలంగా ఉన్నవాడు. టై బెర్గ్ సంస్కృత బోధనా విధానం ప్రాచీన, అర్వాచీన భారతీయ భావ అనుసంధానంతో ఉండటం ఆయనకు ఎంతగానో నచ్చి అభినందించేవాడు. ఆమె బోధనా పటిమ అత్యుత్తమమని శ్లాఘించాడు. ప్రతిక్లాసును ఆమె ఎంతో వైవిధ్య భరితంగా ఉత్సాహం గా ప్రేరణగా బోధించటం అపూర్వం గా ఉండేది. ."ఆధునిక భారత దేశం "పై 1952 వేసవిలో సాన్ ఫ్రాన్సిస్కో స్టేట్ కాలేజిలో జరిగిన సెమినార్‌లో ఆమె ఇంస్ట్రక్టర్‌గా ఉంది. ఆమె టీచింగ్‌ను అనూహ్య ప్రతిభా ప్రభావ సంపన్నంగా ఉందని కీర్తించారు. ఆమెకు ఈ సబ్జెక్ట్‌పై ప్రత్యక్షంగా స్వీయ అనుభవం ఉండటం, లోతైన అధ్యయనం చేసి ఉండటం ఆమె విజ్ఞానం అగణితంగా ఉండటం దీనికి ముఖ్య కారణమైనాయి. స్టాఫోర్డ్ యూనివర్సిటీలోనూ ఆమె లెక్చరర్‌గా పని చేసింది.

ప్రాచ్య-పాశ్చాత్య సంస్కృతీ కేంద్రం

అకాడేమిలో రెండేళ్ళు పనిచేశాక బెర్గ్ లాస్ ఏంజెల్స్‌పై దృష్టి పెట్టి అక్కడ 1953 మే 1న "ఈస్ట్ వెస్ట్ కల్చరల్ సెంటర్" స్థాపించింది. "అందరినీ ఏకం చేసేదే

అసలైన జ్ఞానం" అన్న అరవిందుల లోకోక్తిని ఆమె పాటించింది. ఈ సంస్థ విశాల దృక్పథంతో ప్రాచ్య పాశ్చాత్య సాంస్కృతిక అన్యోన్యతను నిర్మించటం, ఆధ్యాత్మిక జీవనానికి వైవిధ్య అంశాలను ప్రతిపాదించటం కోసం పాటుపడింది. ఆమె ఒక్కతే సంస్కృతం, హిందీ, పాళీ, గ్రీక్ భాషలను, తులనాత్మక మతం, భారతీయ ఉత్తమ సాహిత్య గ్రంథాలను, సంగీత, నృత్య, యోగ, అరవింద, మదర్‌లపై తరగతులను అద్వితీయంగా బోధించి "మానవ కంప్యూటర్" అనే భావన కలిగించింది. భారతీయ కళాసంస్కృతులు, నాటక విధానం మొదలైన వాటిపై గెస్ట్ లెక్చర్‌లను ఏర్పాటు చేసింది. "ఓరియెంటల్ లైబ్రరి"ని, బుక్ షాప్‌ను ఏర్పాటు చేసి అనేక యోగ విధానాలకు చెందిన ఎన్నో పుస్తకాలను సేకరించి అందుబాటులో ఉంచింది. కొరియా యుద్ధ సమయంలో ఒంటరి భావంలో ఉన్న మైనారిటీలకు ఇది గొప్ప ఊరట కలిగించింది. 1953 నుంచి 73 వరకు ఆమె "ది ఈస్ట్-వెస్ట్ కల్చరల్ స్కూల్ ఫర్ క్రియేటివ్లి గిఫ్టేడ్ చిల్డ్రెన్" స్థాపించగా లాస్ ఏంజెల్స్, కాలి ఫోర్నియా స్కూల్ బోర్డ్ వారు పూర్తి అంగీకారం గుర్తింపునిచ్చాయి. "కళా సౌందర్య (ఈస్తెటిక్స్) విద్యాసక్తి" కలిగించటమే ఈ స్కూళ్ళ లక్ష్యం. రాజయోగా స్కూల్ ట్రైనింగ్‌కు ప్రతిధ్వనిగా టై బెర్గ్ ఈ స్కూళ్ళలో విద్యార్థులలో "దైవీ భావ" వ్యాప్తిని కలిగించింది. అన్ని సబ్జెక్టులతోపాటు సంగీతం, పియానో తానే బోధించింది. ఈ స్కూల్స్‌లో చదివి గ్రాడ్యుయేట్ అయిన వారిని ప్రముఖ కాలేజీలలో కళ్ళకు అద్దుకొని సీట్ ఇచ్చి చేర్చుకొన్నారు. అంతటి క్వాలిటీ బెసేడ్ ఎడ్యుకేషన్ ఆమె అందించింది. ఈ విద్యార్థులను పబ్లిక్ స్కూల్స్‌లో రెండేళ్ళ అడ్వాన్స్ క్లాస్‌లలో చేర్చుకోనేవారు. అందుకే టై బెర్గ్ స్కూల్‌లో చదివినవారికి అదొక అద్భుత, ప్రత్యేక, అరుదైన అవకాశంగా గుర్తుండి పోయింది.

యాభైలలోని ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) అరవైలలో కొత్త యుగానికి (న్యు ఏజ్)కు దారి తీసి అనేక ఏళ్ళుగా చేస్తున్న బెర్గ్ విధానాలు సంపూర్ణంగా వికసనం చెంది పూర్తి ఫలితాలనిచ్చాయి. "యూనివర్సిటి కోసం నా అన్వేషణ" అనే ఆమె ప్రసంగాలు ఆమెను సౌత్ లాండ్ ప్రముఖ వ్యక్తిగా నిరూపించాయి. దక్షిణ కాలిఫోర్నియా ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ సంస్థ ప్రముఖ స్థానం పొందింది. అదివారం మధ్యాహ్నకాలాలో ఆడిటోరియం యోగా కేంద్రంగా ఆధునిక యోగాన్ని ప్రభావితం చేసేదిగా నడుస్తోంది. స్వామి ముక్తానంద, సచ్చిదానంద, చిదానంద, రామ దాస్, మదర్ మీరా బాయ్, సిఖ్, సూఫీ, బౌద్ధ యోగా గురువులు శ్రీలంక, జపాన్, కాంబోడియాల నుండి, ఇండియాలోని సాంస్కృతిక రాజకీయ నాయకులు వచ్చి సందర్శించి సంతృప్తి చెందేవారు. పాశ్చాత్య మిస్టిక్‌లను, మంత్రవేత్తలను, జ్యోతిశ్శాస్త్రవేత్తలను బెర్గ్ ఆహ్వానించేది. ప్రముఖ నృత్య కళాకారిణులైన రూత్ సెయింట్ డెనిస్, ఇందిరా దేవిలు ఇక్కడ నృత్య ప్రదర్శన చేశారు. ఈ వేదిక అమెరికా ఆధ్యాత్మిక వికాస కేంద్రంగా భాసించింది.

దేవభాష

చివరి రోజులలో జూడిత్ టై బెర్గ్ రాసిన వాటిలో "ది డ్రామా ఆఫ్ ఇంటెగ్రల్ సెల్ఫ్ రియలైజేషన్" చాలా ప్రాముఖ్యం పొందింది. ఇది శ్రీ అరవిందుల అమోఘ కృషి అయిన ఆధ్యాత్మిక కావ్యం అయిన "సావిత్రి"పై స్ఫూర్తిదాయకమైన, ప్రకాశ వంతమైన సారాంశం. ఇది 1960లో హరిదాస్ చౌదరి ఫ్రెడరిక్ ఫ్రీజేల్ బెర్గ్ల సంపాదకత్వంలో వెలువడిన "ది ఇంటెగ్రల్ ఫిలాసఫీ ఆఫ్ శ్రీ అరబిందో– ఎ కమ్మేమోరేటివ్ సింపోజియం"లో ఒక అధ్యాయంగా చోటు చేసుకొన్నది. 1970 ఆమె "ది లాంగ్వేజ్ ఆఫ్ గాడ్స్"ను తనకున్న అద్భుత సంస్కృత జ్ఞాన భండారాన్నుంచి వెలికి తీసి రాసిన మహోత్కృష్ట రచనగా వెలువరించింది. ఇవి కాక సంస్కృత ఉచ్చారణ టేప్‌లను తనకున్న 45 ఏళ్ళ సంస్కృత బోధనా, వైదుష్యంల అనుభవసారంగా తెచ్చింది. వీటిని శ్రీ అరవిందుల స్మృతికి నివాళిగా సమర్పించింది. దీనికి ఆమె ముందుమాటలుగా రాసిన ఉపోద్ఘాతం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. "In this age when men are responding to a spiritual need for unity and brotherhood among all the nations of the world, we find a spiritual vocabulary being drawn from the rich treasury of Sanskrit terminology because these words are already ripe with truths divine."[44].

దీనిపై వివరణనిస్తూ ఆమె అన్న మాటలు– "a stress has been given to the verb-roots of the words, for they are the essential carriers of the meaning of the words as originating in the spiritual element of the Universe" అంటూ స్పష్టం చేసింది. దీని వలన విద్యార్థి అసలైన అర్థాన్ని తెలుసుకోవటానికి వీలవుతుంది అని చెప్పింది. ఈ పుస్తకానికి బి ఎల్ ఆత్రేయ, వి కె గోకక్ లిద్దరూ నాణ్యమైన ఉపోద్ఘాతాలు పరమ ప్రయోజనకరంగా రాశారు. సంస్కృతాన్ని, హిందూ ఇజాన్ని కలిపి తెచ్చిన ఏకైక ప్రత్యేక విషయానికి బాగా మెచ్చుకొన్నాడు ఆత్రేయ. గోకక్ సత్యం కోసం ఆమె చేస్తున్న నిరంతర అన్వేషణను, తనకున్న అపార జ్ఞాన సంపత్తిని తోటి వారికి అందజేయాలనుకొనే తపనను కీర్తించాడు. మంత్రం శాస్త్రంలో ఆమెకున్న అభినివేశం వలన అతీంద్రియ మానవుని అవగాహనకు దారి చూపుతుంది అన్నాడు. దీనిపై ఇండియాలోనూ గొప్ప పేరు వచ్చింది. పత్రికలూ వేనోళ్ళ పొగిడాయి. ఆమె కృషి అద్వితీయం అన్నది. "ఇండియన్ లిబరేషన్" పత్రిక The Indian Libertarian wrote: "Dr. Tyberg has woven for us a magnificent fabric of primary source materials of the highest authority", and The Indian Review hailed the "novel approach and sincerity of scholarship" ending with the words "Dr. Tyberg has laid all lovers of Sanskrit under a debt of gratitude."[48] In Mother India, Sanat K.

Banerji admired Tyberg's ". boldness and originality" and particularly commended three major innovations: "within a reasonable compass, practically all the important terms that a students of (India's) most valuable works is likely to come across", the relating of "technical terms to the verbal roots from which they are derived" and the "signal service" which he felt must be emphasized: "Vedic interpretation has long suffered at the hands of scholars wholly ignorant of the spiritual endeavours the Vedas were meant to enshrine. The author has a valuable chapter on the Vedas and their spiritual meaning. .. compiled from Sri Aurobindo's monumental work on the subject". The review finished with the words: "Dr. Tyberg has justified the name Jyotipriya given her by Sri Aurobindo". [49]

1972లో శ్రీ అరవిందుల శత జయంతి ఉత్సవాలకు ఇండియా వచ్చి పాండిచేరి వెళ్లి మదర్‌ను సందర్శించి ఆశీస్సులు అందుకొన్నది. జూడిత్ ఉచితంగా చేస్తున్న సంస్కృత సేవ, ఆధ్యాత్మిక బోధన, కౌన్సెలింగ్‌లకు మదర్ బహుదా ప్రశంసించింది. 1973లో కొత్తగా ఏర్పడిన కాలేజ్ ఆఫ్ ఓరియెంటల్ స్టడీస్‌కు బుద్ధ ధర్మ యూనివర్సిటిలో బౌద్ధ అధ్యయన ఎమిరిటస్ స్టాఫ్ ప్రొఫెసర్‌గా ఉండటానికి అంగీకరించింది. గొడ్డార్డ్ కాలేజి గ్రాడ్యుయేట్ ఫీల్డ్ ఫాకల్టిలో సంస్కృత, హిందూ ఇజం ప్రొఫెసర్‌గాకూడా సేవలు అందించింది One academic reference attested "Tyberg' s lectures were distinguished by wide reading and research; and even more than this, she imparted to her students and hearers the spiritual aroma and inspiration of the great philosophical schools of the East" [29] Tyberg often said that it was in the joy of teaching that she transcended all pain.[39]

1978లో ఈస్ట్-వెస్ట్ సంస్థ బిల్డింగ్ తనఖా బాకీ పూర్తిగా తీర్చేసి కొత్త బోర్డాఫ్ డైరెక్టర్‌లకు కొత్త యుగపు మార్గదర్శక సూత్రాలను అందజేస్తూ “This Center is not a business or a sect or a popular or social activity. It is a service to the Divine to share and unite the best aspects of the spiritual and religious, philosophical and cultural and healing arts of the East and West for uplifting and leading to a Divine Life on Earth.... May it continue to grow thus spontaneously with Divine backing with no catering to lower standards for attracting money". [29] అని ప్రబోధించింది.

సుదీర్ఘకాలం నిరంత బోధనా కార్యక్రమాలలో, సత్య, సుందర, ఆనందాన్వేషణలో

అలసిపోయిన జూడిత్ టై బెర్గ్ అంతిమ శ్వాసను 3-10-1980 78వ ఏట తీసుకొని తాను ఎన్నాళ్ళనుంచో ఎదురుచూస్తున్న పరమాత్మలో తన ఆత్మను అనుసంధానం చేయటానికి ఇహలోకం వీడింది. జ్యోతి ఆత్మ జ్యోతిలో లీనమైంది. After a life where she sought "long service. .. in search of truth, beauty and joy to share with all", her final aspiration was "the speedy return of my soul to the Divine. ..so I may return again to serve the Light”

జూడిత్ రాసిన సంస్కృత పుస్తకాలు సంస్కృత తరగతి బోధనకు భూమికగా ఉపయోగిస్తూనే ఉన్నారు. ఆమె ఊపిరి, శ్వాస అయిన ఈస్ట్ వెస్ట్ కల్చరల్ సెంటర్ నిర్విరామంగా కృషి చేస్తూ, ఆమె జ్ఞాపక చిహ్నంగా ఉన్నది.



30) ఆక్స్‌ఫర్డ్ సంస్కృత ప్రొఫెసర్ - థామస్ బారో- (1909)

1909 జూన్ 29న మాంచెస్టర్‌లోని లేక్‌లో జాషువా, ఫ్రాన్సి ఎలినార్ బారోలకు ఆరుగురు సంతానంలో పెద్దవాడుగా జన్మించిన థామస్ బారో కిరక్ బీ లాన్స్ డెల్‌లో క్వీన్ ఎలిజబెత్ గ్రామర్ స్కూల్‌లో చదివి కేంబ్రిడ్జ్ క్రైస్ట్ కాలేజిలో చేరటానికి స్కాలర్షిప్ సాధించాడు. సంస్కృతంపై అభిమాన మేర్పడి కంపారటేటివ్ ఫైలాలజిలో స్పెషలైజ్ చేశాడు. ఇండియాలోని అన్నామలై యూనివర్సిటిలో పి ఎస్ సుబ్రహ్మణ్య శాస్త్రి వద్ద “సంస్కృతంలోని ద్రావిడ భాషా పదాలను గుర్తించటంలో సమస్యలు”పై పరిశోధన చేసి “ది కలేక్టేడ్ పేపర్స్ ఆన్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్”గా 1968లో ప్రచురించాడు. ఇండాలజిస్ట్ మాత్రమే కాక బారో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటిలో బోడెన్ సంస్కృత ప్రొఫెసర్ కూడా. 1944 నుంచి 76 వరకు 32 ఏళ్ళు అక్కడ పనిచేశాడు. అదే సమయంలో ఆక్స్‌ఫర్డ్ బలియాల్ కాలేజి ఫెలోగా కూడా ఉన్నాడు. ఆయన రచనలు 1) ఏ ద్రవిడియన్ ఎటిమలాజికల్ డిక్షనరీ, 2) ది ప్రాబ్లెమ్స్ ఆఫ్ ష్వా ఇన్ సాంస్క్రిట్, 3) ది సాంస్క్రిట్ లాంగ్వేజ్. ఇతర రచనలు- ట్రాన్స్ లేషన్ ఆఫ్ ది ఖరోష్ఠి ఫ్రం చైనీస్ అండ్ టర్కిస్తాన్, ఏ కంపారటివ్ వొకాబ్యులరి ఆఫ్ ది గోండి లాంగ్వేజ్, కలేక్టేడ్ పేపర్స్ ఆఫ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్. సంస్కృత భాషాసేవకుడైన బారో 1986 జూన్ 8న మరణించాడు.



31) లూడో రోచెర్ (1926)

సంస్కృత విద్యావేత్త ప్రొఫెసర్ లూడో రోచెర్ బెల్జియంలో 25-4-1926న జన్మించి 72లో అమెరికా పౌరుడయ్యాడు. ఘెంట్ యూనివర్సిటి నుండి పి హెచ్ డి పొందాడు. బ్రస్సెల్స్ యూనివర్సిటిలో 1956 నుండి పదేళ్ళు సంస్కృతం కంపారటివ్ ఫైలాలజీ బోధించాడు. అదే వర్సిటిలో 61 నుండి 67 వరకు "సెంటర్ ఫర్ స్టేడి ఆఫ్ సౌత్ అండ్ సౌత్ ఈస్ట్ ఏసియా"కు డైరెక్టర్‌గా ఉన్నాడు.

ప్రొఫెసర్ నార్మన్ బ్రౌన్ ఆహ్వానంపై రోచెర్ అమెరికాలోని ఫిలడేల్ఫియాకు వెళ్లి పెన్సిల్వేనియా యూనివర్సిటిలో సంస్కృత ప్రొఫెసర్‌గా నియమింపబడి 1966 నుండి 36 ఏళ్ళు నిరాటంకంగా 2002 వరకు పనిచేశాడు. 1991లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ పీఠానికి అధిపతి అయ్యాడు. అమెరికన్ ఓరిఎంటల్ స్టడీస్‌కు చైర్మన్ అయి, అమెరికన్ ఫిలసైకల్ సొసైటీకి, రాయల్ అకాడెమి ఆఫ్ ఓవర్సీస్ సైన్సెస్ (బెల్జియం)కు మెంబర్‌గా ఫెలో ఆఫ్ ఏషియాటిక్ సొసైటీగా ఉన్నాడు. భార్య రోసేన్ రాచెర్‌తో కలిసి ఫిలడేల్ఫియాలో ఉంటున్నాడు.

సంస్కృతంలో 25 పుస్తకాలు రాశాడు. లెక్కలేనన్ని పత్రాలను సంస్కృత న్యాయశాస్త్రంపై రచించాడు. భార్యతో కలిసి రాసిన "దిమేకింగ్ ఆఫ్ వేస్ట్రెన్ ఇండాలజీ" గ్రంథానికి "ఫాండేషన్ కొలిఎట్ కాలిఎట్" బహుమానం పొందాడు. "ఫౌండర్స్ ఆఫ్ వెస్టర్న్ ఇండాలజీ", స్టడీస్ ఇన్ హిందూ లా అండ్ ధర్మశాస్త్ర, జీమూత వాహనాస్ దాయ భాగ, ది పురాణాస్, స్మృతి చింతామణి ఆఫ్ గంగాదిత్య, ది దీరీ ఆఫ్ ప్రూఫ్ ఇన్ ఎంసేంట్ ఇండియా, వాచస్పతి మిశ్రా-వ్యావహార చింతామణి మొదలైన గ్రంథాలు బాగా ప్రసిద్ధమైనవి. రాచెర్‌కు లబ్ధ ప్రతిష్టులైన రాబర్ట్ పి గోల్డ్మన్, ప్రొఫెసర్ సిగ్మే ఎం కొమేన్ వంటి శిష్యులు చాలామంది ఉన్నారు. రాచెర్ దంపతులకు అనేక సంస్థలు బిరుదులిచ్చి సత్కారం చేశాయి.



32) సంస్కృత శబ్దోత్పత్తి నిఘంటు రచన చేసిన ఆస్ట్రియా సంస్కృత విద్వాంసుడు - మాన్ఫ్రేడ్ మేఫేర్ 1926

26-9-1926న జన్మించి 31-10-2011న మరణించిన మాన్ఫ్రేడ్ మే ఫేర్ ఆస్ట్రియాన్ ఇండో యూరోపియన్

విద్వాంసుడు. ఇండో ఇరానియన్ భాషలపై స్పెషలైజ్ చేశాడు. వియన్నా వర్సిటిలో ప్రొఫెసర్ ఎమెరిటస్‌గా ఉన్నాడు. సంస్కృత ఎటిమలాజికల్ డిక్షనరీ నిర్మాణ ఘటికుడు. లింజ్‌లో పుట్టి, గ్రాజ్ యూనివర్సిటీలో ఇండో యూరోపియన్ మరియు సెమెటిక్ లింగ్విస్టిక్స్ చేశాడు. 1963 నుంచి 66 వరకు సార్లాండ్ యూనివర్సిటి ప్రొఫెసర్‌గా ఉన్నాడు. 1966లో ఆస్ట్రియాకు తిరిగివెళ్లి వియన్నా యూనివర్సిటి ప్రొఫెసర్ అయి 1990లో 85 ఏళ్ళ వయసులో చనిపోయేదాకా పనిచేశాడు. దాదాపు 13 ఉద్గ్రంథాలు రాశాడు. 1982లో అప్పర్ ఆస్ట్రియా నుంచి కల్చరల్ ప్రైజ్ ను, 8 6 లో ''ఆస్ట్రియన్ డెకరేషన్ ఫర్ సైన్స్ అండ్ ఆర్ట్ అవార్డ్, 88 లో వీల్మన్ హార్టల్ ప్రైజ్, 2004లో కార్డినల్ ఇన్నిత్జర్ ప్రైజ్‌లను మాన్ఫ్రేడ్ మేఫెర్ అందుకొన్నాడు.



33) మైత్రాయణీయ ఉపనిషత్ అనువదించిన - వాన్ బుటెనాన్ (1928)

జోహాన్నెస్ ఆద్రినాస్ బెర్మార్డాస్ వాన్ బుటెనాన్ 21-8-1928న ది హేగ్‌లో జన్మించిన డచ్ ఇండాలజిస్ట్. చికాగో యూనివర్సిటిలో ఫిలాసఫీ ఫైలాలజి చదివి, కెరీర్ చివరలో మహాభారతంపై మక్కువ ఎక్కువ చూపాడు. 1953లో డాక్టరేట్ పొందాడు. వెంటనే ఇండియా వెళ్లి మూడేళ్ళున్నాడు. 1959 నుంచి 61 వరకు యుట్రేక్ యూనివర్సిటిలో ఇండియన్ ఫిలాసఫీ రీడర్‌గా ఉన్నాడు. నెదర్ లాండ్స్‌పై మోజుపోయి, చికాగో యూనివర్సిటి నుండి ఆహ్వానం రాగా చేరి 21-9-1979న చనిపోయే దాకా అక్కడే పని చేశాడు. అమెరికాలోని అనేక మంది విద్యావేత్తలకు గురుత్వం వహించిన ఖ్యాతి వాన్ బుటెనాన్‌ది. ఆయన ప్రముఖ శిష్యులలో జేమ్స్ ఎల్ ఫిట్జెరాల్డ్, వాల్టర్ ఓ కేల్బార్, మైకేల్ డివిల్స్ బ్రూస్ సల్లినాన్, బ్రూస్ లింకన్ వంటి వారున్నారు. 1963లో రాయల్ నెదర్లాండ్స్ అకాడెమి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కు కరస్పాండెంట్ అయ్యాడు.

బుటేవాన్ రచనలు- టేల్స్ ఆఫ్ ఎన్షేంట్ ఇండియా, ది మైత్రాయణీయ ఉపనిషత్, ది ప్లేస్ ఆఫ్ ఎన్షేంట్ ఇండియా, రామానుజ ఆన్ భగవద్గీత, యామునాస్ ఆగమ ప్రామాణ్య, ది మహాభారత-3 భాగాలు, భగవద్గీత ఇన్ ది మహాభారత. సాంఖ్యం మీద మూడు పెద్ద వ్యాసాలు, పంచ రాత్ర నామ విశిష్టత మీద ఆంగ్ల వ్యాసం రాశాడు.



34) బౌద్ధంపై సాధికారత ఉన్న రిచర్డ్ గాం బ్రిచ్ (1937)

పియానిస్ట్ అయిన ఐల్ గామ్బ్రిచ్‌కు ఆస్ట్రియన్–బ్రిటిష్ ఆర్ట్ హిస్టోరియన్ ఎర్నెస్ట్ గాం బ్రిచ్ దంపతుల ఏకైక కుమారుడు రిచర్డ్ గాం బ్రిచ్. 17–7–1937న జన్మించాడు. లండన్‌లోని సెయింట్ పాల్ స్కూల్‌లో చదివి, ఆక్స్‌ఫర్డ్‌లోని మాగ్డలిన్ కాలేజిలో చేరాడు. 1961లో బి ఏ పాసై, 63లో హార్వర్డ్ నుంచి ఎం. ఏ. పొంది, 70లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి నుండి డి.ఫిల్. సాధించాడు. ఇండాలజిస్ట్‌గా ఉండి సంస్కృత, పాళీ, బౌద్ధాలపై విద్వాంసుడయ్యాడు. ఆక్స్ ఫర్డ్‌లో బోడెం ప్రొఫెసర్ ఆఫ్ సాంస్క్రిట్‌గా 1976 నుంచి 2004 వరకు 28 ఏళ్ళు పనిచేశాడు.

బౌద్ధమత అధ్యయనంలో కాకలు తీరిన పండితుడు రిచర్డ్. సమకాలీన సింహళ బౌద్ధంపై పరిశోధన చేసి "ప్రిసేప్ట్ అండ్ ప్రాక్టిస్–ట్రడిషనల్ బుద్ధిజం ఇన్ ది రూరల్ హైలాండ్స్ ఆఫ్ సిలన్" గ్రంథాన్ని 1971లో ప్రచురించాడు. 20వ శతాబ్దపు "తెర వాదబౌద్ధ" మహా పండితులలో వ్రేళ్ళ మీద లెక్కించదగిన వారిలో రిచార్డ్ ఉన్నాడు. ఇప్పుడు బౌద్ధ అధ్యయనంలో రిచర్డ్ పేరు మీద "గాంబ్రిచియన్" పదం చోటు చేసుకొన్నది అంటే అతని ప్రమేయం ఎంత ఉందొ అర్థమైపోతుంది.

40 ఏళ్ళకు పైగా ఆక్స్‌ఫర్డ్‌లో పని చేసి రిటైర్ అయ్యాక కూడా ఇంకా బోధిస్తూనే ఉన్నాడు. ఆయన 50కి పైగా పరిశోధన పత్రాలు రాశాడు. అందులో సింహభాగం బౌద్ధం మీదనే ఉన్నాయి. బౌద్ధ సంఘులోని పెద్దలపైనా పరిశోధన చేశాడు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో బౌద్ధ అధ్యయనం కోసం "నుమత ఫౌండేషన్"తో ఒక పీఠం ఏర్పరచాడు. ఉన్నత విద్యాభివృద్ధిపై మక్కువ ఉన్న రిచర్డ్ 2000 సంవత్సరంలో టోక్యో యూనివర్సిటిలోని గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టడీస్ ఆహ్వానంపై వెళ్లి "బ్రిటిష్ హయ్యర్ ఎడ్యుకేషన్ పాలిసి ఇన్ ది లాస్ట్ 20 యియర్స్" అనే అంశంపై ఉన్నత విద్యపై తనకున్న అభిప్రాయాలను వెల్లడించాడు. విజిటింగ్ ప్రొఫెసర్‌గా ప్రిన్స్ టన్, కింగ్స్ కాలేజ్–లండన్, హాంగ్కాంగ్ సియోల్ మొదలైన యూనివర్సిటీలను సందర్శించి బోధించాడు. ఆక్స్ ఫర్డ్ సెంటర్ ఫర్ బుద్ధిష్ట్ స్టడీస్‌కు ఫౌండర్ ప్రెసిడెంట్‌గా ఉన్నాడు. 1994 నుండి 2002 వరకు పాళీ టెక్స్ట్ సొసైటీ ప్రెసిడెంట్‌గా పని చేశాడు. క్లే సాంస్క్రిట్ లైబ్రరీ కి జనరల్ ఎడిటర్ ఎమిరిటస్ హోదా ఉంది. 1993లో కలకత్తాలోని ఏషియాటిక్ సొసైటీ ఆహ్వానించి సన్మానించింది. 94లో శ్రీలంక ప్రెసిడెంట్ "శ్రీలంక రాణజ్ఞ" బిరుదు ప్రదానం చేసి సత్కరించాడు.



35) రోసేన్ రోచెర్ (1937)

రోసేన్ రోచెర్ 10-8-1937న లో బెల్జియంలో మౌస్ కార్న్‌లో జన్మించింది. క్లాసిక్స్‌లోను, ఇండో ఇండియన్ స్టడీస్ లోను ఎం. ఏ. డిగ్రీలు పొందింది. బ్రసెల్స్ యూనివర్సిటి నుండి సాంస్క్రిట్ లింగ్విస్టిక్స్‌లో పి. హెచ్. డి సాధించి బెల్జియం నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్లో ప్రి డాక్టరల్, పోస్ట్ డాక్టరల్ ఫెలో అయింది. లూడో రోచెర్‌ను పెళ్లి చేసుకొని ఫిలడెల్ఫియా వెళ్లి అక్కడ అమెరికన్ పౌరసత్వం పొందింది. 1970 నుంచి పెన్సెల్వేనియా యూనివర్సిటిలో బోధిస్తూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సౌత్ ఏసియా స్టడీస్ చైర్ అధిష్టించి, సౌత్ ఏసియా నేషనల్ రిసోర్స్ సెంటర్‌కు డైరెక్టర్ అయి, ఏసియన్ అమెరికన్ స్టడీస్ ప్రోగ్రాంకు వ్యవస్థాపక డైరెక్టర్ అయింది.

ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ ఆఫ్ నేషనల్బయాగ్రఫీ, యెన్ సైక్లో పీడియా ఆఫ్ ఏసియన్ హిస్టరీ, హిస్టరీ ఆఫ్ లాంగ్వేజ్ సైన్సెస్ ఇంటర్నేషనల్ యెన్ సైక్లో పీడియా ఆఫ్ లింగ్విస్టిక్స్, ఎన్సైక్లో పీడియా ఆఫ్ లాంగ్వేజ్ అండ్ లింగ్విస్టిక్స్ మొదలైన ఉద్గ్రంథాలకు సహకరించింది. సంస్కృత సాహిత్యంపై పుస్తకాలు రాసింది. ది మేకింగ్ ఆఫ్ వెస్టర్న్ ఇండాలజీ "గ్రంథానికి భర్త లూడో రోచెర్‌తో కలిసి ఫాండేషన్ కోలేటీ కేలియాట్ అవార్డ్ అందుకొన్నది.

ప్రైవేట్ ఫార్చ్యూన్స్ అండ్ కంపెని ప్రాఫిట్స్ ఇన్ ఇండియన్ ట్రేడ్ ఇన్ యైటీంత్ సెంచరి, ఇండియా అండ్ ఇండాలజీ, అలేక్సాండర్ హామిల్టన్ మొదలైన గ్రంథాలు రాసింది.



36) హిందూ, బౌద్ధ గ్రంథాలను చైనీలోకి అనువదించిన- పద్మశ్రీ హువాన్ బో షెంగ్


1942 జులైలో జన్మించిన హువాన్ బొ షెంగ్ సంస్కృత, పాళీ భాషలను అధ్యయనం చేసిన భాషావేత్త. సంస్కృత, పాళీ గ్రంథాలను చైనా భాషలోకి అనువదించిన ఘనుడు. ముఖ్యంగా భారతం భాగవతం భగవద్గీత ఉపనిషత్తులు, లలిత విస్తార సూత్రం, వజ్ర చ్ఛేదికా వంటి అపురూప గ్రంథాలను చైనా భాషలోకి తర్జుమా చేసినవాడు.

1942 జులైలో షాంఘైలో జన్మించి, పెకింగ్ యూనివర్సిటిలో ప్రాచ్య భాషలలో

డిగ్రీ పొంది, సంస్కృత, పాళీ భాషలపై ప్రత్యేక కృషి చేసి పెకింగ్ యూనివర్సిటీలో రిటైర్ అయ్యాడు. గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ చైనీస్ అకాడెమి ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో విదేశీ భాషల పరిశోధకుడుగా ఇంకా పని చేస్తున్నాడు. చైనా ఫారిన్ లిటరేచర్ సొసైటీకి, ఇండియన్ లిటరేచర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లకు అధ్యక్షుడు. చైనా కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యుడు కూడా.

మహా భారతాన్ని చైనా భాషలోకి అనువదించే కార్యక్రమం 1989లో జాలో గుహోవా, జి బిజువాంగ్‌ల సంపాదకత్వంలో ప్రారంభమై ఆది పర్వం పూర్తి చేశారు. తర్వాత హువాన్ బో షెంగ్ నాయకత్వంలో అయిదుగురు సభ్యుల కమిటి 1993లో దీని బాధ్యత చేబట్టి, 2003కు మొత్తం 18 పర్వాల భారతాన్నీ చైనీస్ భాషలోకి మార్చేశారు. దీనిని మళ్ళీ సమీక్ష చేసి హువాన్ సంపాదకత్వంలో 2005కు మొత్తం 6 భాగాలుగా ముద్రించారు.

క్లాసికల్ పోఎటిక్స్ ఆఫ్ ఇండియా గ్రంథాన్ని హువాన్ రాశాడు. హువాంగ్‌కు అనేక పురస్కారాలు లభించాయి అందులో కొన్ని-యంగ్ అండ్ మిడ్‌ఎజేడ్ ఎక్స్ పెర్ట్, ప్రెసిడెంట్ సర్టిఫికేట్ ఆఫ్ ఆనర్, చైనా ఇవ్వగా, 2015లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" పురస్కారం అందించి గౌరవించింది.



37) వేద శాఖలపై విస్తృత పరిశోధన చేసిన – మైకేల్ విట్జేల్ 1943

18-7-1943న ఆనాటి జర్మని ఈనాటి పోలాండ్‌లోని స్క్వాబాస్‌లో మైకేల్ విట్జేల్ జన్మించాడు. 1965 నుండి 71 వరకు జర్మనీలో, పాల్ ధీమే, హెచ్ పి స్కిమిట్, కె హాఫ్మన్ జే నార్తన్‌ల వంటి ఉద్దాదుల వద్ద ఇండాలజీ చదివాడు. 1972-73 కాలం లో నేపాల్ లో మీమాంస శాస్త్రాన్ని జనునాద పండిట్ వద్ద అభ్యసించాడు. 1972 -78 మధ్య కాట్మండు లో "నేపాల్ - జర్మన్ మాన్యు స్క్రిప్ట్ ప్రిజర్వేషన్ ప్రాజెక్ట్‌ను, "నేపాల్ రిసెర్చ్ సెంటర్"ను ఏర్పరచాడు. టూబింజేన్, లీడెన్‌లలో పనిచేసి 1986 నుండి హార్వర్డ్‌లో చేస్తున్నాడు. క్యోటో పారిస్ టోక్యోలకు రెండేసిసార్లు విజిటింగ్ ప్రొఫెసర్‌గా వెళ్ళాడు. 1972 నుంచి సంస్కృతాన్ని బోధిస్తున్నాడు.

వేద సంస్కృతంలో ప్రాచీన భారతదేశ చరిత్రలోని మాండలీకాలు, వేదమతాభివృద్ధి భారత ఉప ఖండంలోని భాషాశాస్త్ర పూర్వ చరిత్ర మొదలైన వాటిపై, విస్తృత పరిశోధన

చేసినవాడుగా మైకేల్ విట్జెల్ గుర్తింపు పొందాడు. "ఎలక్ట్రానిక్ జర్నల్ ఆఫ్ వేదిక్ స్టడీస్"కు హార్వర్డ్ ఓరిఎంటల్ సిరీస్‌కు ముఖ్య సంపాదకుడుగా ఉన్నాడు. 1999 నుంచి "స్టడీ ఆఫ్ లాంగ్వేజెస్ ఆఫ్ ప్రి హిస్టరీ" అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నాడు. 2006 నుండి "ఇంటర్ నేషనల్ అసోసియేషన్ ఫర్ కంపారటివ్ మైదాలజి"కి ప్రెసిడెంట్. 2003లో అమెరికన్ అకాడెమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌కు మెంబర్‌గా ఎన్నుకో బడ్డాడు. 2009లో జర్మన్ ఓరియెంటల్ సొసైటీ గౌరవ సభ్యుడయ్యాడు. 2012లో రాసిన "కంపారటివ్ మైదాలజి" గ్రంథం గుర్తింపు వలన హార్వర్డ్ యూనివర్సిటిలో ఫాకల్టి అఫ్ సైన్స్ అండ్ ఆర్ట్స్‌కు కాబట్ ఫెలో గౌరవం 2013లో పొందాడు.

విట్జెల్ ముఖ్య పరిశోధన అతి ప్రాచీనమైన వేదాలపైన వాటి వ్రాతప్రతులు, పారాయణ పద్ధతులపైన, అంతకు పూర్వం లభించని కొత్త ప్రతుల అన్వేషణ చేశాడు. అతను సాధించింది "కథా ఆర్యాంక", ఋగ్వేదాన్ని జర్మన్ భాషలోకి టి గోటేతో కలిసి కొత్తగా తర్జుమా చేశాడు. వేద శాఖల గూర్చి, ఉత్తర భారతం ఆ పై ప్రాంతాలలో వేద సంస్కృతీ వీటి వలన ఎలా వ్యాపించిందీ అనే విషయాలపై విస్తృత పరిశోధన చేశాడు. దీనికోసం వేద మాండలీకాలపై 1989లోను, వేద ప్రామాణ్య అభివృద్ధిపై 1997లో, ప్రాచీన భారతంపై 2003లో పుస్తకాలు రాశాడు. ఇవికాక విస్తృత పరిశోధనతో రాసిన వ్యాసాలూ చాలానే ఉన్నాయి. అందులో "ది అనాలిసిస్ ఆఫ్ ఇంపార్టెంట్ రెలిజియస్ అండ్ లిటరరీ కాన్సెప్ట్స్, ది సెంట్రల్ ఏసియ యాంటి సిడేన్ట్స్, ది మహా భారత, ది కాన్సెప్ట్ ఆఫ్ రి బర్త్, ది లైన్ ఆఫ్ ప్రాజేని (సంతాన రేఖ), సెవెన్ రిషిస్ ముఖ్యమైనవి.

విట్జెల్ మరో గొప్ప పరిశోధన-మధ్యయుగ, ఆధునిక భారత దేశం నేపాల్‌లలో సంప్రదాయాలు భాషాశాస్త్రం, బ్రాహ్మణులు, కర్మ కండలు, రాజ్యాధికారం, ఈనాటి సంస్కృతీ. మరో పరిశోధన వేద గ్రంథాల స్థానీకరణ. ఋగ్వేద, కృష్ణ యజుర్వేద సంహిత, బ్రాహ్మణాల కాలంలో ప్రాచీన భారతదేశ చరిత్ర. కౌరవులది ఢిల్లీ ప్రాంతమే అన్న మరో పరిశోధన. ఇటీవలి కాలంలో విట్జేల్ --ఇండియన్, యూరేషియన్ పురాణాలకు ఉన్న సంబంధం- దీనివలన చారిత్రాత్మక తులనాత్మక పురాణ బంధాలు తెలిశాయి. ఇండస్ లిపిలోని భాషాశాస్త్ర సహజత్వాన్ని ప్రశ్నించాడు. హార్వర్డ్‌లో అనేక అంతర్జాతీయ సెమినార్లు నిర్వహించి ఫలప్రదం చేశాడు. కాలిఫోర్నియా స్టేట్ స్కూల్ చరిత్ర పుస్తకాలలో మార్పులు చేయాలని అమెరికాలోని వేదిక్ ఫౌండేషన్, హిందూ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వాళ్ళు ఒత్తిడి చేస్తే విట్జేల్ నాయకత్వంలో ఒక ఎక్స్‌పర్ట్ పానెల్‌ను వేసి మార్పులపై అధ్యయనం చేయమన్నారు. మధ్యవర్తిత్వం జరిపి కోరిన 58 మార్పులలో 12 మాత్రమే ఒప్పుకొని ఒక అవగాహన కుదిర్చి పుస్తకాలలోని విషయాలు మార్చనక్కర లేదని రిపోర్ట్ ఇచ్చాడు. దీనితో ఆయన హిందువులకు వ్యతిరేకి అని అభాండం వేశారు. 2009లో

ఇండియా చైనాలు పర్యటించాడు. తాను హిందువులకు వ్యతిరేకిని కానని చెప్పుకోవాల్సి వచ్చింది.

38) రామాయణ, భారతాలపై పరిశోధించిన – ఆల్ఫ్ హిల్టే బీటెల్ 1945

కొలంబియాకు చెందిన ఆల్ఫ్ హిల్టే బీటెల్ అమెరికాలోని జార్జి వాషింగ్టన్ యూనివర్సిటిలో రిలీజియన్, హిస్టరీ, హ్యూమన్ సైన్సెస్‌కు ప్రొఫెసర్. పురాతన భారతీయ కావ్యాలైన రామాయణ, మహాభారతాలపై మత సంప్రదాయం, జానపదంలపై పరిశోధన చేశాడు.


బీటెల్ హార్వర్డ్ కాలేజి నుంచి బి ఏ డిగ్రీ పొంది, మతం ముఖ్య విషయంగా, ఇంగ్లీష్‌ను సెకండరీగా తీసుకొని 1959– నుండి 1963 వరకు చదివాడు. 1964 నుండి నాలుగేళ్ళు యూనివర్సిటి ఆఫ్ చికాగో డివినిటి స్కూల్‌లో చదివి హిస్టరీ ఆఫ్ రెలిజియన్‌లో ఎం. ఏ డిగ్రీ తీసుకొని 1973లో పి. హెచ్.డి అందుకొన్నాడు. పరిశోధన వ్యాసంగా "గాడ్స్ హీరోస్ అండ్ కృష్ణ – ఎ స్టేడి ఆఫ్ దిమహాభారత ఇన్ రిలేషన్ టు ఇండియన్ అండ్ ఇండో యూరోపియన్ సింబాలిజం" రాశాడు.

న్యు యార్క్ సిటిలోని సీ బరీ ప్రెస్‌కు 1963 నుండి 64 వరకు ఎడిటోరియల్ అసిస్టంట్‌గా ఉన్నాడు. ఇదే స్థాయిలో హిస్టరీ ఆఫ్ రెలిజియన్స్ జర్నల్‌కూ పని చేశాడు. తర్వాత వాషింగ్టన్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 1981లో ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొందాడు. సారబాన్, విస్కాసిన్ యూనివర్సిటీలలోనూ, దక్షిణ భారత దేశంలోను ఆహ్వానంపై ఉపన్యాసాలిచ్చాడు. 2009 నుండి "ఆక్స్ ఫర్డ్ బిబ్లియోగ్రఫిక్ ఆన్‌లైన్‌కు హిందూ ఇజంపై ఎడిటర్ ఇన్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నాడు. మోతీలాల్ బనారసీ దాస్ పబ్లిషర్‌లకు" ఇండియాస్ సాన్స్క్రిట్ ఎపిక్స్–టెక్స్ట్ అండ్ ట్రడిషన్ సిరీస్‌కు కూడా ఎడిటర్ ఇన్ చీఫ్‌గా ఉన్నాడు.

గుగ్గెన్ హీం ఫెలో షిప్, వుడ్రో విల్సన్ ఫెలో షిప్‌లతోపాటు అనేక పురస్కారాలు అందుకున్నాడు బీటెల్. "లేడీ ఆఫ్ జింజి –సౌత్ ఇండియన్ ద్రౌపది ఫెస్టివల్స్"కు 1988లో డైరెక్టర్. రచనలు– ది రిట్యువల్స్ ఆఫ్ బాటిల్–కృష్ణ ఇన్ ది మహా భారత, ది కల్ట్ ఆఫ్ ద్రౌపది, రీ థింకింగ్ ఆఫ్ ఇండియాస్ ఓరల్ అండ్ క్లాసికల్ ఎపిక్స్, రి థింకింగ్ ది మహాభారత, ధర్మాస్ ఇన్ ఎర్లి హిస్టరీ లా, రెలిజియన్ అండ్ నారేటివ్, రీడింగ్ ది ఫిఫ్త్ వేద (భారత), వెన్ ది గాడెస్ వాస్ ఏ వుమన్–వగైరా.


సంపాదకుడుగా– క్రిమినల్ గాడ్స్ అండ్ డెమన్ డివోటిస్, హెయిర్ ఇట్స్

మీనింగ్ అండ్ పవర్ ఇన్ ఏసియన్ కల్చర్స్, ఈజ్ ది గాడెస్ ఏ ఫెమినిస్ట్? ది పాలిటిక్స్ ఆఫ్ సౌత్ ఏసియన్ గాడేసేస్" గ్రంథాలు వెలువరించాడు.



39) సన్యాసాశ్రమ ధర్మ రచన చేసిన – పాట్రిక్ ఆల్విల్లి 1950

శ్రీ లంకలో పుట్టి ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటి నుండి 1972లో బి ఏ ఆనర్స్ పాసై, సంస్కృత పాళీ, ఇతర భారతీయ భాషాధ్యయనం థామస్ బర్రో, ఆర్ సి జేనర్‌ల వద్ద చేసి, పెన్సిల్వేనియా యూనివర్సిటి నుండి 1974లో పి హెచ్ డి పొంది, యాదవ ప్రకాశుని "యతి ధర్మ ప్రకాశిక"పై దిసీస్ సమర్పించాడు. 1974 నుండి 1991 వరకు బ్లూమింగ్టన్‌లోని ఇండియన్ యూనివర్సిటిలో రిలిజియస్ స్టడీస్ డిపార్ట్‌మెంట్‌లో బోధించాడు. ఆయన అనువదించిన రచనలు– సన్యాస ఉపనిషత్, ఎర్లి ఉపనిషడ్స్, ధర్మ సూత్రాస్, పంచ తంత్ర, బిట్వీన్ ది ఎంపైర్ సొసైటీ అండ్ ఇండియా, ది లా కోడ్ ఆఫ్ విష్ణు, ధర్మ స్టడీస్ ఇన్ ఇట్స్ సమాటిక్, లాంగ్వేజ్ టెక్ట్స్ అండ్ సొసైటీ ఎక్ప్లొ రేషన్ ఇన్ అన్షేంట్ ఇండియన్ కల్చర్ అండ్ రిలీజియన్, Ascetics అండ్ బ్రాహ్మిన్స్ స్టడీస్ ఇన్ ఐడియాలజీస్ అండ్ ఇన్‌స్టిట్యూషన్స్' మొదలైనవి.



40) క్లాసిక్స్ ప్రొఫెసర్–క్రిస్టఫర్ మిన్కోవ్ స్కి 1950

క్రిస్టఫర్ జాన్ మిన్కోవ్ స్కి అమెరికా దేశ విద్యావేత్త. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో సంస్కృత బోడేన్ ప్రొఫెసర్. గిల్మన్ స్కూల్‌లో చదివి హార్వర్డ్ కాలేజిలో ఇంగ్లీష్ అధ్యయనం చేసి, ఢిల్లీ యూనివర్సిటి నుంచి 1976లో హిందీలో డిప్లమా పొంది, హార్వర్డ్‌కు తిరిగొచ్చి, మాస్టర్ డిగ్రీ అందుకొన్నాడు, సంస్కృతం, ఇండియన్ స్టడీస్‌లో 1986లో పి హెచ్ డి తీసుకొని ఆక్స్‌ఫర్డ్ వుల్ఫ్సన్ కాలేజిలో రిసెర్చ్ చేయటానికి ముందు అయోవా, బ్రౌన్ యూనివర్సిటీలలో విద్యాబోధన చేశాడు.

1989 నుంచి 2006 మధ్య కార్నెల్ యూనివర్సిటీలో బోధన గరపి, ఏషియన్ స్టడీస్ అండ్ క్లాసిక్స్‌కు ప్రొఫెసర్ అయ్యాడు. 2005లో ఆక్స్‌ఫర్డ్‌లో బోడేన్ ప్రొఫెసర్

ఆఫ్ సాంస్క్రిట్ అయ్యాడు. దీనితోబాటు ఆక్స్ఫర్డ్‌లోని బాలియాల్ కాలేజి ప్రోఫెస్సోరియాల్ ఫెలో కూడా అయ్యాడు.

"ప్రీస్ట్ హుడ్ ఇన్ ఎన్శేంట్ ఇండియా" అనే గ్రంథాన్ని 1991లో రాసి ప్రచురించాడు. వేదమతం, సాహిత్యం, మోడరన్ ఇంటలేక్చువల్ హిస్టరీ ఆఫ్ సదరన్ ఏసియాలపై చాలా వ్యాసాలూ రాశాడు.

41) జనజీవితంపై సంస్కృత పాత్ర గ్రంథ రచయిత - షెల్డన్ పొలాక్ 1950

హార్వర్డ్ యూనివర్సిటీలో చదివి, గ్రీక్ క్లాసిక్స్‌లో 1971లో అండర్ గ్రాడ్యుయేట్ 73లో మాస్టర్స్ డిగ్రీలు 75లో సంస్కృతం ఇండియన్ స్టడీస్‌లో పి హెచ్ డిపొందాడు షెల్డన్ పొలాక్. కొలంబియా యూనివర్సిటీలో ఇప్పుడున్న స్థానానికి ముందు అయోవా యూనివర్సిటిలో చికాగోలో సంస్కృత ప్రొఫెసర్‌గా పని చేశాడు. "సాంస్క్రిట్ నాలెడ్జ్ సిస్టం ఆన్ ది ఈవ్ ఆఫ్ కలోనియనిజం" ప్రాజెక్ట్‌పై పని చేశాడు. ఈ ప్రాజెక్ట్‌లో ఇగాల్ బ్రానేల్, కిస్టఫర్ మింకో విస్కీ మొదలైన హేమా హేమీలున్నారు. "హిస్టారికల్ సోర్స్ బుక్ ఇన్ క్లాసికల్ ఇండియన్ దాట్" అనే మూడు ధారావాహికలకు సంపాదకత్వం వహించి తాను "రస" విషయంపై రాశాడు. క్లే సాంస్క్రిట్ లైబ్రరి పత్రికకు ఎడిటర్‌గా ఉన్నాడు. "మూర్తి క్లాసికల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా"కు వ్యవస్థాపక సంపాదకుడు.

సంస్కృత గ్రంథాల చరిత్ర, వ్యాఖ్యానంపై పరిశోధన చేశాడు. "ఆస్పె క్ట్స్ ఆఫ్ వెర్సిఫికేషన్ ఇన్ సాంస్క్రిట్ లిరిక్ పోయెట్రి"పై సిద్ధాంత వ్యాసాన్ని హార్వర్డ్ యూనివర్సిటిలో డేనియల్ హెచ్ హెచ్ ఇంగాల్స్ పర్య వేక్షణలో రాశాడు. 2006లో "ది లాంగ్వేజ్ ఆఫ్ గాడ్స్ ఇన్ ది వరల్డ్ ఆఫ్ మెన్" అనే గ్రంథం రాసి అందులో సంస్కృతం మేధావి వర్గం, సంస్కృతులపై ఎలాంటి పాత్ర నిర్వహించిందో కూలంకషంగా చర్చించాడు. తాను రాసిన "డీప్ ఓరిఎంటలిజం"లో యూరపియన్ ఇండాలజిస్ట్‌లు, బ్రిటిష్ కలోనియ లిస్టు లు ముందుగా అప్పటికే సంస్కృతం లో ఉన్న అణచి వేయబడినవర్ణ వ్యవస్థ నిర్మాణాలనుబాగా ప్రచారం చేశారని గుర్తించి వీటికి "ప్రి ఓరియెంటలిస్టు ఓరియెంట లిజం, ప్రి కలోనియం ఓరిఎంటలిజం, ఏ ప్రిఫారం ఆఫ్ ఓరిఎంటలిజం" అని పేర్లు పెట్టాడు. అతని దృష్టిలో సంస్కృతం ఆధునికల కాలానికి ముందు భారత దేశంలో ప్రజావ్యవహారాలలో బాగా ఆధిపత్యం వహించింది. సంప్రదాయ భారత దేశంలోను, బ్రిటిష్ కాలనీలలో లేక జర్మన్ నేషనల్ సోసైటీలలోని తన విద్యార్థుల మధ్య ఆధిపత్య పాత్ర వహించింది. పూర్వపు యూరో సెంట్రలిజం, యూరోపియన్ ఎపిస్టమొలాజికల్


హేజిగామి"లు విద్వాంసులను దక్షిణ ఆసియా జీవితం పై ఉన్న కేంద్ర లక్షణాలను అధ్యయనం చేయటానికి అడ్డుపడ్డాయి అన్నాడు పొలాక్. అతని భావనలో పోస్ట్ ఓరిఎంటలిస్ట్ ఇండాలజీ త్రవ్వి, వేరు చేసి, విశ్లేషించి, సిద్ధాంతీకరించి అప్పుడు సంప్రదాయ ఇండియాలో పలురీతుల ఆధిపత్యాలపై మాట్లాడాలి.

1993లో పొలాక్ రాసిన "రామాయణ అండ్ పొలిటికల్ ఇమాజినేషన్ ఇన్ ఇండియా" పుస్తకంలో బాబ్రి మసీదు విధ్వంసం, అయోధ్యలో జాతి వైరంలను తెలియజేశాడు. రామాయణానికి రాజకీయ సాంకేతికాలకు సంబంధం ఉందని అన్ని సద్గుణాలకు రాముడు ప్రతీక అయితే దుర్గుణాలకు రావణుడు ప్రతీక అని అన్నాడు. Pollock calls the Ramayana fundamentally a text of "othering" as outsiders in the epic are "othered" by being represented as sexual, dietetical, and political deviants. Ravana, is not only "other" due to his polygyny but is presented as a tyrant. Similarly, he states that the rakshasas (demons) of the poem can be viewed from a psycho-sexual perspective to symbolise all that the traditional Sanskritic Indian might desire and fear. He contrasts the othering in the Ramayana with the Mahabharata which not only has no othering, but in fact has "brothering" due to the shared identity of the antagonists.

హిందుత్వ ప్రచారకులైన విశ్వ హిందు పరిషత్, బి జే పి వలన సంస్కృతానికి ప్రమాదం ఉందని 2001లో "ది డెత్ ఆఫ్ సాంస్క్రిట్" పుస్తకం రాశాడు. కాశ్మీర్‌లో 12వ శతాబ్దంలో, 16వ శతాబ్దంలో విజయనగర రాజ్యంలో, 17వ శతాబ్దంలో వారణాసిలో సంస్కృతంలో వచ్చిన మార్పులను అధ్యయనం చేసి సంస్కృతం మృత భాష అయిందని సృజన తగ్గిందని అన్నాడు. దీనిపై కోర్ట్‌కు వెళ్ళారు. అతనిని మూర్తి క్లాసికల్ లైబ్రరీ నుంచి తొలగించమని పిటీషన్ వేశారు. దీన్ని తిరస్కరిస్తూ రోహన్ మూర్తి షెల్డన్ పొలాక్ ఇక్కడే ఉంటాడని, ఉత్తమ భాషకు ఉత్తమ సేవకుని వదులుకోమని స్పష్టం చేశాడు.

పొలాక్ రెండు మోనోగ్రాఫులు మూడు సంపాదకత్వ గ్రంథాలు, అయిదు అనువాదాలు, 10 వ్యాసాలూ రాశాడు.

పొలాక్‌కు ఆంద్రూ మిల్లాన్ "డిస్టింగ్విషెడ్ అవార్డ్" ఇచ్చారు. ఎందరో విద్యార్థులు ఆయన వద్ద చదివి పైకొచ్చారు.



42) డచ్-కెనెడియన్ స్కాలర్ - రాబర్ట్ జే. జిడెన్ బాస్ 1957

1957లో కెనడాలోని టోరేంటోలో జన్మించిన రాబర్ట్ జే జిడేన్ బాస్ డచ్ కెనెడియన్ స్కాలర్ ఇండియన్ ఫిలాసఫీ, ద్రవిడియన్ స్టడీస్‌లో డాక్టరేట్ డిగ్రీ పొంది, నెదర్ లాండ్స్‌లోని యూట్రెక్ట్ యూవర్సిటి నుంచి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ సాధించి, సౌత్ ఆసియా ఇన్‌స్టిట్యూట్‌లో, జర్మనీలోని హీడెల్ బెర్గ్ యూనివర్సిటిలలో ఇండియన్ లాంగ్వేజెస్ అండ్ రెలిజియన్స్ చదివాడు. హీల్డల్ బెర్గ్ వర్సిటిలో సంస్కృతం బోధించి, తర్వాత ఇండియాలో మద్రాస్ యూనివర్సిటిలో జైనం బోధించాడు. తరువాత కెనడాలోని టోరేంటో యూనివర్సిటిలో సంస్కృతం, బౌద్ధం, దక్షిణాసియా భాషలు బోధనా చేశాడు. సమకాలీన కన్నడ ఫిక్షన్‌పై డాక్టోరల్ దిసీస్ రాసిన మొట్టమొదటి వెస్ట్రన్ స్కాలర్ రాబర్ట్ జిడేన్ బాస్.

కోఎన్రాడ్ ఎలిస్ట్, యెన్ ఎస్ రాజా రాం లు ప్రచారం చేసిన "ఆర్యన్ ఇన్వేజన్ దీరీ"ని పూర్తిగా వ్యతిరేకించాడు. అమెరికన్ ఓరి ఎంటల్ సొసైటీ జర్నల్‌కు చాలా విలువైన వ్యాసాలు రాశాడు. కన్నడ సాహిత్యంపై సంపూర్ణ పాశ్చాత్య చరిత్రను రాశాడు. కన్నడ సాహిత్యాన్ని జర్మన్, ఇంగ్లీష్ భాషలలోకి అనువదించాడు. సంస్కృతంలో ఉన్న ద్వైత వీరశివ, జైన రచనలను ఆంగ్లంలోకి తర్జుమా చేశాడు. దాదాపు 20 ఏళ్ళ నుండి కర్ణాటకలోని మైసూర్‌లో ఉంటున్నాడు.

(43) ద్వితీయ భాగం

విదేశాలలో సంస్కృతాధ్యయనం

1) కెనడా - 1996-2001

అశోక్ అక్లుజ్ కర్ - వాన్కూవర్‌లోని యూనివర్సిటి ఆఫ్ బ్రిటిష్ కొలంబియాలో ఏషియన్ స్టడీస్ డిపార్ట్‌మెంట్‌లో రిసెర్చ్ స్కాలర్. భర్తృహరి, ఆయన వ్యాఖ్యాతలపై పరిశోధన చేశాడు. కకెనడలో సంస్కృతంపై పరిశోధన చేశాడు. ముక్తాక్ అక్లుజ్ కర్ -భర్తృహరి పునరావృత్తులుపై పరిశోధన చేశాడు. విద్యుత్ అక్లుజ్ కర్-సంత్

సంప్రదాయంపైనా, లియోనా ఆండర్సన్–హిందూమతం పండుగలు, ఎ. డబ్ల్యు. బార్బర్–దక్షిణ తూర్పు ఆసియా బౌద్ధంపైనా, మందాక్రాంత బోస్–సంస్కృత సాహిత్యంలో నృత్యం, జాన్ బ్రెజినిస్కి–కృష్ణభక్తి, విత్ బుబెనిక్–సంస్కృతం–అపభ్రంశ సంబంధాలు, వి.కృష్ణచారి–సంస్కృత విమర్శ, ఆంద్రే కొట్యూర్–హరివంశం భారతంలో భాగం, గిల్లెన్ బ్రెండాన్ – సంస్కృత భాషా శాస్త్రం–ఫిలాసఫీ, రిచర్డ్ హేయస్–ధర్మాకృతి రాసిన ప్రమాణ వార్తిక స్వ వృత్తి,క్లాస్ క్లోస్టర్మేర్–మాధవాచార్య కృత శంకర దర్శనం, రోజేర్ మార్కో రేల్లీ–అద్వైత వేదాంత, టిఎస్ రుక్మణి–అద్వైత వేదాన్త, భక్తి, యోగ, అరవింద్ శర్మ–శంకర ఆన్ స్థిత ప్రజ్ఞ,బ్రజ్ మోహన్ సిన్హా–హిందూమతం– గీత, శ్రీనివాస్ తిలక్–మహాభారతం, – వ్యాకరణం, నాటకీయత, అలంకార శాస్త్రం, ఎ.కే. వార్డర్–కావ్య, పాళీ, బౌద్ధంలపై పరిహోధనలు చేసి పుస్తకాలు ప్రచురించారు.

2) క్రోషియా

18వ శతాబ్దంలో పాలినాస్ ఆన్ పిలువబడే ఫిలిప్ వేస్దిన్–1748–1806 మొదటి సంస్కృత గ్రామర్ "సిధారుబం సేయు గ్రమాటికా సాంస్కర్దమికా" 1790లో రాసి రోమ్‌లో ప్రచురించాడు. 19వ శతాబ్దిలో క్రోషియన్ ఫైలాలజిస్టులు ఓల్డ్ స్లావోనిక్ మరియు సంస్కృతాలను రిసెర్చ్ కోసం ఎన్నుకున్నారు. జాగ్రెబ్ యూనివర్సిటిలో మొదటి బోధనాంశంగా సంస్కృతం ఉండేది. 1959లో ఇండాలజీ పీఠం ఏర్పడి, స్వెటోజర్ పెట్రోవిక్ కంపారటివ్ లిటరేచర్ ప్రొఫెసర్ అయ్యాడు. మొదటి ఇండాలజీ ప్రొఫెసర్ రాడోస్లావ్ కాటికిక్‌తో కలిసి ఇండియన్ స్టడీస్ కర్రిక్యులం తయారు చేశాడు. తర్వాత ఫిలాసఫీలో ఇండియన్ ఫిలాసఫీ శాఖ ఏర్పడి, కంపల్సరి చేశారు. ఇండియన్ ఫిలాసఫీకి మొదటి ప్రోఫేసర్ సేదోమిన్ వేల్జాకిక్. తర్వాత శ్రీలంక వెళ్లి బౌద్ధ సన్యాసి అయి చాలా రాశాడు. ఆయన శిష్యురాళ్ళు డా. రాదా ఇవేకోవిక్, ఇండియన్ ఫిలాసఫిపై చాలా రాసింది. కాటికిక్ తర్వాత ఆయన శిష్యురాలు డా. మిల్కా జాక్ పింహోక్ ప్రోఫెసర్ అయి, వేదిక్ గ్రామర్‌పై పరిశోధనలు చేయించింది. కాటికిక్ శిష్యురాలు ప్రొఫెసర్ డ్వార్కా మాటిసిక్ సంస్కృత ఇతిహాసాలు కావ్యాలపై అభిరుచి చూపింది. చాలా విలువైన రిసెర్చ్ పేపర్లు రాసి ప్రచురించింది. తంత్రాఖ్యాయిక, ఉభయాభిసారికలకు క్రోషియన్ భాషానువాదం చేసింది. ప్రస్తుత ప్రొఫెసర్ మిస్లావ్ జేజిక్ భగవద్గీత, ఋగ్వేద మంత్రాలపై పరిశోధన చేశాడు. ఇటీవలే ఉపనిషత్‌లకు అనువాదం రాసి ప్రచురించాడు. సారా గోంక్ మొకానిన్ భారతీయ సాహిత్యంపై ఎన్నో వ్యాసాలూ రాసింది. నాట్యంపై రిసెర్చ్ చేసింది. మృచ్ఛకటిక నాటకం అనువాదం చేసి ప్రదర్శించింది. జేరాన్ మిసురాక్ ఈమధ్యే మేఘదూత కావ్యాన్ని భగవద్గీతనూ అనువాదం చేసింది.

1874నుంచి క్రోషియాలో సంస్కృత బోధన జరుగుతోంది. యూనివర్సిటి ఆఫ్ జాగ్రెబ్ అతిముఖ్యమైన సంస్కృత గ్రంథాల అనువాదం జరిగింది. పెరో బుడామిని– కాళిదాస శాకుంతలం, భేతాళపంచ వింశతికలను క్రోషియన్ భాషలోకి అనువదించాడు. థియేటర్‌లలో సంస్కృత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. 1895లో మృచ్ఛకటిక నాటకాన్ని వసంత సేన పేరుతో జాగ్రెబ్‌లో ప్రదర్శించారు. 1897లో శాకుంతలం ప్రదర్శించారు.

3) ఫ్రాన్స్

ఫ్రెంచ్ జెసూట్ మిషనరీ జీన్ ఫ్రాన్కోసిస్ పాన్స్ 1698 నుండి ఇండియాలో బెంగాల్‌లో ఉండి బోపదేవ్ వ్యాకరణం ద్వారా సంస్కృతం అధ్యయనం చేశాడు. సంస్కృత గ్రామర్‌ను సగం లాటిన్ సగం ఫ్రెంచ్ భాషలో రాశాడు. అమరకోశం లాటినీకరించాడు. సంస్కృత బెంగాలీ భాషలలో ఉన్న 250 తాళపత్ర గ్రంథాలు సేకరించి పారిస్‌లోని కింగ్ లైబ్రరీకి పంపాడు. మరో జెసూట్ మిషనరీ ఫ్రాంకోయిస్ కోర్డాక్స్ సంస్కృత భాషకు, యూరోపియన్ భాషలకు ఉన్న సంబంధంపై శోధించి గొప్ప వ్యాసాలూ రాశాడు. యాన్క్విటిల్ దుపెరాన్ 1731–1805 హిందూ, పార్సీ గ్రంథాల అధ్యయనం కోసమే ఇండియా వచ్చాడు. చాలా ఏళ్ళు ఉండి జెండ్ అవస్తా, ఉపనిషత్తులను లాటిన్ అనువాదం చేశాడు. తర్వాత దారా షికో రాసిన పర్షియన్ కావ్యాన్ని కూడా అనువాదం చేసి 1802–03లో ప్రచురించాడు. ఇతడి ప్రభావం చాలా ఎక్కువ.

కాలేజ్ డీ ఫ్రాన్స్‌లో సంస్కృత పీఠం 1814లో ఏర్పడిన తర్వాత ఫ్రాన్స్‌లో సంస్కృతాభిరుచి పెరిగింది. యూరప్‌లో ఏర్పడిన మొదటి పీఠం ఇదే. ఏ ఎల్ చేజి పోన్స్ గ్రామర్ ద్వారా సంస్కృతం నేర్చి, 1830లో బెంగాలి భాషలో ఉన్న కాళిదాసు శాకుంతలంను అనువదించి ప్రచురించాడు. ఇతడి తర్వాత యూజీన్ బర్నొఫ్ 1801–1852 శాస్త్రీయంగా సంస్కృత అధ్యయనంపై దృష్టిపెట్టాడు. హిందూ బౌద్ధ గ్రంథాలను అధ్యయనం చేయించాడు. భాగవత పురాణంకు ఫ్రెంచ్ అనువాదం చేసి ప్రచురించాడు. సంస్కృత బౌద్ధ గ్రంథం "సద్ధర్మ పుండరీక సూత్రా"ను అనువదించాడు. రెండు శతాబ్దాలకాలం లో సంస్కృత వాఙ్మయం అంతా ఫ్రాన్స్‌వారు అధ్యయనం చేసి తమ భాషలోకి అనువదించుకొన్నారు.

1663లో స్థాపించబడిన మరో విద్యాకేంద్రం అకాడెమి ఆఫ్ ఇన్స్క్రిప్షన్స్ అండ్ హ్యుమానిటీస్‌లో 55మంది పరిశోధనలు చేశారు. ప్రాథమిక స్థాయి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు సంస్కృత బోధన జరిగింది. ఋగ్వేదంపై కూలంకషంగా పరిశోధన జరిగింది. లియాన్ యూనివర్సిటిలో మహాభారతంపై విస్తృత పరిశోధనలు చేశారు.

మూడవ విద్యాకేంద్రం ఈకోల్‌లో 1868లో ఏర్పడిన "ప్రాక్టికల్ స్కూల్ ఫర్ హయ్యర్ స్టడీస్" సార్వత్రిక విద్యకు ద్వారాలు తెరిచి మహోపకారం చేసింది. హిస్టరీ, ఫైలాలజి, రిలీజియన్‌లకు అధికప్రాధాన్యమిచ్చింది. తాంత్రికం శైవం, వ్యాకరణ మీమాంస, న్యాయ అలంకార శాస్త్ర సాంఖ్య యోగ ఆయుర్వేదాలకు విశేష ప్రాముఖ్యత నిచ్చింది. సంస్కృత గణితాధ్యయనంపై అభిరుచి కల్పించింది. పతంజలి మహాభాష్యానికి వ్యాఖ్యానం రాసిన సాంప్రదాయ మహా విద్యావేత్త ఎం.ఎస్. నరసింహాచార్య వద్ద సిల్వేనియాన్ ఫిల్లిజోట్ వ్యాకరణం అభ్యసించాడు. మహాభాష్యంలోని ప్రదీప, ఉద్యోత అనే రెండు భాగాలకు అనువాదం రాసి ప్రచురించాడు. శైవ ఆగమాలకూ అనువాదాలు చేశారు. మధ్యయుగానికి చెందిన "సోమ శంభు పద్ధతి"ని హెలెన్ బ్రన్నార్ లాకక్స్ కృషితో వెలువడింది. మరోముఖ్యమైన సంస్థ– నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రిసెర్చ్" ఏర్పడి అన్ని సైన్స్ విషయాలపై రిసెర్చ్‌కు అవకాశం కల్పించింది. సంస్కృత అధ్యయనానికీ అవకాశం కల్పించింది. ఈవిధంగా ఫ్రాన్స్ దేశం సంస్కృత అధ్యయనానికి అన్ని విధాలా తోడ్పడి అగ్రభాగాన నిలిచింది.

4) జర్మని

జర్మనీ దేశంలో సంస్కృతంపై అభిమానం 19వ శతాబ్ది ప్రారంభంలో క్లాసిక్ రచయిత జే. డబ్ల్యు. వాన్ గోథేతో ప్రారంభమై, జే బి హెర్డర్‌తో స్థిరపడింది. వాన్ షెలేగల్ అనే హంబోల్ట్ ఇండియన్ స్టడీస్‌కు పీఠాలను 1818లో బాన్, 1821లో బెర్లిన్, 1826లో కీన్స్ బెర్గ్ యూనివర్సిటీలలో నెలకొల్పటంతో గొప్ప ప్రోత్సాహం లభించింది. యూనివర్సిటీలలో సంస్కృత విద్యాబోధన 2001లో ప్రారంభమైంది. రాజకీయాలు, ప్రోత్సాహం లేకపోవటం నిధులు సమకూరకపోవటం ఇబ్బందులు కల్పించాయి. తర్వాత కొన్ని పీఠాల తొలగింపు కూడా జరిగింది.

బెర్లిన్‌లో "వశిష్ట ధర్మ సూత్ర" రూపు దాల్చుతోంది. లేఖా పద్ధతి తయారౌతోంది. జైమినీయ బ్రాహ్మణం ముద్రింప బడింది. హిదూ దేవతారాధనపై పరిశోధనలు జరిగాయి. బోఖంలో శ్రౌత సూత్రాలుపై పరిశోధన జరిగింది. బాన్‌లో భారతీయ పంచాంగ గణనంపై పరిశోధన జరిగింది. చాళుక్యుల కాలంనాటి బ్రాహ్మణాలు, కంబోడియా శాసనలలో సంస్కృతం, బౌద్ధసంస్కృతంలపై పరిశోధనలు జరిగాయి. ఫ్రాంక్ ఫర్ట్‌లో సంస్కృత రచనలన్నీ డిజిటలైజ్ చేయటం జరిగింది. ఫ్రీ బర్గ్‌లో పాకిస్తాన్ శిలాశాసనాలపై, కావ్యాలలో, త్రిపిటకాలపై సంస్కృతంపై, అనర్ఘ రాఘవం అనువాదం, గిలిగిత్ వ్రాతప్రతులుపై పరిశోధన జరుగుతోంది. గోట్టేన్ బెర్గ్‌లో శ్రీలంకలో సంస్కృతం, సర్వాస్తి వాదం, మహాపరి నిర్వాణ సూత్రం ప్రచురణ, బౌద్ధ గ్రంథాలపై సంస్కృత నిఘంటువు,

ఉత్పత్తి ప్రకరణ ప్రచురణ జరిగాయి. హాం బర్గ్‌లో గ్రంథాల పరిరక్షణ జరిగింది రఘు వంశం, న్యాయ వైశేషికపై పరిశోధన జరిగింది. హీడేల్ బెర్గ్‌లో ఒరిస్సాలో మహిమా ధర్మం ఉద్యమం, సంస్కృత సింటాక్స్, పశుపతి నాథ దేవాలయంలో పూజారుల సంఘర్షణలపై అధ్యయనం చేశారు. కీల్‌లో హరి వంశంపై, భట్టికావ్యంలో పదవ సర్గ, ప్రాచీన భారత, గ్రీక్ ఫిలాసఫీలలో విభేదాలు, లేప్జిగ్‌లో ప్రాకృత కావ్యాలు ఖాట్మండులోని స్వయంభూ చైత్య వేదసూక్తులు, కౌటిల్య అర్ధశాస్త్రంపై గొప్ప పరిశోధనలు జరిగాయి. మైంజ్‌లో ఋగ్వేదం శాకుంతలం పైనా, పంచతంత్ర అధ్యయనం చదరంగ చరిత్ర, కాళిదాస కవిత్వంలో రూపక శోభ. మార్బర్గ్‌లో టిబెట్‌లోని సంస్కృత గ్రంథాలు, ఆర్యసూర జాతకమాలలో వేదాంత విషయాలు, కావ్యాదర్శం, మహా సంవరతుని కథలపై రిసెర్చ్ జరిగింది. మ్యూన్ చెన్‌లో సంస్కృత నాటకాలు, జైనం భారతీయ క్రీడలు, కాలచక్రం, మృత్యు వనానలపై పరిశోధనలు జరిగాయి. మ్యూన్ స్టర్‌లో సర్వాస్తివాదం, శంకర, వేదసాహిత్యం ట్యూ బింగెన్‌లో సంస్కృత నాటక శాలలుపై, వ్యూర్జ్ బర్గ్‌లో వేద వచన గ్రంథాలుపై విశిష్ట పరిశోధనలు జరిగాయి.

5) హంగేరి

బుడాపెస్ట్‌లోని రొట్వోస్ లోరాండ్ యూనివర్సిటి ఇండో యూరోపియన్ లింగ్విస్టిక్స్ డిపార్ట్ మెంట్‌లో సంస్కృతంలో నాలుగేళ్ళ ఎం. ఏ. క్లాసులు ప్రారంభించారు. 1995లో బోధనకు అంతరాయం కలిగింది. రీడర్ పోస్ట్ తీసేశారు. యూనివర్సిటి ఆఫ్ స్వేజ్డ్‌లో ప్రాచీన హిస్టరీ శాఖలో అడ్వాన్సేడ్ సంస్కృత ప్రాథమిక క్లాసులు నిర్వహించారు. మత గ్రంథాల అధ్యయనం చేయించారు. బుడాపెస్ట్‌లోని టాన్ కపూజా అంటే ధర్మద్వారం కాలేజిలో సంస్కృత కోర్సుల బోధన జరిగింది. బుద్ధిష్ట్ కాలేజి సంస్కృత ఉపాధ్యాయుడు టైబార్ కోర్ట్ వెలేసి పైకాలేజిలో ప్రాక్టికల్ సంస్కృత గ్రామర్ బోధించాడు. ప్రపంచ సంస్కృత సమ్మేళనాలు నిర్వహించారు. ప్రొఫెసర్ జోజేఫ్ వెక్రేడి వాల్మీకి రామాయణంకు అశ్వ ఘోషుని బుద్ధచారితంకు హంగేరియన్ భాషానువాదం చేశాడు. బౌద్ధ గ్రంథాలు జాతక, ధమ్మపదలకు అనువాదం జరిపాడు. మానవ ధర్మశాస్త్ర, దశకుమార చారిత్రలకు జూడిత్ ఫీయర్ అనువాదాలు రాశాడు. నాగార్జునుని రత్నావళికి మూల మధ్యమకారికకు ఫెరెంక్ రుజ్సా అనువాదాలు రాశాడు. బ్రహ్మసూత్ర శంకర భాష్యానికి అనువాదం జరిగింది. ప్రొఫెసర్ గూలా వోజ్టిల్లా మను ధర్మశాస్త్రంలోని ఏడవ అధ్యాయంపై పరిశోధన పత్రం రాశాడు. కృషి శాస్త్రను ప్రచురించాడు. కృషి సమయ నిర్ణయం రాశాడు. ఇండో ఆర్యన్ భాషలపై పరిశోధనలు జరిగాయి. “గోధూమ” అనేమాట అనేక ఇండో యూరోపియన్ భాషలలోకి చేరింది. ప్రస్తుతం కామశాస్త్రం, దామోదర గుప్తుని కుట్టానీ

మాటంలపై పరిశోధనలు జరుగుతున్నాయి. అనేక జర్నల్స్ కూడా సంస్కృత వ్యాప్తికి సహకరిస్తున్నాయి.

6) ఇండోనేషియా

క్రీశ 1-4శతాబ్దాల మధ్య ఇండోనేషియాలో భారతీయ రాజుల పాలన జరిగింది. కంబూజ అని నేడు పిలువబడుతున్న కాంభోజలో శ్రీమార, కౌండిన్య, సుమత్రలో శ్రీ విజయ, జావా, బాలీలలో శైలేంద్ర వంశాలు పాలించాయి. రామాయణ భారతాలలో బౌద్ధ గ్రంథాలలో దీవులమధ్య సాహస కృత్యాల వర్ణన కనిపిస్తుంది. నౌకా వాణిజ్యం చేసేవారిని సార్థ వాహులన్నారు. వేణు పథ, అజపథ, మేష పథ మార్గాలలో వీరు ప్రయాణించారు. గుణాఢ్యుని బృహత్కథలోనూ ఈ విశేషాలున్నాయి. ఇక్కడి వాల్మీకి రామాయణంలో సీత జాడకోసం వినత అనే సైన్యాధికారి ఇక్కడికి వచ్చింది. సుగ్రీవుడు ఫసిఫిక్ దీవుల గురించి బాగా వర్ణించి చెప్పాడు.

ఫసిఫిక్ సముద్రంలో చెల్లాచెదరైన దీవులు ఇండియా గ్రీక్ చైనా అరేబియా దేశాలవారివే. పురాణవర్మ 4వ శతాబ్దిలో జావాను పాలించిన శాసనం ఉంది. మధ్యజావాలో బుకీర్ హిల్స్‌పైన ఉన్న పూతికేశ్వర శివాలయంలోని 12 సంస్కృత శ్లోకాల శిలాశాసనంపై జావా-హిందూ సామ్రాజ్య వివరాలున్నాయి. కథ ద్వీపం అనే మలేషియాలో సన్నాహ రాజు పాలన ఉండేది. మతారం కదిరి, సింహసారి, మజాపహిత్ వంశాల పాలన క్రీ.శ 732 నుంచి 1486 వరకు జరిగింది.

ఇవాల్టి ఇండోనేషియా అంటే 3200 కిలోమీటర్లు తూర్పు పడమరలలో, 1800 కిలోమీటర్లు ఉత్తర దక్షిణాలలో వ్యాపించిన 13677 దీవుల సముదాయం. 16శతాబ్దాల హిందూపాలన తరవాత జావా ముస్లిం రాజ్యం, ఆ తర్వాత డచ్ రాజ్యమైంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటిష్ ఆ పిమ్మట జపనీయుల కిందకు వచ్చింది. సుకర్నో నాయకత్వాన హత్తా తోడ్పాటుతో 17-8-1945 స్వతంత్ర దేశమైంది. అయితే సాంస్కృతికంగా పూర్వవిదానాన్నే అవలంబించి అభివృద్ధి చేశాడు సుకర్నో. జావారాజులు పొడవైన సంస్కృత బిరుదులే ఇష్టపడ్డారు. శాసనాలు సంస్కృతంలోనే రాయించారు. హరిసేంది సముద్రగుప్త ప్రశస్తికి విశేష ఆదరణ ఉండేది. వందలాది సంస్కృత శాసనాలున్నాయి. జావా హిందూ రాజులు సంస్కృతం స్థానిక మలయన్ అనే జావి కలిసిన భాష “కివి” భాషను ప్రోత్సహించారు.

ఇండోనేషియా సాహిత్యం కాకవీన్ అంటే సంస్కృత కావ్య సాహిత్యం, కిడుంగ అంటే అపభ్రంశ సంస్కృతం జేగూరితాన్ అంటే స్థానిక జానపద సాహిత్యంగా కనిపిస్తుంది. సంస్కృత కావ్యాలన్నీ రామాయణ భారత ఇతిహాసాలు జావా భాషలోకి అనువాదం

పొందాయి. సంస్కృత నీతిశాస్త్రం, రాజనీతి శాస్త్రాలు కూడా అనువాదం పొందాయి. కామశాస్త్రం స్మరతంత్రంగా అనువాదమైంది. సంస్కృత బాలినీస్ అనుబంధం పెరిగింది. కాళిదాస కావ్యాలన్నీ అనువాదం పొందాయి. తత్వశాస్త్రం "తుతూర్"గా అనువాదమైంది. హిందూ పండుగలు వైభవంగా నిర్వహిస్తారు. విమాన యాన సంస్థలో గరుడ విమానాలున్నాయి. శివుడిని దాలెం, విష్ణువును పూసే, బ్రహ్మను దేశే, పితరను దద్యా, దేవాలయం పురగా పిలుస్తారు. బాలిలో సంస్కృత విద్యాలయాలు రిసెర్చ్ కేంద్రాలున్నాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిందూ ధర్మ ఏర్పడింది. సింగరాజలో వ్రాతప్రతుల లైబ్రరి ఉంది. బాలి రాష్ట్ర ప్రభుత్వం ఉదయన యూనివర్సిటి నెలకొల్పింది. మహాసరస్వతి యూనివర్సిటి సిటీ మధ్యలో ఉంది. వైస్ చాన్సలర్ సంస్కృత పండితుడైన మిస్టర్ తాంబ.

7) మెక్సికో

మెక్సికోలో సంస్కృత అధ్యయన ప్రారంభానికి నాంది పలికినవాడు అస్సాంకు చెందిన ప్రొఫెసర్ హేరంబలాల్ గుప్త. ఈయన ఇంగ్లాండ్‌లో ఉండి భారత స్వాతంత్ర్య సమరం నడిపాడు. జర్మని అమెరికాలలో సీక్రెట్ స్పై సర్వీస్‌లో పనిచేశాడు. 1927లో అమెరికాలో అరెస్టయి విచారణ ఎదుర్కొని, అక్కడినుంచి తప్పించుకొని మెక్సికో సరిహద్దు చేరగా అక్కడి రైతులు అతడు చాలా నీరసంగా ఉండటం గమనించి కాపాడారు. అత్యంత పేదరికంతో మెక్సికో సిటీ చేరి, మెక్సికో యూనివర్సిటిలో సంస్కృత బోధనకు కుదిరి 17ఏళ్ళు 1930–47 పనిచేశాడు. ఆన్త్రోపాలజిస్ట్ అయిన గుప్త మెక్సికో సంస్కృతంపై అభిరుచి కలిగించి సంస్కృత జ్యోతి వెలిగించాడు. మెక్సికోలో రాజకీయ శరణార్థిగా ఉంటూ అక్కడి అమ్మాయినే పెళ్ళాడి, చనిపోయేనాటికి 3లక్షల మెక్సికన్ పిసోస్ ధనంతో బాగా సంపన్నుడయ్యాడు. ఇదంతా విడాకులు పొందిన భార్యకు దక్కింది. ఆయన అస్తికలు మాత్రం ఇండియాకు పంపారు.

1963లో ప్రొఫెసర్ లేసిడిరో లాంగ్ గుప్తా స్థానంలో సంస్కృతం బోధించి 1968లో చనిపోయాడు. తర్వాత నేషనల్ యూనివర్సిటి ప్రొఫెసర్ మిగుల్ కోరోజో మూడి సంస్కృతం నేర్పాడు. ఇతడు గుప్తాగారి శిష్యుడే. సంస్కృత అధ్యయనం, యూనివర్సిటిలో బాగా వేర్లు పాతుకున్నది. సంస్కృత గ్రీక్ లాటిన్ అవెస్తా తులనాత్మక అధ్యయనం ఇక్కడ బాగా జరిగింది. తర్వాత ఇదే పోస్ట్ గ్రాడ్యుయేట్ రిసెర్చ్ సెంటర్– "ఎల్ కోలీజియి డి మెక్సికో"గా 1940లో మారి, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో "కాలేజ్ డిఫ్రాన్స్" ఏర్పడటానికి మార్గదర్శి అయింది. ప్రొఫెసర్లను తయారు చేసింది. డేమోగ్రఫీ ఇంటర్ నేషనల్ రిలేషన్స్, ఎకనామిక్స్, ఓరియంటాలజి లపై రిసెర్చ్ జరిగింది. ఎల్ కాలేజి మొదటి ప్రొఫెసర్ డాన్ డేనియల్ కోసియో విల్లెగాస్, సిల్వియో జావాలలు సంస్కృత

శాస్త్రీయ అధ్యయనానికి తెర దీశారు.

ప్రొఫెసర్ సిల్వైన్ లెవి, లూయిస్ రెనౌ అనే ఫ్రెంచ్ ఇండాలజిస్ట్‌లు 12 ఏళ్ళలో అద్భుత కృషి చేశారు. 1934లో శ్రీహర్షుని రత్నావళి ప్రియదర్శిక, రుతుసంహార కావ్యం, లాటిన్ వ్యాకరణ చరిత్ర ముద్రించారు. ప్రొఫెసర్ గ్రేషిలా డీ లా లామా సెంటర్ ఆఫ్ ఒరియంటల్ స్టడీస్ డైరెక్టర్ అయి, సంస్కృత ప్రొఫెసర్ కూడా అయి, భారతీయ న్యాయ, వేదాంత అధ్యయనం చేయించి అద్వైత వేదాంతానికి స్కాలర్షిప్ కూడా ఏర్పాటు చేసింది. గౌడపాద కారిక, మాండుక్య ఉపనిషత్‌లకు భాష్యం రాసింది. వేదాంత పరిభాష, కేశవ మిశ్రుని తర్కభాషలను స్పానిష్ అనువాదం చేసి ప్రచురించింది. ప్రొఫెసర్ గోండా రాసిన సంస్కృత గ్రామర్‌ను స్పానిష్‌లోకి అనువదించింది.

మొరోనాన్ డీ పెరు విద్యార్థిగా లామా వద్ద సంస్కృత వ్యాకరణం వేదాంతం, సాంఖ్యం అభ్యసించాడు. ఇప్పుడు ఇండియన్ ఇండాలజీపై అక్కడ అభిరుచి పెరిగింది. ప్రొఫెసర్ జోషి సంస్కృత కృషికి బిర్లా అవార్డ్ శ్రీవాని అవార్డ్ సాహిత్యకాడేమి అవార్డ్ వంటి ఎన్నెన్నో అవార్డులు పొందాడు. ఆర్ వి జోషి మోహ భగ్నం మహాకావ్యం, శ్రీకృష్ణ కర్ణామృతం, వేంకటాధ్వరి లక్ష్మీ సహస్ర నామం, రస పంచాధ్యాయి, ప్రజ్ఞాపారిజాతం, శివలింగ రహస్యం, భక్తి మీమాంస, స్పర్శాస్పర్శ వివేకం, ఉపదేశ వల్లి, రామప్రతాప చరితం సువర్ణమాల, పతంజలి యోగ సూత్ర మొదలైన 20 గ్రంథాలు జోషి ఆధ్వర్యాన ప్రచురింపబడ్డాయి. ప్రొఫెసర్ రసిక్ విహారి జోషి నేషనల్ యూనివర్సిటీలో సంస్కృతం, ఇండియన్ ఫిలాసఫీ అండ్ రెలిజియన్ బోధించాడు. ప్రొఫెసర్ జువాన్ మైగుల్ డీ మోరా ఫైలాలజి శాఖలో పని చేస్తూ భార్య లుడ్వికాతో కలిసి ఋగ్వేదం, ఉత్తరరామ చరితం స్పానిష్ భాషలో ప్రచురించారు.

1970 నుంచి ప్రొఫెసర్ డేవిడ్ లోరెంజాన్ ఎల్ కోల్లెజియంలో పనిచేస్తూ శైవ శాఖలు, కాపాలికా, కాలముఖాలపై అద్భుత పరిశోధనలు చేశాడు. 1980లో డా. బెంజమిన్ ప్రిసియాడో చేరి పురాణాలు కృష్ణ కథలుపై రిసెర్చ్ చేశాడు. అతదూర, సన్యాస బౌద్ధ, తాంత్రికం మొదలైన పుస్తక ప్రచురణ చేశాడు. ఇప్పుడు భగవద్గీత భారతంలకు స్పానిష్ అనువాదం చేస్తున్నాడు.

8) నేపాల్

హిమవత్ఖండం అనే నేపాల్ మహాత్మ్యం అతి పవిత్రమైన నేపాల్ గ్రంథం. నేపాల్ జనకమహారాజు కుమార్తె సీతాదేవికి గౌతమబుద్ధునికి జన్మస్థానం. ఇక్కడే మహర్షి వాల్మీకి రామాయణ మహాకావ్యం రాశాడు. మహర్షి యాజ్ఞవల్క్యుడు జనకమహారాజుతో నిత్యం వేదాంత చర్చ చేసేవాడు. జడభరత, పులస్య ఋష్యశృంగ

మహర్షులు పుట్టినచోటు కూడా పాణిని వ్యాకరణ ప్రచారం చేశాడు. కనుక అనాదికాలం నుంచి సంస్కృత కేంద్రంగా ఉంది నేపాల్. లిచ్చవి రాజులు భారతీయ ఇతిహాస, పురాణాలను బాగా ఆదరించారు. కిరాత రాజులపాలనలో సంస్కృత బోధన అత్యున్నత స్థాయిలో వెలిగింది. సంస్కృత విద్వాంసులకు కవులకు రాజాదరణ ఎక్కువ. సంస్కృతంలో అనేక గ్రంథాలు ఇక్కడ రచింపబడినాయి. టిబెటన్లు నేపాల్ వచ్చి తంత్ర శాస్త్రం నేర్చేవారు. బౌద్ధ సిద్ధాంతం కూడా ఇక్కడ బాగా వ్యాపించింది. 12వ శతాబ్ది నుంచి 18వ శతాబ్దం వరకు మల్లరాజుల పాలన సాగింది. సంస్కృతం మాతృభాష కాకపోయినా మాధ్యమంగా చెలామణి అయింది. వ్యాకరణ, జ్యోతిష ఆయుర్వేద తంత్రలపై అనేక ప్రసిద్ధ గ్రంథాలు రచింప బడినాయి. వేదాలు ధర్మశాస్త్రాలపై వ్యాఖ్యానాలు వెలువడినాయి. ఆయుర్వేద బోధనా జరిగింది.

నేపాల్‌ను మల్లరాజులు పాలిస్తున్న ప్పుడు ఇండియాలో విక్రమ సింహ విశ్వవిద్యాలయం మహా ప్రాభవంలో ఉండేది. నేపాల్ చరిత్రకారుడు సూర్య విక్రం జ్యావలి రాసినదాన్ని బట్టి రత్నకీర్తి వైరోచన, కనకశ్రీ వంటి మహా విద్వాంసులు ఈ విశ్వవిద్యాలయంలో చదివారు. నేపాలీలు ఖాట్మండు కనుమ దాటి టిబెట్ గుండా ఇండియా వచ్చి నలంద విక్రమశింహ యూని వర్సిటీలలో తంత్రవిద్య నేర్చేవారు. పడమటి నేపాల్‌ను ఖాస్ రాజులు పాలిస్తున్నప్పుడు సంస్కృతం గొప్ప వెలుగు వెలిగింది. రాజు లందరూ సంస్కృతంలో నిష్ణాతులే కావ్యాలూ రాశారు. సిమ్రాగ్రద్ రాజు హిందూమత వ్యాప్తికి కృషి చేశాడు. 12-14 శాతాబ్దాల మధ్య ఇక్కడ సంస్కృతం ఓ వెలుగు వెలిగింది. భారతీయ సంస్కృత విద్వాంసులు నేపాల్ వచ్చి తంత్రం, బౌద్ధం నేర్చేవారు. నేపాల్ ఐక్యత జరిగి సంస్కృతానికి వికసనం జరిగింది. విద్యాలయాలలో సంస్కృతం తప్పక ఒక ముఖ్య సబ్జెక్ట్‌గా ఉండేది. రాణా వంశపాలన వరకు ఇలా కొనసాగింది. న్యాయస్థానాలలోనూ, అత్యున్నత ప్రభుత్వ పదవులలో సంస్కృతంలో నిష్ణాతులకే ఉద్యోగాలు ఇచ్చేవారు. సంస్కృత తాంత్రిక పుస్తకాలైన "పురసే హర్యానవ", "పునశ్చరణ దీపిక, నాటకాలు జయరాహుకర్, సత్కర్మ రత్నావళి మొదలైనవి రాణా బహదూర్ షా, గీర్వాణషాల పరిపాలనా కాలంలో రచింపబడినాయి.

1931 తర్వాత సంస్కృత పాఠశాలలు ఏర్పడ్డాయి. జనకపూర్, మతిహానిలలో సంస్కృత విశ్వ విద్యాలయాలు 1955, 1968లలో నెలకొల్పారు. మాస్టర్ డిగ్రీ అయిన ఆచార్య స్థాయి వరకు సంస్కృత బోధన జరిగింది. జంగ్ బహదూర్ రాజు బ్రిటన్ వెళ్లి తిరిగొచ్చాక నీల్ దేవ్ పంత్, వాచస్పతి పంత్ అనే విద్వాంసులు 1915లో ఖాట్మండులో సంస్కృత విద్యాలయాలు స్థాపించారు కాని వెంటనే మూతపడ్డాయి. రాజుకొడుకు జిత్ జంగ్ 1931 రాజరాజేశ్వరి, ఖాత్మాండ్‌లలో రెండు సంస్కృత స్కూళ్ళు ఏర్పాటు చేశాడు.

తర్వాత దింగ్లా, భోజ్పూర్‌లలోనూ సదానంద బ్రహ్మచారి ఆధ్వర్యంలో ప్రారంభించాడు. 1934లో రాణీ కొఠారిలో సంస్కృత హైస్కూల్ స్థాపించాడు. రాణా బీర్ షంషేర్ 1984లో పశ్చిమమూల ఉన్న రాణి పోఖారిలో వేదం, పురాణ వ్యాకరణ, జ్యోతిషాలు నేర్పటానికి ప్రారంభించాడు.

2004లో "జయతు సంస్కృతం" అనే విద్యార్థి ఉద్యమం తీవ్రంగా జరిగి సంస్కృత సెకండరీ, హయ్యర్ స్థాయి బోధనలో హిస్టరీ జాగ్రఫీ కూడా చేర్చాలని డిమాండ్ చేయగా విజయవంతమై ప్రభుత్వం అంగీకరించి 2007లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసింది. 2009లో రాజా త్రిభువన ప్రభుత్వ సంస్కృత కాలేజి ఆవిష్కరించాడు. మరి రెండుచోట్ల ధరన్, డాంగ్‌లలో కూడా ఏర్పాటయ్యాయి. ఇవి 2016లో ఏర్పాటైన త్రిభువన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పని చేస్తున్నాయి. ఇప్పుడు 50 సంస్కృత సెకండరి స్కూళ్ళు, వేదం వ్యాకరణ జ్యోతిష న్యాయ, సాహిత్యాలు బోధిస్తున్నాయి. కర్మకాండ ఆయుర్వేదం యోగాలనూ బోధిస్తున్నారు. సంస్కృతంలో మార్కులకు పరిగణన ఎక్కువే.

9) పోలాండ్

ప్రొఫెసర్ ఇ.స్టుడ్ కీ విజ్ పోలాండ్‌లోని అతిపెద్దదైన వార్సా యూనివర్సిటీలో సంస్కృత బోధన పుస్తకం రాశాడు. ఎ. లోగోవి స్కి ఇప్పటికీ బోధిస్తున్నాడు. ఆర్టూర్ కార్ప్ సంస్కృతపాలీ భాషలను నేర్పుతున్నాడు. ప్రొఫెసర్ ఎం కె. బిరిస్కి, తాను ఇండియాలోని బెనారస్ యూనివర్సిటీలో చదివి నేర్చిన సంస్కృత నాటకాలు, భగవద్గీత సంప్రదాయ విధానంలో బోధిస్తున్నాడు. క్రాకౌలో సంస్కృత అధ్యయనం ఆగిపోతే, పారిస్‌లో సంస్కృత శిక్షణ పొందిన విలియం గ్రా బౌస్కా శతపద బ్రాహ్మణం అధ్యయనం చేసింది. కొన్నేళ్ళ అంతరాయం తర్వాత 1973లో ఇండియన్ స్టడీస్ శాఖ ఏర్పడి ప్రొఫెసర్ పోబో గ్రైక్, ఆయన శిష్యుడు జేఎల్ జాక్ కలిసి సంస్కృత తరగతులు నిర్వహించారు. బ్రేస్లావ్ అనే వ్రోక్లాలో రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం ఇండియన్ స్టడీస్ ప్రొఫెసర్ ఎల్ స్కుర్జుక్ అనే జర్మని స్కాలర్ ఆధ్వర్యం లో బాగానే జరిగాయి. తర్వాత వోల్కావ్ స్కా భారతీయ వివాహ వ్యవస్థలో సంస్కరణలు రాసి ప్రసిద్ధి చెంది, ప్రొఫెసర్ జే. సాక్సేకు సంస్కృతం నేర్పి, గురువు రిటైర్ అయ్యాక సంస్కృత టీచర్ అయింది. ఆ తర్వాత వార్సా, క్రాకౌ యూనివర్సిటీలలో సంస్కృత ప్రొఫెసర్లు లేరు. కాని వియన్నా నుండి ఒబెర్ హామార్ క్రకౌకు వచ్చి వెడుతూ సంస్కృతం నేర్పాడు.

వార్సాలో యువ విద్యార్థి, బౌద్ధంపై స్పెషలిస్ట్ ఎం.మేజర్ సౌత్ ఏషియన్ డిపార్ట్‌మెంట్ హెడ్ అయ్యాడు. ఇతడు వసుబంధుని "ప్రతిత్య సంపుత్పాద"ను వెలుగులోకి

తెచ్చాడు. క్షేమేంద్రుని "బోధి సత్వ వధాన కల్పలత" అభి ధర్మ కోశలకు పోలిష్ అనువాదం తెచ్చాడు. బాల్సేరోవిజ్, వేజ్లేర్ లుకలిసి మాగజైన్ నడిపారు. ట్రై కోస్కా– శిశుపాలవధ మీద సాధికారత సాధించి ప్రసంగాలు చేశాడు. బిరిస్కి సంప్రదాయ విధానంలో గీత బోధించింది. భారతంలోని మోక్షధర్మ పర్వం, మనుస్మృతి బాగా అధ్యయనం చేసింది. ఋగ్వేదంలోని కాస్మాలజిని వివరించింది. ప్రపంచం అగ్నియొక్క రూప విక్రియవలన ఏర్పడిందని చెప్పింది. క్రాకౌ యూనివర్సిటిలో డా.ఎల్ సుడిక సంస్కృత సాహిత్యం నేర్చింది. యూరోపియన్ సంస్కృతిపై భారతీయ సంస్కృతీ ప్రభావంపై రాసింది. డా. మార్లేవిజ్ సంస్కృత వ్యాకరణం బోధించింది. వేదాంతంపై రిసెర్చ్ చేయించింది. డా. ఏం జెర్నేయిక్ జాతకర్మపై, గృహ్యా సూత్రాలపై పరిశోధన చేసింది. డా. గలేవిజ్, రుక్, అధర్వణ వేద మంత్రాలకు పోలిష్ అనువాదం చేసింది. ఫిలాసఫీ శాఖకు చెందిన డా. కుడేల్ స్కా– గీత, ఉపనిషత్తులను పోలిష్‌లోకి అనువాదం చేశారు. ఐ.కానియ భర్తృహరి శతకత్రయానికి పోలిష్ అనువాదం చేశాడు. వార్సా వర్సిటిలో జే సాచ్ సే సాంస్క్రిట్ భాష, చరిత్ర గీత, భారతంలపై పరిశోధన చేసింది. పంచ తంత్రంపై పరిశోధించింది. పోజ్నాల్ యూనివర్సిటిలో బి. కోయి సంస్కృతం బోధిస్తున్నాడు. పురాణాలపై శోధిస్తున్నాడు. ఈ దేశంలో గురు పరంపరను గౌరవిస్తున్నారు. పోలిష్ పిల్లలు తండ్రిని "తాత" అంటూ ఆప్యాయంగా సంస్కృత విధానంలో పలకరిస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారు.

10) థాయ్ లాండ్

చాలా ఏళ్ళ క్రిందటి నుంచి థాయ్ లాండ్‌లో సంస్కృత అధ్యయనం జరుగుతోంది. రాజకుటుంబాలు సంస్కృతాన్ని బాగా పోషించి ప్రోత్సహించాయి. శిల్ప కోరం యూనివర్సిటి, చూల లోన్గో కార్న యూనివర్సిటి, మహాచూల లోంగ కొరాన్ రాజ విద్యాలయలలో సంస్కృత బోధనా జరుగుతోంది. శిల్పకోరం వర్సిటీలో దాదాపు యాభై ఏళ్ళనుండి సంస్కృత బోధన జరుగుతోంది. ఆర్కియాలజిలో బాచిలర్ డిగ్రీవరకు సంస్కృతం ఉంటుంది. ఇక్కడ 1974లో ఓరియంటల్ లాంగ్వేజెస్ డిపార్ట్మెంట్ ఏర్పడి ఎపిగ్రఫీ, ఓరియంటల్ లాంగ్వేజెస్‌లోనూ మాస్టర్ డిగ్రీలో సంస్కృతం ప్రవేశ పెట్టారు. 1976 నుంచి ఇప్పటికి 180 మంది సంస్కృతంలో ఎం. ఏ. సాధించారు. 1997 స్టడీ సెంటర్ ఏర్పడి రిసెర్చ్‌కి అవకాశం కలిగింది. దీని డైరెక్టర్ డా. చిరాపట్ ప్రపంద్వీయ, లైబ్రరి కంప్యూటర్ ఆఫీస్ వగైరా సౌకర్యాలు కల్పించారు. 2001 మే లో అంతర్జాతీయ సంస్కృత సదస్సు నిర్వహించారు. భారత దేశం ఇక్కడ విజిటింగ్ ప్రొఫెసర్ పోస్ట్ ఏర్పాటు చేసి బాగా ప్రోత్సహించింది. డా. సత్యవ్రత శాస్త్రి మొదటి విజిటింగ్ ప్రొఫెసర్.

సంస్కృత బోధనా స్థాయి పెంచాడు. థాయ్ దేశ విలాసం, రామకీర్తి మహాకావ్యాలు రాశాడు. డా. హరిదత్త కాలంలో బాగా అభివృద్ధి జరిగి, థాయ్ భూమీరియం, సంస్కృతాతనం మహాకావ్యం రాశాడు. శిలాశాసనాలు మనుధర్మ శాస్త్రం, సంస్కృతంలోకి చేరిన పదాలు, సుత్తానుపాతంలో బ్రహ్మ, కర్మ-పునర్జన్మ, ఉపనిషత్తులలో మోక్షం బౌద్ధంలో నిర్వాణం వగైరాలపై పరిశోధనలు జరిగాయి.

బాంకాక్‌లోని చూలలోన్కారాన్ యూనివర్సిటిలో-ఎపిక్ సంస్కృతంలో కారకాలు, భారతీయ వివాహ వ్యవస్థ, కాళిదాస నాటకాల నాయికలు, విదూషకులు, అప్సరసలు, సంస్కృత సాహిత్యంలో సతి, స్త్రీల హక్కులు బాధ్యతలు, బుద్ధ చరితలో శబ్దాలంకారాలు, సంస్కృత, పాలీ, థాయ్ భాషలలో ఇంద్రుడు, సంస్కృత నాటకాలలో ఉపమాలంకారం, నాంది వగైరాలపై విస్తృత పరిశోధనలు జరిపి పరిశోధనపత్రాలు రాసి ప్రచురించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా-ఇంటర్ సంస్కృత వ్యాకరణం, సంస్కృత పాఠం, సంక్షిప్త వేద వ్యాకరణం, సంస్కృతబోధ, సంస్కృత ప్రవేశన, కారక ప్రకరణ, అభ్యాస వ్యాకరణం, సంస్కృత రచనావిది, అనువాద విధి, సుభాషితాలు, పద ప్రయోగం, ప్రజానీతి మొదలైన 30 పుస్తకాలు ప్రచురించారు.

కుసుమ రాసా మణి-ప్రహేళిక, సురసిత్ థాయ్ రత్న-వ్యాస శతకం, పెన్గ్ పొంగ్సా-సంస్కృతంలో గరుడ, నాగలపై రాస్తే, ప్రాణీ లఫానిత్-సువృత్తి తిలక, చారు చర్య, మొదలైన దాదాపు 25 మంది సంస్కృత రచనలకు అనువాదాలు రాసి ప్రచురించారు. త్రిభాష-సంస్కృత థాయ్, ఇంగ్లిష్, నిఘంటును కెప్టెన్ లువాంగ్ బౌవన్న బర్నాక్, చతుర్భాషా-పాళీ సంస్కృత థాయ్ ఇంగ్లిష్ నిఘంటును ప్రిన్స్ కితియకార కొమ్మాన్ ఫ్రా చందబూరి నరున్నాథ నిర్మాణం సమర్థ వంతంగా చేశారు. ఈదేశంలో అనేకానేక కాన్ఫరెన్సులు సెమినార్లు 1986 నుంచి 2000 వరకు జరిపారు. ఈవిధంగా ఆధునిక సంస్కృత బోధన, అధ్యయనాలలో థాయ్ లాండ్ మార్గదర్శకంగా ఉంది.

11) ఇటలీ

1998 నుంచి 2001 వరకు మూడేళ్ళ కాలంలో ఇటలీలో విక్టర్ అగోస్టిని, ఫబ్రీసియా బల్డీ సిర్రా, గియులాంకో బోకాలి, కార్మెన్ బొట్టో, ఆస్కార్ బొట్టో, ఆల్బర్టో చియాంత రెట్టో, రోసా మేరియా సిమినో, కార్లో దేల్లా కాసా, క్రిస్టియానో డోగ్నిని, డీ ఒంజా చివోడా, గుస్సేప్పి ఫిలిప్పి, రెనాటో ఫ్రాన్సి మొదలైనవారు చాణక్య రాక్షస సిద్దార్థ, ప్రతీకవాదం. క్షేమేంద్రుని నర్మమాల, వర్ష ఋతు కవిత్వం, శంకరాద్వైతం, కావ్యాలలో అలంకారాలు, భభ్రవ్య పంచాల, శత సహస్రిక, స్వబోధోదయ మంజరి మొదలైన విషయాలపై పరిశోధనలు చేశారు.

మనవి– “విదేశాలలో సంస్కృత అధ్యయనం” శీర్షికతో 43 నుండి 46 వరకు రాసిన 4 ఎపిసోడ్‌లకు ఆధారం– ఢిల్లీలోని లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రొఫెసర్ వాచస్పతి ఉపాధ్యాయ సంపాదకత్వంలో 2001 ప్రచురించిన “Sanskrit Studies Abroad”. ఈ విద్యాపీఠం సలహాదారుల బోర్డ్ మెంబర్‌గా సంస్కృత విశ్వవిద్యాలయ మాజీవైస్ చాన్సలర్, మన తెలుగు వారు, కృష్ణాజిల్లా చల్లపల్లి దగ్గరున్న టేకుపల్లి గ్రామ వాస్తవ్యులు, బహు సంస్కృత గ్రంథకర్త, దేశ విదేశాలలో సంస్కృత వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న వారైన డా. బ్రహ్మశ్రీ వెంపటి కుటుంబశాస్త్రి గారు అవటం మనకు గర్వకారణం. నిన్న రాత్రి శాస్త్రిగారికి 45వ ఎపిసోడ్ పంపిస్తే, చదివి స్పందించి kutumba sastry vempaty 10:16 AM (7hours ago) చాలా విలువైన వివరాలనందించి ఉపకరించారు. జవాబిచ్చితమ సహృదయత చాటారు.

44) విదేశాలలో సంస్కృతాధ్యయనం

12) ఆస్ట్రేలియా

1979–81 మధ్యకాలంలో ఆస్ట్రేలియాలోని నేషనల్ యూనివర్సిటీలో సంస్కృత అధ్యయనానికి అంతరాయం కలిగింది. 1979లో ప్రొఫెసర్ ఏ.ఎల్.బషాం రిటైరయ్యాక పోస్ట్ ఖాళీగా ఉంది. సౌత్ ఏషియన్ బుద్ధిష్ట్ స్టడీస్ ప్రొఫెసర్, రీడర్, సీనియర్ లెక్చరర్ సంస్కృతం బోధించారు. పార్ట్‌టైం రిసెర్చ్ అసిస్టెంట్ పదేళ్ళు కష్టపడి పని చేసిన, సంస్కృత టిబెటన్ గ్రంథాలనువాదం చేసిన ఆమెను తొలగించేశారు. ఆతర్వాత సంస్కృత బోధనకు పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేవు. పై నాలుగేళ్ళలో జరిగిన రిసెర్చ్ పని మాత్రమే చెప్పుకోవాలి. హారిసన్ పాల్ మాక్స్వెల్–ప్రత్యుత్పాతన బుద్ధ సమ్ముఖావనిత సమాధి సూత్రను ఇంగ్లీష్‌లోకి అనువదించాడు. మట్సు మూరా హిస్సాషి–నాలుగు అవదానాలు, రాహులా టేల్వెట్టే–రసవాహిని, కపూర్ ఇంద్రాణి–బౌద్ధ సింబాలిజం, ప్రిసియాడో బెంజమన్–పురాణాలలో కృష్ణుడు, జిస్క్ కెన్–ఋగ్వేద అధర్వణ వేదాలలో జబ్బులు నివారణోపాయాలు రాశారు.

13) ఆస్ట్రియా

విశిష్టాద్వైత మతచరిత్ర, పరాశరభట్టు రాసిన తత్వరత్నకార, నాథముని రాసిన న్యాయతత్త్వం అనువాదాలు జరిగాయి. రత్నకీర్తి రాసిన సర్వజ్ఞ సిద్ధి, చంద్రకీర్తి రాసిన మధ్యమా కావతారలపై పరిశోధన జరిగింది. వియన్నాలో సంస్కృత జర్నల్స్ సంస్కృత వ్యాప్తికి దోహదం చేశాయి. ఫ్రాన్సిస్ డి.సా–కుమారిల, శంకరర రచనలలో శబ్ద ప్రామాణ్యం రాశాడు.

14) బెల్జియం

1841 నుండి బెల్జియంలో సంస్కృత అధ్యాయనం సాగుతోంది. లూవెన్‌లోని కేథలిక్ యూనివర్సిటిలో సంస్కృత బోధన జరిగింది. ప్రొఫెసర్ ఏ షర్వే-కాళిదాస నిఘంటు నిర్మాణం చేశాడు. కే యు లూవెన్-వేద, రామాయణ, భారత పురాణాలలో నైసర్గిక-నామాలు-టోపోగ్రాఫికల్ నేమ్స్‌పై పరిశోధన చేశాడు.

15) చైనా

బీజింగ్ యూనివర్సిటిలో రెండేళ్ళనుంచి భారతీయ ప్రాచీన తత్వశాస్త్ర అధ్యయనం జరుగుతోంది. చాలా గ్రంథాలు చైనీస్ భాషానువాదం పొందాయి. ప్రొఫెసర్ జి. జియన్లిన్-ప్రిలిమినారి స్టడీ ఆన్ రామాయణ, అభిజ్ఞాన శాకుంతలం రాశాడు. ప్రొఫెసర్ జిన్ కేము-ప్రాచీన భారతంలో కథలు గాథలు, ప్రొఫెసర్ హుయాంగ్ జిన్ చువాన్-రామాయణం 2, 7 కాండల అనువాదం, పాణిని సూత్రాలు, పంచతంత్రం, ప్రొఫెసర్ జు ఫ్రాన్చేన్-50 ఉపనిషత్తులు, బోయేషింగ్-భగవద్గీత, లెక్చరర్ ఝావో గువో హువా-నలోపాఖ్యానంపై వ్యాసం, ఏ జున్-విశుద్ధిమార్గాలు రాశారు. కాళిదాస, జాతకలథ, మహావంశ, మను స్మృతిలపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి.

16) డెన్మార్క్

కోపెంహాన్ యూనివర్సిటిలో ఇండియన్ ఫిలాసఫీ నేరుస్తున్నారు. ఐవో ఫీజర్-ది వేదిక్ ఆర్యన్స్యాజ్ సీన్ బై దెం సెల్ఫ్స్, పాలీ త్రిపిటక అనువాదం. బౌద్ధ ఫిలాసఫీపై పరిశోధన, బుద్ధపాలితలేక శూన్యవాదం, మాతృ సేనుని "ప్రణిధాన సప్తతి", ఆచార్య నాగార్జున వేదాంతం, కంబోలుని అలోకమాల, శాంత రాక్షసుని తత్వ శుద్ధిపై పరిశోధనలు జరిగాయి. పాలి నిఘంటును హీర్మాన్, కొప్ నార్మన్‌లు తయారు చేశారు. ఈ యూనివర్సిటి క్విన్ శతాబ్ది ఉత్సవ సందర్భంగా ఈ విద్యాలయంపై 14భాగాల యూనివర్సిటీ చరిత్ర అభివృద్ధి, ఓరియెంటల్ వ్రాతప్రతులుతో ప్రచురించారు.

17) ఫిన్లాండ్

10-12-1980న హేల్సిన్కిలో నార్డిక్ సౌత్ ఏషియా సమావేశం జరిగింది. డెన్మార్క్ ఫిన్లాండ్ నార్వే, స్వీడెన్ మొదలైన 80 దేశాల ప్రతినిధులు పాల్గొనగా, లీడెన్ యూనివర్సిటి ప్రొఫెసర్ జే హెచ్ హీస్టార్ "వేదం -సమాజం"పై ప్రారంభోపన్యాసం చేశాడు. 50 మంది వివిధ అంశాలపై పరిశోధన పత్రాలు రాసి సమర్పించారు. ఏప్రిల్ 17 నుండి జూన్ నెలాఖరు వరకు బౌద్ధ విషయక వస్తు ప్రదర్శన జరిగింది. 1981 ఆగస్ట్ 10 నుంచి 18 వరకు నార్డిక్ రిసెర్చ్ వర్క్ షాప్ నిర్వహించారు. 30 మంది

ప్రతినిధులు చురుకుగా హాజరయ్యారు. 1958 నుంచి హెల్సింకి యూనివర్సిటీలో సంస్కృతం బోధిస్తున్న ప్రొఫెసర్ పెనిట్టీ ఆల్టో 1980లో రిటైరయ్యాడు. బెర్టిల్ తిక్కనేన్ ఋగ్వేద, అథర్వ వేద్దాలలో అబ్సల్యూటివ్స్ అంటే పూర్ణత్వపై దిసీస్ సమర్పించాడు. జైమినీయ శ్రౌత సూత్రాలకు భావత్రాత రాసిన వ్యాఖ్యానంను డోసేంట్ ఆస్కో పర్పోలా ప్రచురించాడు. ఇండస్ లిపిలోని పుస్తకాలకు డాక్యుమెంటేషన్ జరిగింది. పర్పోలా వేదకాలం వరకు ఇండస్ మతం రాసి ప్రచురించాడు.

18) ఫ్రాన్స్

లుడ్విక్ స్టెన్ బాచ్–ఘోరకుని అశుధార, వ్యాస సుభాషిత సంగ్రహం ప్రచురిస్తే, డేనియల్ డోన్నేట్ట్–నలోపాఖ్యానం, సిల్వేనియా ఫిల్జోట్–రత్నావళి కొటేషన్స్, మేరీ క్లాడీ పోర్చేర్–ప్రహేళిక,ఫిల్జోట్–వేదాలపైనా, కొందరు వైష్ణవ శైవ ఆగమాలపై రిసెర్చ్ చేశారు. బ్రూనో డేజేన్స్–శైవాగమ పరిభాషా మంజరి ప్రచురించాడు. మైకేల్ హూలిన్–మృగేంద్రగమ, భట్ట నారాయణ కంఠ, అఘోర శివాచార్య ప్రచురించాడు. ఆంద్రేపడాక్స్–జప విధానంపై, అభినవ గుప్తుని పరమార్ధసరంపై మరికొందరు జైన బౌద్ధాలపై, మతగ్రంథాలపై కృషి చేశారు. ఫిల్జోత్–మహాభాష్యంపై, కమలేశ్వర భట్టాచార్య–సిద్ధాంత లక్షణ ప్రకరణంపై సిద్ధాంత వ్యసాలు రాశారు. ఆయుర్వేదం ఆర్కియాలజీలనూ వెలుగులోకి తెచ్చారు.

19) జపాన్

సంస్కృత, ఇండాలజీ పండితుడు ప్రొఫెసర్ యెన్. త్సూజీ టోక్యో యూనివర్సిటి ఎమిరిటస్ ప్రొఫెసర్ 1979లో చనిపోయాక, ఆయన స్థానంలో ప్రొఫెసర్ జె.తకకూసు వచ్చి సంస్కృత, ఇండియన్ స్టడీస్ వ్యాప్తికి విశేష కృషి చేశాడు. చైనా నుంచి సంస్కృత విద్వాంసుల బృందం పెకింగ్ యూనివర్సిటి ప్రొఫెసర్, వైస్ ప్రెసిడెంట్ ఛీ హీసిన్ లిం నాయకత్వంలో వచ్చి ఇక్కడి పరిస్థితులు అధ్యనం చేసి సంస్కృత విద్యార్ధులకు స్కాలర్షిప్ ఏర్పాటు చేశారు. తర్వాత ప్రొఫెసర్ నకమూరా నాయకత్వంలో ఒక బృందం చైనా వెళ్లి, రెండు వారాలుండి, అక్కడి విద్యావేత్తలతో చర్చించారు. 1979లో టోక్యోలో 1980లో క్యోటో లో జపాన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ అండ్ బుద్ధిష్ట్ స్టడీస్ సమావేశాలు జరగగా 400 రిసెర్చ్ పేపర్లు రాసి ప్రచురించారు. ప్రొఫెసర్ యెన్. ట్సూజీ–అధర్వ వేద సూక్తాలలో వంద సూక్తాలకు జపనీస్ అనువాదం చేశాడు. వై.కనకూర బ్రహ్మసూత్రాలకు శంకరాచార్య రాసిన భాష్యాను వాదం చేశాడు. ఎస్.మయేదా–శంకరుల ఉపదేశ సహస్రికి ఇంగ్లీష్ అనువాదం చేశాడు. వేదాంత్ ఫిలాసఫీని జపనీస్ భాషలో అనువదించాడు. జపాన్ విద్యా వేత్తలకు సాంఖ్యంపై మోజు ఎక్కువ. ఎస్

మురకాని సాంఖ్య సిద్ధాంతాన్ని అనువదించాడు. నాకుమార-వైదేశిక సూత్రా, పదార్ధ ధర్మ సూత్రాలను తర్క సంగ్రహంను దీపికతో సహా అనువదించాడు. ఒ.తనక, కె.కమిమూర కలిసి పంచతంత్రం అనువాదం చేశారు. కమిమూర కథా సరిత్సాగరం, బేతాళల పంచ వింశతిలను కూడా అనువదించాడు. వై. ఇవామోకో వాల్మీకి రామాయణంను ఇంగ్లీష్ అనువాదం ఆధారంగా అనువదించాడు. సద్ధర్మ పుండరీకం, కామసూత్ర, మృచ్ఛకటికం, ఉపనిషత్‌లను కూడా అనువాదం చేశాడు. ఆర్యభటీయం, లీలావతి, ఆపస్తంభ సూత్రాలను యానో, హయాషి, ఇకారిలు తమ భాషలోకి మార్చారు. ప్రాకృతం జైనిజంపై మక్కువ ఉన్న కుర్రాడు ఎస్.సుచిహాసి గొప్ప కృషి చేసి 1981లో 30 ఏళ్ళ చిన్న వయసులోనే మరణించాడు. ప్రొఫెసర్ఏం ఎల్ మెహతా, ప్రొఫెసర్ హెచ్ సి బయానీ బెనారస్, అహ్మదాబాద్ వర్సిటీల నుంచి ఇక్కడికొచ్చి టోకాయ్ యూనివర్సిటిలో విద్యాబోధన చేస్తున్నారు. ఉత్తర జిఘాయ, పద్మలేష్యలపై పరిశోధనలు జరిగి ప్రచురిత మయ్యాయి.

20) రుమేనియా

ఈ దేశంలోని బోఖా రెస్ట్ యూనివర్సిటిలో ప్రొఫెసర్ అమితా భోస్ సంస్కృతం బోధించాడు. బెంగాలీ హిందీ విద్యార్థులకు ఇది రెండేళ్ళ కోర్సు. ప్రఫెసర్ సూరజ్ భాన్ సింగ్ బోస్‌కు సహకరించాడు. మాన్యుయల్ ఆఫ్ హిందీ, ఇండియా-రుమేనియా సంస్కృతీ పుస్తకాలు సింగ్ రాశాడు. భోస్-గోథే-భారతీయ మేధావులు ఆర్టికల్ రాసి ప్రచురించాడు. రవీంద్రుని, రాబిన్సన్ క్రూసోను తులనాత్మక పరిశోధన చేశాడు డా.డి.భట్టాచార్య.

21) స్పెయిన్

స్పెయిన్ దేశంలోని మాడ్రిడ్, సలమాంకా యూనివర్సిటీలలో సంస్కృత అధ్యయనం జరుగుతోంది. మాడ్రిడ్‌లో ప్రొఫెసర్ విల్లార్ 1978-79లో, సలమాంకాలో 80-81లో బోధించాడు. ఆత్మ-బ్రహ్మను, మేఘ దూతంను విల్లార్, భగవద్గీతను, మాండూక్య ఉపనిషత్‌పై గౌడపాదుని కారికను, డా అద్ర డోస్, మార్టిన్ కాన్స్యులో-వివేకంను, డా జోసీ గోమేజ్-భారతీయ వేదాంత గ్రంథాలను అనువదించి ప్రచురించారు.

22) శ్రీలంక

శ్రీలంకలో కేల నీయ, జానా యూనివర్సిటీలో అండర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో సంస్కృత బోధన జరుగుతోంది. స్కూలు స్థాయిలో అమలు సరిగా లేక నిరాశగా ఉంది. కొన్ని దశాబ్దాల క్రితం గ్రీక్ లాటిన్‌తోపాటు సంస్కృతం కూడా ఒక

వెలుగు వెలిగింది. పాలీకూడా అదే స్థాయి పొందింది. పుస్తకప్రచురణ చాలా అరుదు. ప్రస్తుతం కేలననీయ యూనివర్సిటీలో సంస్కృతంలో 8 మంది ఆనర్స్ డిగ్రీ విద్యార్థులు, 15 మంది మిగిలిన సబ్జెక్టులు నేరుస్తున్నారు. నానాటికీ చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. ఉపయోగకరమైన లైబ్రరీ లేకపోవటం, రిసెర్చ్ సౌకర్యం లేకపోవటం కారణాలు. జాఫ్నా యూనివర్సిటీ–1974లో స్థాపన జరిగిన నాటి నుంచి సంస్కృత బోధన జరుగుతోంది. జనరల్ స్పెషల్ డిగ్రీ కోర్సులున్నాయి. భరతనాట్యం సంగీతంలలో డిప్లొమా కోర్సులు దీనికి అనుబంధంగా ఉన్న రామనాథన్ అకాడెమీలో నేర్పుతున్నారు. ఏం ఏ, పిహెచ్ డి కోర్సులు పెట్టె యోచనా ఉంది. పెరడీనియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి వరకు సంస్కృతం ఉంది. డిగ్రీ లెవెల్‌లో యాన్సిలరి సబ్జెక్ట్‌గా బోధిస్తారు. హిస్టరీ విద్యార్థులకు సంస్కృతం ఉంటుంది. శాసన పరిశోధన మనుస్మృతి అధ్యయనానికి తోడ్పడుతుంది.

23) స్వీడెన్

నాలుగవ ప్రపంచ సంస్కృత సమ్మేళనం ఈ దేశంలోని వీమార్‌లో జరిగి, ఇండలాజికల్ రిపోర్ట్ ప్రచురించారు. స్టాక్ హోంలో అనేక కాన్ఫరెన్స్‌లు జరిపారు. భారత దేశం నుండి నిష్ణాతులు ఇక్కడికి విజిటింగ్ ప్రొఫెసర్స్‌గా వచ్చారు. సామవేదానికి చెందిన ఉప్పల ఉపనిషత్‌ను జెన్ ఎక్లుండ్, విష్ణుపురాణంను జి లీబర్ట్, కావ్య నిర్మాణంను లీన్ హార్డ్, మానస మంగళ అధ్యయనంను డబ్ల్యు స్మిత్‌లు వారిభాషలోకి అనువదించి ప్రచురించారు.

24) సోవియెట్ రిపబ్లిక్ ఆఫ్ రష్యా

పుస్తకప్రచురణ–ప్రాచీనభారతీయ సంస్కృతీ–బొంగార్డో లెవిన్, పి.గ్రీన్సర్–భాసుడు, సేరేబ్రియకోవ్–భర్తృహరి శతకత్రయం, వేదం వాఙ్మయ చరిత్రను ఏర్మాన్ ఓ కెర్క్, బౌద్ధవేదాన్తంను క్రితికా మిరోవోజ్, మధ్యయుగ భారతీయ కవిత్వంలో అమరప్రేమను సేరేబ్రేయిని, భారతీయ యాత్రాస్థలాలను రుద్నేవ్ పోలు అనువదించారు. హరివంశ పురాణం, రాజశేఖరుడు, అర్ధశాస్త్రం, లోకాయత, భారతంలో మహిళలు, జైన బౌద్ధాలు మొదలైన వాటిపై పరిశోధనా వ్యాసాలూ రాసి ప్రచురించారు.

25) లాటిన్ అమెరికా

లాటిన్ అమెరికా సంస్కృత విద్వాంసులు సమావేశమై, ఏకీకృత సంస్థ ద్వారా సంస్కృత అధ్యయనం జరగాలని భావించి “ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాంస్క్రిట్ స్టడీస్” “ALAS”కు అనుబంధంగా పని చేయటం ప్రారంభించారు. అనేక రిసెర్చ్

పేపర్లు తయారు చేసి ముద్రించారు. అందులో కొన్ని-జువాన్ మైగుల్ డీ మోరా-భవభూతి, వర్ణాలు, ప్రొఫెసర్ మేరియో ఫెరీరా -అయిదు అమర శ్లోకాలు, లుడ్వికా జరోకా-పంచతంత్రం-సేర్వాం టేస్ రాసిన "డైలాగ్ ఆఫ్ ది డాగ్స్"ల సంబంధం, డాఫెర్నాండో టోలా, ప్రొఫెసర్ కార్మెన్ డ్రాగో నెట్టి-భారతీయ తత్వశాస్త్రంలో అనాదిత్వం. మొదటి లాటిన్ అమెరికన్ సంస్కృత విద్యావేత్తల సమావేశం 1981 ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు యూనివర్సిటి ఆఫ్ సావో పాలోలో జరిపారు. చాలామంది విద్యావేత్తలు హాజరై, ఎన్నో విషయాలపై పత్ర సమర్పణ చేశారు. ముద్రించిన పుస్తకాలు-సంస్కార సంస్కృతీ డీ మోరా అనువదించిన ఋగ్వేదం రెండవ ఎడిషన్, ఉత్తర రామ చరితకు స్పానిష్ అనువాదం, శంకరాచార్య ఆత్మబోధ.

26) నెదర్ లాండ్

డా. బోంక్ హోర్ప్- పాణిని వ్యాకరణంపై పరిశోధన చేసి పి.హెచ్.డి. పొందాడు. బృహదారణ్య ఛాందోగ్య ఉపనిషత్‌లకు శంకర వ్యాఖ్యానంపై డా. హెచ్. ఎల్. డేనీల్సన్ పరిశోధన చేశాడు. డా.జే ఎల్ ఈస్టర్ మాన్-వేదాలలో కర్మకాండ, డా. ఏం నిహోం-బౌద్ధ హి వజ్రతంత్రపై వ్యాఖ్యానమైన యాగరత్నమాల అనువాదం రాశాడు. డా. జి హెచ్. షోక్కోర్-రస అలంకార శాస్త్రాలు, కేశవదాసు భక్తిపై హిందీలో రాసిన రసిక ప్రియపై పరిశోధన జరిపాడు. డా. జె.హెచ్.టీకేన్-హాలుని సప్తశతి అనువాదం చేశాడు. డా సిజె బర్గ్-అత్రి రాసిన సమూర్తరాచనాధికారంపై శోధన చేశాడు. డా. వాన్ డాలెన్-వాల్మీకి సంస్కృతంపై రిసెర్చ్ చేశాడు. డా. ఎస్ గుప్త-వైష్ణవం, తాంత్రిక పీఠ స్థానాలుపై పుస్తకం రాశాడు. డా. వాన్ కూయి-కాళికాపురాణం అనువాదం చేశాడు. డా. ఎ.నూగ్టేరాన్-పతంజలి యోగశాస్త్రంలో ఈశ్వర ప్రణి ధానం అధ్యయనం చేశాడు. డా ఇ.నిజెంతునియస్-సంగీత శిరోమణినకి ఆంగ్లానువాదం, డా. గుప్తా ముత్తుస్వామి దీక్షితార్ రాసిన-నవరత్న కృతులను అనువాదం చేశాడు. డా. జే షూలేమాన్-కుబ్జికామ తంత్రం ముద్రించాడు. సత్సహస్ర సంహితపై పరిశోధన వ్యాసం రాశాడు. యోని తంత్రం ప్రచురించాడు. అగ్నిపురాణం ఆధారం గా పురాణాలకు తంత్రానికి ఉన్న సంబంధం పై పుస్తకం రాసి ప్రచురించాడు. ఆమ్ స్టర్ డాం యూనివర్సిటీలో, గ్రోనిన్జేన్ ఇన్‌స్టిట్యూట్ మొదలైన విద్యా కేంద్రాలలోనూ సంస్కృతధ్యనం సంతృప్తిగా జరిగి పత్రాలు పుస్తకాల ప్రచురణ జరిగాయి.

27) ఇంగ్లాండ్

బ్రిటన్ యూనివర్సిటీలలో సంస్కృతం చదివే విద్యార్థుల సంఖ్య సంతృప్తికరంగానే ఉంది. ఎడిం బర్గ్‌లో బ్రూకిం గ్టన్-వాల్మీకి క్రియలు రాసి ప్రచురించాడు. రామాయణంలో వాక్యనిర్మాణం-సింటాక్స్, యజ్ఞోపవీతం, ఇవల్యూషన్ ఆఫ్ ఎపిక్, సకాయ నిరుత్తీయ,

సంస్కృతంలో "ష్వా" సమస్యలు, సంస్కృతంలో "మా", ప్రాకృతంలో "అవ్వో", సంఖ్యయోగంపై ఎన్సైక్లోపీడియా, పతంజలి యోగ శాస్త్రంపై అల్ బిరూని అరబ్ అనువాదంకు ఇంగ్లీష్ అనువాదం ప్రచురితాలయ్యాయి. విజ్ఞాన భిక్షురాసిన యోగ వార్తికను జె.హంఫ్రీస్ అధ్యయనం చేశాడు. బౌద్ధ జాతకమాలకు ఆంగ్లానువాదం, యూజేస్ అండ్ మిస్ యూజేస్ ఆఫ్ ధర్మ, లంకావతార సూత్ర ముద్రణ జరిగింది. శ్రీరాముని నైతిక నిర్ణయాలు, న్యాయ, బౌద్ధ, జైనాలలో సమస్యలు, కదావత్తులో మాగధీయం, ఉత్తర జిహోయన సూత్రా, నైన్ పాలిఎమిటాలజీస్, పాలీ గోత్రాభు, దిటు సాంస్క్రిట్ ఎపిక్స్, పాలి నీతి పుస్తకాలు, పన్నాస జాతకలపై అధ్యయనం వ్యాఖ్యానం రచన ముద్రణ జరిగాయి.

28) అమెరికా

అమెరికాలో రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటిలో డేవిడ్ పింగ్రీ–సెన్సెస్ ఆఫ్ ది సైన్స్ ఇన్ సంస్కృత రాశాడు. కాలిఫోర్నియా బర్కిలీ యూనివర్సిటిలో రామాయణం మొదటికాండకు రాబర్ట్ పి.గోల్డ్ మాన్ ఇంగ్లీష్ అనువాదం చేసి ప్రచురించాడు. చికాగోలోని అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్‌లో ప్రొఫెసర్ డిమోక్–భారతీయ సంస్కృతీ నాగరకతపై అధ్యయనం చేశాడు. మాసా చూసేట్స్‌లోని హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డేనియల్ ఇనగాల్–కంప్యూటర్ డిటర్మిండ్ లిటరరీ స్టడీస్ చేస్తున్నాడు. సియాటిల్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటిలో ప్రొఫెసర్ కె. హెచ్. పోటర్ ఆధ్వర్యంలో భారతీయ వేదాంతంపై సమగ్ర విజ్ఞాన సర్వస్వం తయారౌతోంది. ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీలో సిస్టమ్స్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ ఇంటర్ యాక్షన్ ఇన్ సౌత్ ఏషియా, ఐడెంటిటి,అండ్ డివిజన్‌పై సెమినార్లు విస్తృతంగా జరిగాయి. డా. క్రమిరీషి–మానిఫెస్టేషన్ ఆఫ్ శివ, శివతత్వంలపై సెమినార్లు జరిపాడు.

29) యుగోస్లేవియా

యుగోస్లేవియాలోని బోర్డ్ ఆఫ్ ఓరియెంటల్ స్టడీస్ ఆఫ్ యుగేస్లేవియా అకాడమి ఆధ్వర్యంలో సైన్స్ ఆర్ట్స్, జాగ్రెబ్ ఆధ్వర్యంలో అధ్యయనం జరుగుతోంది. కల్లోక్వియం అనే సమావేశాలు జరుగుతాయి. 1981 మార్చి 26, 27 తేదీలలో జరిగిన కల్లోక్వియంలో 23 పరిశోధన పత్రాల రచన జరిగితే అందులో 8 సంస్కృతం భారతీయ సంస్కృతిపైనే ఉన్నాయి. పంచతంత్రాన్ని దర్వాక మాస్టిసిక్ జాగ్రెబ్ అనువదించాడు. భారతీయ ఇతిహాసాలు, ఉపనిషత్ వేదాంతం మొదలైన వాటిపై మోనోగ్రాఫ్‌లు రాశారు.

విదేశాలలో సంస్కృత అధ్యయనం సమాప్తం

మనవి– "సరసభారతి బ్లాగ్‌లో రాసిన విదేశాలలో సంస్కృత అధ్యయనం"లోని 47 నుండి 49 వరకు రాసిన 3 ఎపిసోడ్‌లకు ఆధారం– వారణాసిలో 1981 అక్టోబర్ 21–26 తేదీలలో జరిగిన 5వ అంతర్జాతీయ సంస్కృత సమ్మేళనంలో, ఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ ప్రచురించిన "Sanskrit Studies Out side India"–1979–1981 పుస్తకం ఆధారం. సరసభారతి బ్లాగ్‌లో రాసినవి 44గా మార్చడం జరిగింది.

విదేశీ సంస్కృత విద్వాంసులు పుస్తక రచనకు ఆధారం– 1) వీకీ పీడియ 2) Sanskrit Studies Abroad 3) Sanskrit Studies Out side India

మనవి మాటలు

సరసభారతి సాహిత్య సాంస్కృతిక స్థాపించి 11 సంవత్సరాలు నిండి, 12వ సంవత్సరలో ప్రవేశించింది. ఇప్పటివరకు 34 పుస్తకాలు ప్రచురించగా అందులో నేను రాసినవి 22. శ్రీ ప్లవ ఉగాది సరసభారతి వేడుకలలో 3 పుస్తకాలు ఆవిష్కరించాలని సంకల్పం. అందులో 1) సరసభారతి ప్రచురించిన 35వ పుస్తకంగా, నేను 2018లో రాసిన 22 పుస్తకం "అణు శాస్త్రవేత్త డా. ఆకునూరివెంకట రామయ్య"కు ఆంగ్లానువాదం. సరసభారతి ప్రచురించిన, నేను రాసిన పుస్తకం మొదటిసారిగా ఇంగ్లీష్ అనువాదం పొందటం సంతోషంగా, గర్వకారణంగా ఉంది.

2) సరసభారతి 36వ పుస్తకంగా, నేను రాసిన 23వ పుస్తకం "వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి. దీనికి రిటైర్డ్ సంస్కృత లెక్చరర్, భరద్వాజ రామాయణం వంటి బహు సంస్కృత గ్రంథకర్త , జాతక వాస్తు సంఖ్యా శాస్త్రవేత్త, సాహిత్య విద్యాప్రవీణ ,విద్యావారధి, దైవజ్ఞులు డా. నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు తమ అమూల్యమైన ముందుమాటలు రాయమని కోరగానే అంగీకరించి రాసినందుకు ధన్యవాదాలు. పై రెండు పుస్తకాలకు ఇప్పటికే చాలా పుస్తకాలు స్పాన్సర్ చేసిన సరసభారతి ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ, శ్రీమతి సత్యవతి దంపతులు (అమెరికా) ప్రాయోజకులుగా ఉన్నందుకు ధన్యవాదాలు.

3) సరసభారతి 39వ ప్రచురణ, నేను రాసిన 26వ పుస్తకం "ఆధునిక విదేశీ సంస్కృత విద్వాంసులు"కు ముందుమాట రాయమని కోరగానే అనేక కార్యక్రమాలలో క్షణం తీరిక లేకపోయినా, మా మాట మన్నించి రాసిన డా, వెంపటి కుటుంబ శాస్త్రి గారు రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ పూర్వ వైస్ చాన్సలర్, అంతర్జాతీయ సంస్కృత సంస్థ అధ్యక్షులు, 14, 15, 16, 17వ విశ్వ సంస్కృత సమ్మేళనం నిర్వహించినవారు, విస్తృత వేద అధ్యయన నిర్వహణ బోర్డ్ సభ్యులు, బహు గ్రంథకర్త, కృష్ణాజిల్లా టేకుపల్లి వాస్తవ్యులు, ప్రస్తుతం పూణే నివాసి అయిన డా. వెంపటి కుటుంబ శాస్త్రి గారికి ధన్యవాదాలు. సరసభారతి సాధించిన ఈ ప్రగతికి కారణమైన కార్యవర్గానికి, సాహితీ బంధువులకు అభినందన ధన్యవాదాలు.